
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:223 హైదరాబాద్, ఆదివారం, 9 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00

## ఎస్ఎల్బీసీ ఘటన.. సహాయక చర్యలు వేగవంతం

### అత్యుత్తమ సాంకేతికత వినిమోగం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

దోమల పెంట: ఎస్.ఎల్.బి.సి. లో జరిగిన ప్రమాద సంఘటన ఒక జాతీయ విపత్తు అని సొరంగం లో చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి, సహాయక చర్యలలో ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకుంటు న్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

శనివారం ఉదయం అచ్చంపేట శాసన సభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దోమల పెంట ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ను సందర్శించి వివిధ రంగాల నుంచి పనిచేస్తున్న రెస్క్యూ బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను గుర్తించేందుకు ఇప్పటి వరకు జరిగిన పురోభివృద్ధి పై రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షణ చేస్తున్న రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్మీ కమాన్డెంట్ పరిక్షిత్ మెహ్రా మంత్రికి వివరించారు. ఎన్.జి.ఆర్. ఐ. , జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా, క్యాడవర్ డాగ్ బృందం, ర్యాట్ మైనర్స్, రోబోటిక్ రంగాల నిపుణులతో చర్చించి సహాయక చర్యలు వేగంగా జరగకపోవడానికి గల కారణాలు, అడ్డంకులు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలపై సలహాలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి వివరిస్తూ.... సహాయక చర్యల్లో అవాంతరాలను అధిగమిస్తూ వేగంగా సహాయక చర్యలు కొనసాగుతాయని, సొరంగం లోపల సరిగ్గా ఆక్సిజన్ స్థాయి లేకపోవడం, నీరు అధికంగా ఊరటం, టి.బి.యం యొక్క దృఢమైన



లోహ శకలాలు రాళ్లు, మట్టితో కూరుకుపోయి ఇబ్బందులు ఉన్నప్పటికీ సహాయక చర్యలు కొనసాగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేసే కార్మికులు, అధికారులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. త్వరగా కార్మికులను గుర్తించేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. ఎంత నిధులు ఖర్చు అయిన సరే ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. టి.బి.యం శకలాలు రాళ్లు, మట్టి, నీళ్లలో కూరుకుపోయి ఉండటంతో రెస్క్యూ చేసే సిబ్బందికి సైతం ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున అన్వి రోబోటిక్ నిపుణులతో సహాయక చర్యలు చేపట్టేందుకు 4 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు.

## మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్

### ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే

### ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే

### -మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్

ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు. డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉందపి మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చింది. 'మహిళలకు ప్రతి నెలా రూ. 2500' ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఎడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు, ఈరోజు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం, అధికారంలోకి వచ్చాక అబద్దాలు ప్రచారం చేసుకుంటం అన్నట్లుంది కాంగ్రెస్ వైఖరి. మీ అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పి, ఏడాదిన్నరగా మాట తప్పిన హామీలను గుర్తు చేస్తున్నాను. మహాలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2500. ఇప్పటికీ అమలు లేదు. సంవత్సరానికి 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తమన్నరు. అతీగతీ లేదు. 18 ఏళ్లు పైబడి, చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తమన్నరు. ఊసే లేదు. ఆడబిడ్డ పెళ్లికి లక్ష ఆర్థిక సాయంతో పాటు, తులం బంగారం ఇస్తామన్నరు. జాడే లేదు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం నైపుణ్య శిక్షణా కేంద్రంతో పాటు, ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తమన్నరు. పత్తాలేదు. డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తం అన్నరు. ప్రస్తావన లేదని అన్నారు. ఆశా వర్కర్లకు తక్షణమే వేతనాలు పెంచుతం అన్నరు. సోయి లేదు. ఇందులో ఒక్క హామీని అమలు చేయకుండా, నేడు వేడుకలు జరుపుకోవడం నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుంది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా రాష్ట్రం లో మహిళలకు రక్షణ కరువైంది. మహిళల పై అత్యాచారాలు, లైంగిక వేధింపుల ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. మహిళల పై నేరాలు అడ్డు అదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. మహిళా రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయి,గురుకులాల్లో విద్యార్థినులు బలవన్మరణాలకు పాల్పడుతుండటం దారుణం.మహిళా సాధికారికత, భద్రత మాటలకే పరిమితమైంది. ఈ ప్రభుత్వానికి నిజంగా మహిళల పట్ల గౌరవం ఉంటే, వారి సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే నేడు జరిగే ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో ఈ హామీల అమలు ఖచ్చితమైన తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం.?

## త్వరలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు:

హైదరాబాద్

రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేసేలా తెలంగాణ సర్కార్ అడుగులు వేస్తోంది ఈ క్రమంలో తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయనుంది. ఇందుకోసం ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం అర్హులను ఎంపిక చేసింది.



తొలి విడతలో ఇప్పటికే 72,045 మంది లబ్ధిదా రులకు అధికారులు ఇళ్లను మంజూరు చేశారు. ప్రస్తుతం అర్హుల లిస్టు ప్రకటించిన గ్రామాలను మినహాయించి మిగిలిన గ్రామాల్లో అర్హుల ఎంపికపై అధికారులు దృష్టి సారించారు. తొలి విడతలో ఇంటి స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరి చేసేలా అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు.

తాజాగా. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల మంజూరిపై కీలక విషయాన్ని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభవార్త అందించారు. మరోవారం రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేపడతామని చెప్పారు.

అర్హులైన వారిని ఎంపిక చేసి, పనులు మొదలు పెడతామని అన్నారు. జాబితాలో పేర్లు రానివారికి ఆందోళన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ. మరో విడతలో లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తామని చెప్పారు.

రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పైనా మంత్రి శ్రీనివాస్ రెడ్డి కీలక విషయాన్ని చెప్పారు. మార్చి నెలాఖరులోగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపడతామని చెప్పారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకొని సరిగ్గా 15నెలలు అవుతుంది ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్

హైదరాబాద్, మార్చి 8, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఏడాది గ్యాప్ తరువాత అసెంబ్లీకి వచ్చేందుకు సిద్దమైయ్యారనే వార్త బిఆర్ ఎస్ క్యాడర్ లో మాంచి జోష్ నింపింది. అవును మీరు వింటున్నది నిజమే , ఈ నెల 12వ తేది నుండి జరగనున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరైయ్యేందుకు కేసీఆర్ నిర్ణయించుకున్నారట. సరిగ్గా ఏడాది క్రితం బడ్జెట్ సమావేశాలకు అసెంబ్లీకి వచ్చినా , అది ఒక్కరోజే , అలా బడ్జెట్ అవ్వగానే, ఇలా మీడియా పాయింట్ లో మాట్లడి వెళ్లిపోయారు. అది మొదలు ఆ తరువాత అసెంబ్లీ వైపే కన్నెత్తి చూడలేదు గులాబి బాస్ . కానీ సారి అలా కాదట, అది కొత్త ప్రభుత్వం కాబట్టి వదిలేశాం , ఇప్పుడు అలా కాదు..గులాబి గట్టిదెబ్బ ఎలా ఉంటుందో చూపిస్తామంటున్నారట కేసిఆర్. తాజాగా క్యాబినేట్ నిర్ణయంతో అసెంబ్లీ సమావేశాల తేదీలు ఖరారైయ్యాయి. ఈనెల 12వ తేది నుండి 27వ తేది వరకూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగబోతున్నాయి. ఈనేపధ్యంలో సమావేశాల మొదటి రోజునుండే ఈసారి కేసీఆర్ హాజరు కాబోతున్నారని సన్నిహితుల చెప్పేశారట. గత ఏడాది బడ్జెట్ అవ్వగానే రావడం కాకుండా ఈసారి బడ్జెట్ లో లోపాలు, కేటాయింపులను ఎత్తిచూపడంతోపాటు ,పెండింగ్ ప్రాజెక్టుల మొదలు ఆరు గ్యారంటీల వరకూ అసెంబ్లీలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చుక్కలు చూపించాలని ఫిక్స్ అయ్యారట కేసిఆర్. ఇప్పటి నుండి క్యాడర్ కు సంకేతాలు ఇవ్వడంతోపాటు అధికార పార్టీని ఇరుకున పెట్టే వ్యూహాలకు పదునుపెట్టార పెద్దాయన.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కువశాతం ఫామ్ హౌస్ నుండే పార్టీని నడిపిస్తున్న కేసిఆర్. గత ఏడాది మూడు సార్లు మాత్రమే తెలంగాణ భవన్ లో పార్టీనేతలు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించారు. రెండు వారాల క్రితం జరిగిన పార్టీ సమావేశంలో ఇకపై ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.అంతేకాదు అన్ని గమనిస్తున్నాని , నేను కొడితే దెబ్బ ఎలా ఉంటదో చూపిస్తానంటూ హాట్ కామెంట్స్ తో బిఆర్ ఎస్ క్యాడర్ లో కొత్త జోష్ నింపారు. అలా దాదాపు తక్కువ సందార్భాల్లో మాత్రమే బయటకు వస్తూ, అరుదుగా మాత్రమే మాట్లడుతున్న కేసీఆర్ పై గత కొంత కాలంగా అధికార కాంగ్రెస్ గట్టిగానే కౌంటర్



ఇస్తోంది. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లడాలి కేసిఆర్ అంటూ ఆ పార్టీ మంత్రులు బహిరంగ సవాలు విసురుతున్నారు. ఎవరు ఇంతలా టార్గెట్ చేసినా , వ్యూహాత్మక మౌనం వహించిన కేసిఆర్ ఇప్పుడు అసెంబ్లీకి వెళ్లాల్సిన టైమొచ్చిందని ఫిక్సైయ్యాట.ఆరు గ్యారెంటీల అమలులోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. పథకాలు అమలు ప్రారంభించినా, లబ్ధిదారుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. నిరుద్యోగుల ఆందోళనలు,రైతుల సాగునీటి కష్టాలు, ఆర్దిక భారంతో రైతు ఆత్మహత్యలు, ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టులు ఇలా వీటికితోడు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన 420హామీలు ఇలా ఇవన్నీ నిలదీయాల్సిన సమయం ఇదేనని భావించిన గులాబి బాస్ రాబోయే అసెంబ్లీ సమావేశలు వేదికగా దూసుకుపోనున్నారటఇదిలా ఉంటే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదంటూ హైకోర్టులో ఇప్పటికే పిటీషన్ దాఖలైయ్యింది. అనర్హత వేటు కూ?డా వెంటాడుతోంది. ఈ నేపధ్యంలో ఇక దుమ్మా కొట్టడం అన్ని విధాలా అనుకూలం కాదనే రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. అయితే బిఆర్ స్ కేడర్ నుండి విభిన్న వాదనలు విపిస్తున్నాయి. కేసిఆర్ వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలు అసెంబ్లిలో దిగజారి మాట్లడతారు, దూరంగా ఉంటే మంచదని కొందరంటుంటే, కాదు కేసిఆర్ రావాలి, రేవంత్ ప్రభుత్వాన్ని అసెంబ్లీనే నిలదీయాలని మరో వర్గం నేతలు భావిస్తున్నారట. మొత్తానికి ఎవరి అభిప్రాయం ఎలా ఉన్నా కేసిఆర్ మాత్రం అసెంబ్లీకి ఈసారి కచ్చితంగా వస్తున్నారని ఆయన సన్నిహితులు తేల్చేశారు.

## ప్రేమకు అడ్డోస్తున్నారని ఇద్దరు మహిళల దారుణ హత్య

సికింద్రాబాద్..

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ దారుణ హత్య కేసు కొత్త మలుపు తిరిగింది. ప్రేమ వ్యవహారంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలను హతమార్చినట్లు పోలీసులు నిర్ధారించారు. అరవింద్,లక్ష్మి లు పథకం ప్రకారమే జ్ఞానేశ్వరి, సుశీలను హతమార్చినట్లు పోలీసులు తేల్చారు. తమ ప్రేమ బంధానికి అడ్డు వస్తున్నారని భావించి తన ప్రేయసి సహకారంతోనే ఆమె రక్తసంబందీకులైన తల్లిని,సోదరిని చంపిన ఘటన కలకలం సృష్టించింది. ఈనెల మూడవ తేదీన మొదటగా లాలాగూడ లో నివాసం ఉంటున్న జ్ఞానేశ్వరిని అరవింద్ తన ప్రేయసి లక్ష్మి సహకారంతో అంతమొందించినట్లు పోలీసులు తెలిపారు. నిన్న సాయంత్రం సమయంలో భరత్ నగర్ లో లక్ష్మి తల్లి సుశీలను చీరతో గొంతును ఆమె మొహం పై దాడి చేసి హతమార్చాడు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అరవింద్ కు సుశీల నాగయ్యల కుమార్తె లక్ష్మి కి మధ్య గత కొన్నాళ్లుగా ప్రేమ వ్యవహారం నడుస్తున్నట్లు తెలుస్తోంది. లక్ష్మి లాలాగూడ లో రైల్వే లో తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో అరవింద్, లక్ష్మిల మధ్య ప్రేమాయణం మొదలైంది. వీరిద్దరి ప్రేమ వ్యవహారం గురించి తల్లి సుశీల సోదరీ జ్ఞానేశ్వరి పలుమార్లు లక్ష్మిని వారించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వీరిద్దరి ప్రేమ వ్యవహారం నచ్చని కుటుంబ సభ్యులు లక్ష్మిని ఇదంతా మానుకోమని చెప్పడంతో ఆమె వాళ్ళ మాటలు పెడచెవిన పెట్టింది. కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడి వస్తుండడంతో ఏం చేయాలో పాలు పోక వాళ్లను చంపేందుకు అరవిందుతో కలిసి ప్రణాళిక సిద్ధం చేసుకుంది. అనుకున్నా విధంగానే మార్చి మూడున జ్ఞానేశ్వరిని చంపి మిర్జాలిగూడ నిర్మానుష ప్రదేశంలో పడేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు నిన్న జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి భరత్ నగర్ లో తల్లి సుశీల హత్య జరగడంతో ఇదంతా పక్కా పథకం ప్రకారం జరిగిన హత్యలుగా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. తమ ప్రేమ బంధానికి అడ్డు వస్తే కుటుంబీకులను సైతం మట్టు పెట్టాలన్న ఆలోచన చేసిన లక్ష్మి ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉండగా, ఇద్దరు మహిళలను దారుణంగా హతమార్చిన అరవింద్ పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రెండు ఘటనలపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాలలో దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల అదుపులో ఉన్న లక్ష్మిని పలు రకాలుగా ప్రశ్నిస్తూ ఆమె నుండి వివరాలు ఆధారాలు సేకరిస్తున్నారు.

=========================

## స్పేస్ ఎక్స్‌కు ప్రయోగించిన కాసేపటికే పేలిన రాకెట్.. ఉల్కాపాతాన్ని తలపించిన బ్లాస్టింగ్

న్యూఢిల్లీ, మార్చి 8, ( ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ తన వ్యాపారా సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ పోతున్నారు. ఈ క్రమంలో 2030 నాటికి అంగారకుడిపై నివాసం ఏర్పాటు చేసుకోవాలన్న లక్ష్యంతో ప్రయోగాలు చేస్తున్నారు. ఇందుకు స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలో వ్యోమ నౌకలు, రాకెట్లు తయారు చేస్తున్నారు. ఇటీవలే ప్రైవేటు వ్యక్తులను అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. తాజాగా స్పేస్ఎక్స్ సంస్థకు చెందిన స్టార్‌షిప్ రాకెట్ ప్రయోగంలో విఫలమైంది. ఈ రాకెట్, దాని ఎనిమిదో పరీక్షలో భాగంగా, టెక్సాస్ లోని బోకా చికా నుంచి గగనంలోకి ఎగిరింది. అయితే, అంతరిక్షంలోకి ప్రవేశించిన కొద్ది సమయంలోనే రాకెట్ పేలిపోయి ముక్కలైంది. ఈ పేలుడు శకలాలు దక్షిణ ఫ్లోరిడా మరియు బహమాస్‌లోని ప్రాంతాల్లో పడ్డాయి, ఇది దాదాపు 500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ సంఘటన వల్ల విమాన సేవలకు కొంత అంతరాయం కలిగింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ ప్రయోగం చంద్రుడు, అంగారక గ్రహాలపైకి మానవ సహిత ప్రయాణాల సామర్థ్యాన్ని పరీక్షించడానికి, అలాగే డమ్మీ ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించినది. అయితే, ఈ ఏడాదిలో ఇది రెండో విఫలమైన ప్రయోగం కావడం గమనార్హం. జనవరి 2025లో జరిగిన స్టార్‌షిప్?7 ప్రయోగంలో కూడా రాకెట్ పేలి, శకలాలు కరేబియన్ సముద్రంలోని టర్క్స్ మరియు కైకోస్ దీవులపై పడ్డాయి. తాజాగా స్టార్‌షిప్ రాకెట్ ఇప్పటివరకు ఎనిమిది పరీక్షలను ఎదుర్కొంది. వీటిలో మే 2021లో జరిగిన ఎస్ఎన్?15 టెస్ట్ ఫ్లైట్ మాత్రమే పాక్షికంగా విజయవంతమైంది. ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాకెట్‌గా పేరొందిన స్టార్‌షిప్ 123 మీటర్ల (403 అడుగులు) ఎత్తుతో నాసా యొక్క శాటర్న్?ఎ రికార్డును అధిగమించింది. దీని నిర్మాణానికి స్పేస్ఎక్స్ సుమారు 830 కోట్ల రూపాయలు వెచ్చించింది. ఈ రాకెట్‌ను అంగారకుడు మరియు చంద్రుడిపైకి మానవులను చేర్చే లక్ష్యంతో రూపొందించారు.విఫలమైనప్పటికీ, స్పేస్ఎక్స్ ఈ పరీక్షలను 'వేగంగా విఫలమై, వేగంగా నేర్చుకోవడం' అనే విధానంలో భాగంగా చూస్తోంది. ఈ సంఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ దర్యాప్తు చేస్తోంది.తదుపరి ప్రయోగాలకు అనుమతి ఈ దర్యాప్తు ఫలితాలపై ఆధారపడి ఉంటుంది.

===============

# అనంతలో పెట్రోల్ మోసం

అనంతపురం మార్చి 8, మనం పెట్రోల్ బంకులోకి వెళ్లి ట్యాంకులో పెట్రోల్ కొట్టించుకుంటాం. ఇప్పుడు ఎవరూ లీటర్లలో కొట్టించుకోవడం లేదు. వంద .. రెండు వందలు అని లెక్కవేసి కొట్టించుకుంటున్నారు. ఇక్కడే అతి పెద్ద స్కాంకు పెట్రోల్ బంకుల యజామాన్యాలు తెరలేపాయి. లీటర్‌కు 60 నుంచి 100 ఎంఎల్ వరకూ ఎక్కువ రీడింగ్ వచ్చేలా డిస్పెన్సర్ చిప్‌లను రీ ప్రోగ్రామించి చేసి కోట్లు కొట్టేస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఈ మోసం వెలుగు చూసింది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ , లీగల్ మెట్రాలజీ అధికారులు సంయుక్తంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెట్రోల్ బంకుల పైన దాడులు చేశారు. ఈ సందర్భంగా తనిఖీలు చేయడంతో నయా మోసం బట్టబయలైంది. అనంతపురం నగరంలోని జయలక్ష్మి ఆటో కేర్, ఎస్ పి అండ్ సన్స్, విజయ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ పంపులు డిస్పెన్సింగ్ యూనిట్ (డియూ)కి చిప్ నీ అమర్చి వినియోగదారులకు తక్కువ పెట్రోల్ అంటగట్టి ఏడాదిలో కోట్లకు కోట్లు కొల్లగొడుతున్నట్లుగా గుర్తించారు. 2023 సంవత్సరం కంటే ముందు తయారి అయినడియూ యూనిట్ ను ఓపెన్ చేయాలంటే ఓటీపీ అవసరం లేదు. 2023 సంవత్సరం తర్వాత తయారి అయిన డియూ యూనిట్ ఓపెన్ చేయాలంటే 22 అంకెలు గల ఓటీపీ వస్తుంది. అందులో 11 అంకెలు డీలర్ కు, 11 అంకెలు కంపెనీ టెక్నీషియన్ కు వస్తుంది. మొత్తం 22 అంకెలు ఎంటర్ చేస్తేనే మెషిన్ ఓపెన్ అవుతుంది. ప్రతి కంపెనీకీ జిల్లాకు ఒకరు లేదా ఇద్దరు టెక్నీషియన్లు ఉంటారు. వినియోగదారులు బాటిల్స్ లో కాని క్యాన్ లలో గాని పెట్రోల్ నింపమని అడిగినపుడు డిస్పెన్సరింగ్ యూనిట్ 2 ఆన్, ఆఫ్ రిమోట్ ద్వారా పనిచేసే మెకానిజం ద్వారా మెషిన్ ను కంట్రోల్ చేసి, సరైన కొలతలతో నింపుతారు. మిగతా వాహనాలు వచ్చినప్పుడు మాత్రం.. తక్కువ మొత్తంలో పెట్రోల్ పోస్తున్నారు. సాధారణంగా లీగల్ మెట్రాలాజి అధికారులు ప్రతి సంవత్సరం పెట్రోల్ పంపులను తనిఖీ చేసి సీలు వేయడం జరుగుతుంది. విజిలెన్స్ ఉ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు లీగల్ మెట్రాలాజి అధికారులు తనిఖీ నిమిత్తం వెళ్ళినప్పుడు లీగల్ మెట్రాలాజి వారు వేసిన సీళ్లు వేసినట్లుగానే వున్నాయి, కాని లోపల టాంపరింగ్ జరిగినట్లు అధికారులు గుర్తించారు. పెట్రోల్ డీజిల్ పంపులకు లోపల డీయూ ప్లెజర్ బోర్డులను ట్యాంపరింగ్ చేసి కొత్తగా ప్రోగ్రామింగ్ చేసిన చిప్ ను అమచినారు. ఇందులో టుఖేయిం కంపెనీకి చెందిన డిస్పెన్సివ్ యూనిట్ ను వాడుతున్నారు. మిషిన్ లో ఏర్పాటు చేసిన బోర్డులను ట్యాంపరింగ్ చేయడం వలన ఒక లీటర్ పెట్రోల్ డీజిల్ కు సుమారుగా 60 ఎం.ఎల్ నుంచి 100 ఎశ్రీ తక్కువ వచ్చే విధంగా ప్రోగ్రాం లో అమర్చిన చిప్ పని చేస్తుంది. లీగల్ మెట్రాలజి సిబ్బంది వేసిన సిళు ళ వేసిన తేది నుండి తనిఖీ చేసిన తేదికి పెట్రోల్ బంకులలో సరాసరి 25 లక్షల లీటర్ల డీజల్ / పెట్రోల్ పంపుల నుండి అమ్మకాలు జరుగగా, ఈ లెక్కన ఒక సంవత్సరానికి 2,50,000 లీటర్ల డీజల్ / పెట్రోల్ తక్కువగా వేసి దాదాపుగా రెండుకోట్ల యాభై లక్షల రూపాయల మేరకు వినియోగదారులను మోసగించినారు. ఇది ఒక పెట్రోల్ పంపు నుంచి మాత్రమే ఇంత స్థాయిలో ప్రజలు మోసపోనట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా డిజిల్/పెట్రోల్ వినియోగదారులు వాహనాలు బంకు వద్దకు రాగానే, చిప్ అమర్చిన ఆజ వద్దకు వెళ్ళండి అని చేతులు ఊపి ఆ పంపు వైపునకు మళ్ళిస్తారనీ అధికారులు చెబుతున్నారు. ఈ ఘరానా మోసం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.


# చంద్రబాబు మాటల్లో అంత అర్ధమా లోకేశ్ కు బాధ్యతలేనా



విజయవాడ, మార్చి 8,

ఒక్కోసారి నేతల నుంచి వచ్చే మాటలకు అర్థాలు వేరుగా ఉంటాయి. అనుకోకుండా వచ్చినా అవి కొన్నిసార్లు నిజమవుతాయి. అదే సమయంలో తమకంటూ నేతలకు ఒక స్పష్టత ఉంటుంది. అందుకే రాజకీయాల్లో అనుభవం ఉన్న నేతలు ఏం మాట్లాడినా అందులో గూఢార్థాలు దాగి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ సభలో చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ పుస్తకావిష్కరణ సభలో చంద్రబాబు చేసిన కామెంట్స్ పైనే నేడు పార్టీలోనూ, రాజకీయంగా చర్చ జరుగుతుంది. ఈ సమాశంలో దాదాపు మూడు దశాబ్దాల తర్వాత దగ్గుబాటి, చంద్రబాబు నాయుడు కలసి ఒకే వేదికను పంచుకున్నారు. దగ్గుబాటి పుస్తకావిష్కరణ సభలో... తొలుత విశాఖలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ తనకు, చంద్రబాబు కు మధ్య వైరం ఉందని అందరూ అనుకుంటారని, అందులో వాస్తవం ఉందని, అలాగని జీవితాంతం వైరంతోనే ఉండాలా? అని ప్రశ్నించారు. ఎల్లకాలం పరుషంగా ఉండాలా? అంటూ ఆయన అన్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుని ఆనందంగా ఉన్నానన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఇద్దరం కలసి మెలసి ఉండటమే అందరికీ కావాల్సిందన్నారు. తన పుస్తకావిష్కరణకు పిలిచిన వెంటనే చంద్రబాబు రావడం సంతోషంగా ఉందని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. తాను కుటుంబంతో ఉల్లాసంగా గడుపుతున్నానని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తనను కలసి నప్పుడు తాను ఆయనను అడిగానని, ఎలా టైం పాస్ అవుతుందని తాను అడిగానని అన్నారు. రాజకీయం నుంచి తప్పుకున్న తర్వాత ఎలా కాలం గడుస్తుందని ప్రశ్నించానన్నారు. తనకు కూడా ఆ పరిస్థితి వస్తే ఎలా? అని ఆలోచించి ముందుగా ప్లాన్ చేసుకోవాలని ఆయనను ఈ విషయం అడగాల్సి వచ్చిందని అన్నారు. అయితే అందుకు తాను ఆనందంగా ఉండటానికి చాలా విషయాలు దగ్గుబాటి వెంకటేశ్వరరావు చెప్పారని, ఇక తనకు కూడా ధైర్యం కలిగిందని అన్నారు. సాధారణంగా రాజకీయాల నుంచి విశ్రాంతి తీసుకున్నా జనంలో ఉండటమే మేలని, దానికి విశ్రాంతి ఉండదన్న చంద్రబాబు నాయుడు ఏ రాజకీయ నేతకైనా ఎప్పటికైనా రిటైర్ మెంట్ తప్పదని, అదే సమయంలో ప్రజాసేవకు విశ్రాంతి తీసుకోవాల్సిన పనిలేదని అందుకు వెంకయ్యనాయుడు నిదర్శనమని తెలిపారు. అన్న చర్చ నాయకుల్లో మొదలయింది. చంద్రబాబు నాయుడు ఏడు పదులు వయసు దాటినా నేటికీ ఉల్లాసంగా ఉంటారు. ఆయన ఫిట్ నెస్ తో మరో దశాబ్దకాలం పాటు రాజకీయం చేసే వీలుంది. అయితే తనయుడికి బాధ్యతలను అప్పగించాలనే చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారా? లేక అన్యాపదేశంగా ఆయన నోటి నుంచి వచ్చాయా? అన్నది మాత్రం తెలియకున్నా ఇప్పుడు టీడీపీతో పాటు మిగిలిన సోషల్ మీడియాల్లో ఈ మాటలు వైరల్ గా మారాయి. చంద్రబాబు మరో మూడు దశాబ్దాల పాటు పార్టీకి, రాష్ట్రానికి సేవలందించాలని నేతలు కోరుకుంటున్నారు. మరి చంద్రబాబు ఈ మాట ఎందుకన్నారన్నది మాత్రం పార్టీ నేతల్లో కొంత చర్చ జరుగుతూనే ఉంది. ఇప్పటికే పార్టీ బాధ్యతలను నారా లోకేశ్ అంతా తానే అయి చూసుకుంటున్నారు. దీంతో కావాలనే అన్నారని కొందరు పోస్టులు పెడుతున్నారు.

# 8 కోట్లతో షర్మిల బెజవాడలో ఇల్లు




విజయవాడ మార్చి 8, (న్యూస్ పల్స్)

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇకపై ఆంధ్రప్రదేశ్ నుంచే పార్టీ కార్యక్రమాలు నడిపించనున్నారు. దాని కోసం విజయవాడలో ఇంటిని కొనుగోలు చేశారు. "ఆమె పూర్తిగా హైదరాబాద్‌లోనే ఉంటున్నారు క్యాడర్‌కు అందుబాటులో లేరు" అంటూ ప్రత్యర్థుల చేస్తున్న ఆరోపణలకు చెక్ పెట్టారు. ఇకపై పూర్తిగా విజయవాడలోనే ఉంటూ రాజకీయాలలు చేయబోతున్నారు. వైఎస్ షర్మిల పిసిసి అధ్యక్షురాలుగా పదవి చేపట్టిన నాటి నుంచి విజయవాడలో తగిన నివాసం కోసం వెతుకుతున్నారు. అయితే అటు ఆమె కుటుంబం నివాసం ఉండడంతోపాటు పార్టీ ముఖ్యలను కలిసేందుకు వీలుగా ఉండే ఇల్లు దొరకడం కష్టమైంది. చివరికి పోరంకి రోడ్‌లో కామినేని హాస్పిటల్ సమీపంలో ఒక గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న విల్లాను షర్మిల కొనుగోలు చేశారు. అటు సెక్యూరిటీ పరంగానూ కూడా ఇది ఎలాంటి ఇబ్బంది లేదని షర్మిల సన్నిహితులు చెబుతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న ఇల్లు షర్మిలకు చాలా బాగా నచ్చిందని అంటున్నారు. ఈ డూప్లెక్స్ విల్లా నుంచే ఇకపై షర్మిల కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల జోరు పెంచబోతున్నారు. త్వరలోనే హైదరాబాద్ నుంచి విజయవాడకు మకాం మార్చేయనున్నారు షర్మిల. ఈ విల్లాను ఎనిమిది కోట్లు ఖర్చు పెట్టి కొన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై షర్మిల దృష్టి పెట్టారు. ఒకవైపు కూటమి, రెండోవైపు వైసీపీ ఉన్నప్పటికీ రెండూ కేంద్రంలో బీజేపీతో సన్నిహితంగా ఉంటున్నాయి. కాబట్టి వాటికి ఒక ఆల్టర్నేటివ్‌గా కాంగ్రెస్‌ని బలోపేతం చేయాలనేది షర్మిల ఆలోచనగా ఉంది. అందుకే రెండు పార్టీలపై వీలుచిక్కినప్పుడల్లా ఫైర్ అవుతూ ప్రజల్లోకి దూసుకెళ్లేందుకు యత్నిస్తున్నారు. వైసిపి నుంచి బయటకు వచ్చే నాయకులను కాంగ్రెస్ వైపు ఆకర్షించడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు షర్మిల. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అధినాయకత్వం షర్మిలపై విశ్వాసం ఉంచిందని ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఉగాది తర్వాత విజయవాడ నుంచే రాజకీయం నడపడానికి షర్మిల రెడీ అవుతున్నారు. షర్మిల విజయవాడలో ఉండకుండా అతిథిలా వచ్చి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారు. నేరుగా మీడియా ముందుకు రాకపోయిన గుసగుసలు మాత్రం వినిపిస్తున్నాయ. పార్టీలో ప్రత్యర్థులుగా ఉంటూ చేస్తున్న దుష్ప్రచారానికి కూడా షర్మిల చెక్ పెట్టేస్తున్నారు. అందుకే విజయవాడకు షిఫ్ట్ అవుతున్నారు. ఇప్పటి వరకు అన్న జగన్‌పై మాత్రమే పోరాడుతూ వచ్చారు షర్మిల. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై కూడా ఫోకస్ చేయాలని భావిస్తున్నారట. ఎన్నికల హామీలు అమలు విషయంలో ప్రశ్నిస్తున్నారు. స్వరాన్ని పెంచుతున్నారు. రెండు ప్రభుత్వాల వల్ల ప్రజలకు మేలు జరిగింది లేదని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అంటకాగినా ప్రయోజనం శూన్యమనేలా విమర్శలు చేస్తున్నారు. దీన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు పోరాట పంథా ఎంచుకోనున్నారు

భారత శక్తి
VOICE OF INDIAN

# భారత్ ఆధీనంలోకి పీఓకే !

పాకిస్తాన్ ఇప్పుడో సమస్యల పుట్ట. ప్రజలకు మూడు పూటలా తిండి పెట్టే పరిస్థితి లేదు. కనీస అవసరాలు తీర్చే అవకాశాలు లేవు. ఇది సరిపోదన్నట్టుగా పాలు పోసి పెంచిన ఉగ్రవాదం ఆ దేశంపైనే తిరగబడుతున్న పరిస్థితి. అది కూడా సరిపోదన్నట్టుగా అణచివేస్తున్నారంటూ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు ప్రభుత్వంపై విరుచుకుపడున్నారు. మరే దేశానికైనా ఇన్ని సమస్యలుంటే పరిష్కారాల కోసం పాలకులు పని చేస్తారు. ఎలాగోలా ఆ కష్టాల నుంచి దేశాన్ని బటయపడేస్తారు. కానీ, పాకిస్తాన్ పాలకులకు మాత్రం దేశంలో ఎన్ని సమస్యలు ఉన్నా వాటన్నింటికీ ఒక్కటే సొల్యూషన్. అదే కశ్మీర్.! రాజకీయంగా పబ్బం గడుపుకోడానికి కశ్మీర్ అంశం వారికో అక్షయ పాత్రలా మారింది. ఇప్పుడు కూడా అదే చేసి ఇండియాతో చీవాట్లు తింది. మరో వైపు క్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌కు అప్పగిస్తే కశ్మీర్ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్. లండన్ పర్యటనలో ఖలిస్తాన్ వేర్పాటువాదులు ఆయన కాన్వాయ్‌పై దాడికి ప్రయత్నించడంపై విదేశాంగశాఖ మండిపడింది. తమ దేశంలో ఇలాంటి అరాచకాలు సహించేది లేదని ఖలిస్తాన్ వేర్పాటువాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించింది. లండన్ పర్యటనలో ఒకేసారి అటు ఖలిస్తాన్ వేర్పాటువాదులు , ఇటు కశ్మీర్ వేర్పాటువాదులకు ధీటైన సమాధానం ఇచ్చారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ . కశ్మీర్ సమస్యకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందని ప్రశ్నించిన పాక్ జర్నలిస్ట్‌కు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు. భారత్ నుంచి దొంగిలించిన కశ్మీర్ భూభాగాన్ని తిరిగి ఇచ్చినప్పుడే ఈ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు.ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్ముకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు జైశంకర్. అంతేకాకుండా అక్కడ అసెంబ్లీ ఎన్నికలను కూడా విజయవంతంగా ముగించినట్టు చెప్పారు. కశ్మీర్ ప్రజలకు ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయాన్ని అందించినట్టు ప్రకటించారు. జైశంకర్ పర్యటన సందర్భంగా లండన్‌లో ఖలిస్తాన్ వేర్పాటువాదులు మళ్లీ రెచ్చిపోయారు. జైశంకర్ కాన్వాయ్‌పై దాడికి ప్రయత్నించారు. జైశంకర్ కారు ముందు భారత త్రివర్ణ పతాకాన్ని అవమానించారు. ఈ ఘటనపై విదేశాంగశాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది . భద్రతా లోపాలు బయటపడ్డాయిని , అరాచకశక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసంది.లండన్ లోని ఛాథమ్ హౌస్‌లో అధికారిక సమావేశాలు ముగించుకున్న జైశంకర్ బయటకు వచ్చారు. అదే సమయంలో ఖలిస్థానీ వాదులు అక్కడ ఆందోళన చేపట్టారు. ఖలిస్తాన్ జెండాలతో నిరసన తెలిపారు. ఓ దుండగుడు విదేశాంగ మంత్రి కారు వద్దకు దూసుకొచ్చాడు. అతడి చేతిలో భారత జాతీయ జెండా ఉండగా దాన్ని అవమానించేలా ప్రవర్తిస్తూ నినాదాలు చేశాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వెంటనే అతడిని పట్టుకున్నారు. ఖలిస్తాన్ అనుకూల వాదులను లండన్ పోలీసులు అరెస్ట్ చేశారు. బ్రిటన్ విదేశాంగశాఖ కూడా ఈ వ్యవహారంపై స్పందించింది. శాంతియుత నిరసనలకు మాత్రమే తమ దేశం అనుమతిస్తుందని , హింసకు పాల్పడితే సహించేది లేదని ఖలిస్తాన్ వాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించిందిపాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో కీలక చర్చ జరుగుతోంది. అప్పుడే ఆ దేశ మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానం సారాంశం మన కశ్మీర్‌లో ప్రజల హక్కుల కోసం పాక్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందని చెప్పడం. అంతేకాదు, కశ్మీర్‌లో ప్రజలు ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకునేందుకు వీలుగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనీ.. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని తీర్మానం చేశారు. ఆ తీర్మానా న్ని ఆ దేశ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది కూడా. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే ఆ తీర్మానాన్ని అక్కడి విపక్షాలు బాయ్‌కాట్ చేశాయి. ఇదే సమయంలో ఐక్యరాజ్యసమితిలో చర్చ సందర్భంగా పాకిస్తాన్ తీరుపై భారత ప్రతినిధి నిప్పులు చెరిగారు. గతేడాదే కశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఎన్నుకోడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారనీ, కొత్తగా ఓటింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదన్నారు. కశ్మీర్‌పై పనికి మాలిన ఆరోపణలు మానేసి పాకిస్తాన్ తన అంతర్గత సమస్యలపై ఫోకస్ పెట్టాలని గడ్డి పెట్టారు.కశ్మీర్‌పై పాకిస్తాన్ తీర్మానం విషయానికి వస్తే.. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనేది దాని అసలు పాయింట్. కాని, అందులో అసలు పాయింటే లేదు. ఒకసారి చరిత్రలోకి వెళితే ఆ క్లారిటీ పాకిస్తాన్‌కు వస్తుంది. కశ్మీర్ ఒకప్పుడు స్వతంత్ర సంస్థానం. 1947లో బ్రిటిష్ పాలన ముగిశాక సంస్థానాలపై సర్వాధికారాలు వాటి ప్రభువుల చేతికి వచ్చాయి. భారత్, పాకిస్తాన్ విభజన జరిగిన తర్వాత పూర్వపు సంస్థానాల్లో ఏది ఎటు చేరాలన్న ప్రశ్న వచ్చింది. తమ సంస్థానం భారత్, పాక్ రెండింట్లో ఏ దేశంలో కలిసేదీ నిర్ణయించే అధికారం ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్టు సంస్థానాధీశులకి ఇచ్చింది. ఆ ప్రకారం జమ్మూ కశ్మీర్ మహారాజు హరిసింగ్ నిర్ణయం చేసేలోపే పాకిస్తాన్ దుర్మార్గంగా దండెత్తించింది. జనావాసాలను కబళిస్తూ పాక్ సైన్యం శ్రీనగర్ దరిదాపులకు వచ్చేసింది. ఆ దశలో కశ్మీర్ మహారాజు హరిసింగ్ తన రాజ్యాన్ని భారత్‌లో చట్టబద్ధంగా, యథావిధిగా విలీనం చేశారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడైతే భారత్‌లో విలీనమైందో, దాని ప్రాదేశిక సమగ్రతను రక్షించటం భారత ప్రభుత్వ బాధ్యతైంది. ఆ వెంటనే కశ్మీర్‌లోకి దూసుకొస్తున్న పాక్ సైన్యాన్ని అడ్డుకునేందుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రంగంలోకి దిగింది.పాకిస్తాన్ ఆక్రమించుకున్న ఒక్కో ప్రాంతాన్నీ సాధించుకుంటూ ఆర్మీ ముందుకు కదిలింది. మరికొన్ని రోజులు అదే పోరాటం జరిగితే ప్రస్తుతం పీఓకేగా చెబుతున్న ప్రాంతం అప్పుడే ఇండియాలో అంతర్భాగమై ఉండేది. కానీ, అలా జరగలేదు. ఆర్మీ జనరల్స్ వద్దన్నా వినకుండా సైనిక చర్యలను అర్థాంతరంగా ఆపించేశారు

# సునరిత దంపతులను పరామర్శించిన తలసాని

హైదరాబాద్

మలక్ పేట కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అజిత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సునరిత రెడ్డి దంపతులను శనివారం మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. వారి కుమారుడు కనిష్క్ రెడ్డి ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం ముసారాం బాగ్ లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆజాం, సామా ప్రభాకర్ రెడ్డి, విఠల్ రెడ్డి, నర్సింగ్, నరేష్ తదితరులు ఉన్నారు.

# మహిళా దినోత్సవం రోజే మహిళలపై దాడి

నంద్యాల

మహిళా దినోత్సవం రోజే మహిళలపై దాడి జరిగింది. బండి ఆత్మకూరు మండలం పార్నపల్లి లో ఘటన జరిగింది. స్థానికంగా వుంటున్న వెంకటేశ్వర్లు అయన భార్య శిరీష రెండు సంవత్సరాలుగా వేరు వేరుగా ఉంటున్నారు. లిసి ఉంటున్నపుడు తీసుకున్న అప్పు భర్త చెల్లించకపోవడంతో శిరీష కి అప్పు ఇచ్చిన ఫైనాన్స్ మెంబెర్స్ ఫోన్ చేసారు. ఏమైంది అని కనుక్కో నే ప్రయత్నంలో శిరీష ఆమె బంధువులు పార్ణపల్లి కి వచ్చారు. వారిపై భర్త వెంకటేశ్వర్లు , భందువులు మూకుమ్మడిగా దాడి కి దిగారు. విచక్షణ రహితంగా శిరీష ఆమె అక్క మహాలక్ష్మి పై దాడి చేయడంతో వారికి గాయాలయ్యాయి. గాయాలపాలైన వారిని వాళ్ళ తండ్రి వెంకటేశ్వర్లు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# కాలువలో పడిన కారు ఒకరు మృతి..ఇద్దరు గల్లంతు మహిళను కాపాడిన గ్రామస్తులు

వరంగల్

వరంగల్ జిల్లాలో తీవ్ర విషాదం జరిగింది. ఒక కారు ప్రమాదవశాత్తు కాలువలో పడింది. ఘటనలో తండ్రి కూతురు గల్లంతు అయ్యారు. కొడుకు మృతి చెందాడు. తల్లిని గ్రామస్తులు కాపాడారు. వరంగల్ జిల్లా ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ కుటుంబంతో సహా కారులో ప్రయాణిస్తుండగా, సంగెం మండలం తీగరాజుపల్లి సమీపంలోని ఎస్సారెస్పీ కాలువలో వారి కారు ప్రమాదవశాత్తు పడిపోయింది. ప్రవీణ్ భార్య కృష్ణవేణిని గ్రామస్తులు కాపాడగా కొడుకు అప్పటికే మృతి చెందాడు, కాలువలో గల్లంతైన తండ్రి కూతురు కోసం స్థానికులు గాలిస్తున్నారు.

# తెలంగాణకు కేంద్రం అండగా నిలవాలని విజ్ఞప్తి మంత్రి శ్రీధర్ బాబు

మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో రూ. 3,225 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న అమరరాజా గిగా ఫ్యాక్టరీ -1, ఆల్టిమిన్ ప్రైవేట్ లిమిటెడ్, లోహమ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్సెల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంట్లకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అమరరాజా అడ్వాన్స్డ్ సెల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్" తెలంగాణలో 262 ఎకరాల విస్తీర్ణంలో పదేళ్లలో రూ. 9,852 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 4,500 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించనుంది. ఇప్పటికే రెండు యూనిట్లు నిర్మాణంలో ఉండగా, తాజాగా రూ. 1,900 కోట్లతో మూడో యూనిట్ నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని అన్నారు.

ఆల్టిమిన్ ప్రైవేట్ లిమిటెడ్" లిథియం ఫెర్రో ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్ పీ) టెక్నాలజీ ఆధారంగా బ్యాటరీలు, ఇతర కీలక పదార్థాలను ఉత్పత్తి చేయనుంది. దివిటిపల్లిలో 20 ఎకరాల విస్తీర్ణంలో రూ. 800 కోట్ల వ్యయంతో మూడేళ్లలో రెండు దశల్లో ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తి కానుంది. సుమారు 300 మందికి ఉపాధి లభిస్తుంది.

సెల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్"క్యాన్స్, క్యాప్స్ తయారీ సంస్థ. ఇది నికెల్ పూతతో స్టీల్ క్యాన్లు, లిథియం అయాన్ సెల్స్ కోసం క్యాప్స్ ను ఉత్పత్తి చేయనుంది. రూ.23 కోట్ల వ్యయంతో 6 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ప్లాంట్ ద్వారా 150 మందికి ఉపాధి కల్పించనుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పై విశ్వాసం ఉంచి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలకు కృతజ్ఞతలు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు.

ఇతర రాష్ట్రాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు కేంద్రం అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నా. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించాలని కోరుతున్నాని అన్నారు.సెమీ కండక్టర్స్ పరిశ్రమల ఏర్పాటుకు, అభివృద్ధికి తెలంగాణ అనుకూలంగా ఉంది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చొరవ తీసుకుని, తెలంగాణ లో సెమీ కండక్టర్స్ పరిశ్రమల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు.పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అనేక చర్యలను తీసుకుంటున్నాం. ప్రత్యేకంగాతెలంగాణ ఎలక్ట్రిక్ వెహికల్ ఉ ఎనర్జీ స్టోరేజ్ పాలసీ, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చాం. దివిటిపల్లిలో ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్(ఈఎంసీ) కోసం భూములు త్యాగం చేసిన రైతులకు కృతజ్ఞతలు. (

# మహిళలకు అత్యంత గౌరవం ఇచ్చే దేశం భారత దేశం.

హైదరాబాద్

హైదరాబాద్ బీజేపీ నగర కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

కిషన్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళల సమస్యలను అధిగమించి, మహిళా సమాజాన్ని ఎలా ప్రోత్సహించాలనే అంశంపై ప్రపంచం ముందుకు వెళ్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ, , బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పిలుపు మేరకు దేశంలోని అన్ని నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో మహిళా దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. మహిళలు సవాళ్లను ఎదుర్కొని ముందుకు వెళ్తున్న తీరును ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి. మహిళలకు అత్యంత గౌరవం ఇచ్చే దేశం భారత దేశం. ఫైటర్ విమానాలు నడపడంలో, పైలట్లుగా, స్పేస్ టెక్నాలజీ రూపకల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్యాంకుల్లో, పోలీసు రంగంలో, రెవెన్యూ, ఉపాధ్యాయులుగా, ఐటీ రంగంలో ఇలా ఏ రంగంలో చూసినా మహిళలు చాలా నమ్మకంతో, ధైర్యంతో, అంకిత భావంతో పనిచేస్తున్నారు. హైదరాబాద్లో లక్షలాది మంది ఆడబిడ్డలు ఐటీ రంగంలో కీలక పాత్రపోషిస్తున్నారు. ఏ రంగంలో కూడా వివక్ష ఉండకూడదని, ఆర్మీలో కూడా మహిళలకు ప్రధాని నరేంద్ర మోదీ అవకాశం కల్పించారు. భగభగమండే ఎండలో, ఎముకలు కొరికే చలిలో కూడా దేశ సరిహద్దుల్లో ఏకే 47 పట్టుకుని మహిళా జవాన్లు పహారా కాస్తున్నారు. రాజకీయ రంగంలో కూడా మహిళలు ముందు ఉండాల్సిన అవసరం ఉందని, వార్డు మెంబర్ నుంచి పార్లమెంటు సభ్యుల వరకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నడుం బిగించారు.ఏ కాంగ్రెస్ ప్రధాని కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ధైర్యం చేయలేదు. మన ప్రధాని నరేంద్ర మోదీ గారు మాత్రమే లోక్ సభ, అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు తీసుకొచ్చి ఆమోదింపజేశారు.అన్ని విషయాల్లో కూడా ప్రధాని మోదీ గారు మహిళలను ప్రోత్సహిస్తున్నారు. వ్యవసాయ రంగంలో మహిళలను పోత్సహించేందుకు డ్రోన్ దీదీ పథకం ద్వారా డ్రోన్లను అందించారు.రాజకీయ నాయకుల ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా ముస్లిం మహిళలకు అనేక హక్కులు ఉండేవి కావు.

త్రిపుల్ తలాక్ ను రద్దు చేసే ధైర్యం ఏ ప్రభుత్వం చేయలేదు. కానీ నరేంద్ర మోదీ మాత్రం ధైర్యంగా ముందుకొచ్చి, త్రిపుల్ తలాక్ ను రద్దు చేసి, ముస్లిం మహిళల కళ్లల్లో ఆనందం చూశారు.

దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీది. మరో సారి రాష్ట్రపతిని చేయాల్సిన అవకాశం వచ్చినప్పుడు దళిత సామాజిక వర్గానికి చెందిన రామ్ నాథ్ కోవింద్ ను, మూడోసారి గిరిజన మహిళను దేశ రాష్ట్రపతిగా చేసిన ఘనత నరేంద్ర మోదీ గారిది.

మహిళలు ఎవరూ భయపడొద్దని, గట్టిగా నిలబడాలనేదే ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్ష. ఆడ బిడ్డలందరికీ అండగా నిలబడతానని ఆయన మాటిచ్చారు.వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తున్నారు.పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం, దేశ అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీగారు.దేశంలో మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఉగ్రవాదం, తీవ్రవాదం అనే మాట వినిపించట్లేదు.దేశం మొత్తం శాంతి భద్రతలు ఉన్నాయి. ఆయన వచ్చిన తర్వాత జమ్మూ, కశ్మీర్ లో ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతున్నారు. 370 అధికరణ తీసేశాం.ఎలాంటి ఘర్షణ లేకుండా అయోధ్యలో భవ్యమైన, దివ్యమైన రామ మందిరాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించుకున్నాం.దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఉండాలి.ఆత్మ నిర్భరత సాధించాలంటే మహిళలు కీలక పాత్ర పోషించాలి.2047 నాటికి దేశంలోని ప్రతి మహిళకు సౌకర్యాలు అందించాల్సిన అవసరం ఉంది. మహిళలు కూడా అభివృద్ధి చెందితేనే 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా, వికసిత భారత్గా మారుతుంది. మోదీ ప్రధాని అయిన వెంటనే మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు 12 కోట్ల ఇళ్లలో టాయిలెట్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని ప్రతి మహిళకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందించిన ఘనత ప్రధాని నరేంద్రమోదీ ది.దేశంలోని మహిళల సాధికారతను మరింత పెంచేలా, దేశ ధర్మాన్ని కాపాడే శక్తిని నరేంద్ర మోదీ గారిని ఆశీర్వదించాలని కోరుతున్నాను. బస్తీల్లో పొదుపు

# ఫ్రీ బస్సు పథకం... జిల్లాకే పరిమితం

నెల్లూరు, మార్చి 8, ( కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం పై ఇచ్చిన మాటను తప్పనుందా?, తెలంగాణ లో ఈ పథకం కారణంగా ప్రభుత్వం పై తీవ్రమైన నెగిటివిటీ రావడాన్ని చూసి , మెల్లగా ఈ పథకానికి పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తుందా?, నేడు మంత్రి గుమ్మడి సంధ్య రాణిశాసన మండలి లో చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ 'ఉచిత బస్సు పథకం ఏ జిల్లాకు సంబంధించిన మహిళలు, ఆ జిల్లాలో పర్యటించడానికి మాత్రమే. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు పర్యటించడానికి కాదు, అలా మేము ఎప్పుడూ చెప్పలేదు' అంటూ ఆమె చెప్పుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఇలా చేయలేదు. మహిళలకు తెలంగాణ లో ఒక చోట నుండి మరో చోటకు ఎక్కడికి వెళ్లినా ఉచితమే. దీని వల్ల లాభాలు కంటే నష్టాలే ఎక్కువ జరిగాయి. ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయి.అందుకే పథకం ఎప్పటి నుండి అమలు చేయబోతున్నారు అనే దానిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఈ పథకం పై ప్రభుత్వం విధి విధానాలు ఎలా ఉండబోతుందో ఈరోజు మంత్రి వ్యాఖ్యలతో అర్థం అవుతుంది. సూపర్ 6 లో ప్రస్తుతం సామజిక పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ పథకాలు అమలు అయ్యాయి. మిగిలిన పథకాలలో అత్యంత కీలకమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటివి మే నెల నుండి ప్రారంభించబోతున్నట్టు ఇప్పటికే అసెంబ్లీ లో పలు మార్లు కూటమి నేతలు అధికారికంగా ప్రకటించారు. మరి ఎంతమేరకు ఈ పథకాలను అమలు చేస్తారు?, ఇచ్చిన మాట మీద నిలబడుతారా లేదా అనేది చూడాలి. ఆరు నెలలు జనాలు కూడా ఈ పథకాల గురించి అడగలేదు. కొత్త ప్రభుత్వం కదా, కాస్త సర్దుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఉన్నారు. కానీ ఆరు నెలల తర్వాత ఈ పథకాలు గురించి అడగడం మొదలు పెట్టారు, జనాల్లో



నెగెటివిటీ పెరిగింది.ఉచిత బస్సు ప్రయాణం పై ప్రభుత్వం మీద గట్టి ఒత్తిడి జనాలు చేయడం లేదు కానీ, 'తల్లికి వందనం' పథకం పై మాత్రం చాలా గట్టి ఒత్తిడి చేస్తున్నారు. ఎందుకంటే మాజీ సీఎం జగన్, ప్రభుత్వాన్ని స్థాపించిన ఆరు నెలలకు ఈ పథకాన్ని ప్రారంభించాడు. కానీ కూటమి ప్రభుత్వానికి ఆరు నెలలు దాటి 9 వ నేలలోకి అడుగుపెడుతుంది. బడ్జెట్ లో ఈ పథకానికి 9 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించారు. మే నెలలో ఒక కుటుంబం లో ఎంతమంది అమ్మాయిలు ఉంటే అంత మందికి 15 వేల రూపాయిలు ఇస్తామంటూ చెప్పుకొచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని అమలు చేస్తే కూటమి కి తిరుగు ఉండదు. చేయకపోతే మాత్రం ఘోరమైన నెగటివిటీ ని ఎదురుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన నెగటివిటీ ఉందని రీసెంట్ గా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా అందరికీ అర్థమైంది, కూటమి ప్రభుత్వం ఆ స్థాయికి వెళ్లకుండా జాగ్రత్త పడుతుందో లేదో చూడాలి.

# సతీమణికి చీర కొన్న చంద్రబాబు

విజయవాడ, మార్చి 8,

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా మార్కాపురంలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయం సహాయక బృందాలు నిర్వహించిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని ధరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన శక్తి యాప్‌ను చంద్రబాబు ప్రారంభించారు.మన మహిళలు విశ్వ విపణిపై రాణించాలి.. ప్రతి ఒక్కరూ ఆర్థిక స్వావలంబన సాధించాలి.. ఏడాదిలో లక్షమంది పారిశ్రామికవేత్తలు తయారవ్వాలి.. బహిరంగ ప్రదేశాల్లో వేధింపుల నుంచి విముక్తి కల్పించాలి.. ఒక్క క్లిక్ తో.. వారి ముందు పోలీసులు నిలబడి సాయమందించాలి.. ఈ దిశగా ఒక మహిళా శక్తి యాప్.రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ మహిళలు ముందంజలో ఉండాలని, ఆర్థిక శక్తిగా ఎదగాలనీ, జాతీయ- అంతర్జాతీయ వేదికలపైనా.. వీరు సత్తా చాటాలనే లక్ష్యంతో.. మహిళలకు అండదండలు అందించే కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం ఒక ప్రణాళిక సిద్ధం చేసింది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు పదకొండున్నర లక్షల మందికి సుమారు నాలుగు వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చి పెట్టనున్నారు. అంతే కాదు మహిళల కోసం శ్రీశక్తి పేరిట ఒక కొత్త యాప్ రూపకల్పన చేశారు.దీంతోపాటు చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా మంచి ఆదాయం వస్తుందని సీఎం పేర్కొన్నారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మంచి నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు. అయితే అక్కడ నిర్వహించిన ఓ వస్త్ర దుకాణంలో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కోసం చీర కొన్నారు. ఆ తర్వాత ఈ- వ్యాపారి పోర్టల్ డెలివరీని సీఎం ప్రారంభించారు.

# నిరుపయోగంగా మారిన బీఆర్‌టీఎస్ కారిడార్

విజయవాడ, మార్చి 8, వందల కోట్ల వ్యయంతో ఆర్భాటంగా చేపట్టిన బెజవాడ బీఆర్‌టీఎస్ ప్రాజెక్టు ఎందుకు పనికి రాకుండా పోయింది. దాదాపు రూ.150కోట్ల రుపాయల అప్పు, దాని మీద వడ్డీలు తప్ప ఇన్నేళ్లలో ప్రాజెక్టు సాధించిందేమి లేదు. ప్రస్తుతం ప్రజా ప్రతినిధుల అనుచరులు ఫుడ్ కోర్టులు నడుపుకోడానికి మాత్రం పనికొస్తోంది.బెజవాడలో బీఆర్‌టీఎస్... పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా యూపీఏ ప్రభుత్వ హయంలో విజయవాడ, విశాఖ నగరాలకు 2008లో ఈ ప్రాజెక్టును మంజూరు చేశారు. 17ఏళ్లు గడిచినా ఇది పట్టాలెక్కలేదు. ఆ పేరుతో వందల కోట్ల రుపాయలు ఖర్చు చేశారు. మరోవైపు బెజవాడలో బీఆర్‌టిఎస్ పేరుతో నిర్మించిన రోడ్డు మాత్రం ప్రజాప్రతినిధులు వ్యాపారాలు చేసుకోడానికి అడ్డాగా మారింది.ఫుడ్ కోర్టుల పేరుతో స్టాళ్లను ఏర్పాటు చేసి సొమ్ము చేసుకోవడంలో స్థానిక నేతలు సక్సెస్ అయ్యారు.బెజవాడలో బీఆర్‌టీఎస్ ప్రాజెక్టు 2008లో ఊపిరి పోసుకుంది. అప్పటికే హైదరాబాద్ నగరానికి మెట్రో మంజూరైంది. హైదరాబాద్‌తో పాటు ఏపీలో నగరాలను కూడా అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. నగరంలో ప్రత్యేక కారిడార్‌లను ఏర్పాటు చేసి లో ఫ్లోర్ బస్సుల్ని ఆ కారిడార్లలో నడపాలని ప్రణాళిక రచించారు. సత్యనారాయణ పురం పాత రైల్వే ట్రాక్ మార్గంలో కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టారు. దానికి బీఆర్‌టిఎస్ రోడ్డుగా నామకరణం చేశారుఆ తర్వాత విజయవాడ గ్రీన్ కారిడార్‌లో బస్సులు నడపడానికి నాలుగైదు సార్లు ట్రయల్స్ కూడా నిర్వహించారు. బందరు రోడ్డు మీదుగా బీఆర్‌టీఎస్ రోడ్డులోకి బస్సుల్ని నడపాలని హంగామా చేశారు. 2010 జూన్ నాటికి 27కోట్ల రుపాయలతో రోడ్డు నిర్మాణంతో పాటు ఎలివేటెడ్ కారిడార్‌ను కూడా నిర్మించారు. దానిని అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రి జైపాల్ రెడ్డి ప్రారంభించారు. అంతటితో బీఆర్‌టిఎస్ కథ ముగిసిపోయింది. ఆ బస్సులు రాలేదు, బీఆర్‌టిఎస్ పట్టాలు ఎక్కలేదు.23 ఏళ్ల క్రితం నగరం మధ్యలో బందరు రైల్వే ట్రాక్‌ను తొలగించిన తర్వాత ఆ స్థలాన్ని కార్పొరేషన్‌కు స్వాధీనం చేశారు.అందులోనే బీఆర్‌టిఎస్ ప్రాజెక్టు కోసం కారిడార్‌ను నిర్మించారు. మొత్తం స్థలాన్ని ఆరు లేన్లుగా విభజించి రెండు వైపులా వాహనాల రాకపోకలు సాగేలా, మధ్య 40అడుగుల రోడ్డులో బీఆర్‌టిఎస్ బస్సులు నడిపేలా రోడ్డును డిజైన్ చేశారు. అందులోనే బస్ షెల్టర్లను కూడా నిర్మించారు. ఇది జరిగి 15ఏళ్లైనా ఆ




మార్గంలో బస్సుల రాకపోకలు మొదలు కాలేదుఅదే సమయంలో రాష్ట్ర విభజన తర్వాత బీఆర్‌టిఎస్ రోడ్డు నగరంలో కీలక మార్గంగా మారింది. విజయవాడలో కూడా ట్రాఫిక్ గణనీయంగా పెరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వైపు ప్రయాణించే కార్లు, ఇతర వాహనాలతో పాటు నగరంలో తిరిగే వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది. ఈ క్రమంలో రైల్వే పరిధిలోకి మిగిలిన భూములు ఆక్రమణలకు గురయ్యాయి. సాధారణ వాహనాల రాకపోకల కోసం కేటాయించిన రోడ్లు ఇరుకుగా మారిపోయాయి.విస్తీర్ణం తగ్గడం, వాహనాల సంఖ్య పెరగడంతో బీఆర్‌టిఎస్ కారిడార్‌లో ఉన్న నాలుగు జంక్షన్లలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. సీతన్నపేట గేటు, సత్యనారాయణ పురం, ఫుడ్ జంక్షన్, మధురానగర్ కూడళ్లలో వాహనాలు బారులు తీరుతున్నాయి. అదే సమయంలో రోడ్డు 120 అడుగులకు పైగా వెడల్పు ఉన్నా అందులో వాహనాల వినియోగానికి సగం కూడా అందుబాటులో లేదు. మిగిలిన దానిని బీఆర్‌టిఎస్ కారిడార్‌గా ఉంచేశారు. గత ఐదేళ్లలో వృధాగా ఉన్న ఈ రోడ్డులో ఫుడ్ కోర్టుల నిర్వహణ వ్యాపారం నేతలకు లాభసాటిగా మారిందిట్రాఫిక్ గణనీయంగా పెరిగినా అందుబాటులో ఉన్న రోడ్డును వినియోగించుకోడానికి మాత్రం అధికారులు చొరవ చూపడం లేదు. దీంతో బీఆర్‌టిఎస్ రోడ్డులో ప్రత్యేక కారిడార్ బిచ్చగాళ్లకు ఆవాసంగా, అక్రమ వ్యాపారాలకు కేంద్రంగా మారింది. రెండ్రోజుల క్రితం బీఆర్‌టిఎస్ కారిడార్‌లోకి ఓ వాహనం దూసుకెళ్లడంతో రోడ్డుపై నిద్రిస్తున్న నలుగురు యాచకులు తీవ్రంగా గాయపడ్డారు.ప్రాజెక్టును ప్రతిపాదించిన సమయంలో దాని కార్యకలాపాల కోసం ప్రభుత్వం ఎస్పీవి ఏర్పాటు చేసింది. విజయవాడ పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్, ఇతర అధికారులు సభ్యులుగా.. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో దానిని ఏర్పాటు చేశారు. 2010 నాటికి రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారిపోవడంతో బీఆర్‌టీఎస్ క్రమంగా మరుగున పడిపోయింది. విజయవాడ నగర పరిస్థితులు, దానికి ఉన్న భౌగోళిక పరిమితులు, ట్రాఫిక్, రోడ్ల విస్తీర్ణం వంటి వాటిని అంచనా వేయకుండానే ఈ ప్రాజెక్టును చేపట్టారుజవహర్ లాల్ నెహ్రూ పట్టణ పునర్నిర్మాణ పథకంలో భాగంగా విజయవాడకు నిధులు వస్తాయంటూ అప్పటి ప్రజా ప్రతినిధులు హోరెత్తించారు. హైదరాబాద్ స్థాయికి విజయవాడ అభివృద్ధి చెందుతుందని ప్రచారం చేశారు. ఈ ప్రాజెక్టులపై వచ్చిన విమర్శలు, అభ్యంతరాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఖాతరు చేయలేదుప్రాజెక్ట్ మొదటి దశలో 15.5 కి.మీ. దూరాన్ని కవర్ చేసేలా డిజైన్ చేశారు. ఊ రాజు రోడ్డును మధురానగర్ లను కలిపేలా న ఃఖీ్రూ కారిడార్ రూపొందించారు. పాత సత్యనారాయణపురం రైల్వే ట్రాక్‌ను ఇప్పుడు ఃఖీ్రూ రోడ్డుగా మార్చారు. మొదటి దశ గ్రీన్ కారిడార్‌లో 31 బస్ స్టాప్‌లను ఏర్పాటు చేయాలని భావించారు. ఇవి ఒక్కొక్కటి 500 మీటర్ల దూరంలో ఉంటాయి. నగరంలోని 17 ట్రాఫిక్ జంక్షన్‌ల మీదుగా ఈ కారిడార్ సాగుతుంది. ప్రాజెక్టును పట్టాలెక్కించినపుడు విజయవాడలో ఆ బస్సులు ప్రయాణించడానికి కీలకమైన సిగ్నలింగ్ వ్యవస్థ లేదు. మొత్తం 15.5 కి.మీ గ్రీన్ కారిడార్‌లో, 11 కి.మీ.ల విస్తీర్ణంలో మాత్రమే బస్సులు వెళ్లడానికి మార్కింగ్ చేయగలిగారు. మిగిలిన మార్గంలో సాధారణ ట్రాఫిక్‌తో కలిసి అవి సాగాల్సి ఉంది.మెట్రో ప్రాజెక్టుకు ప్రత్యామ్నయంగా దీనిని తెరపైకి తెచ్చారు. ఇండోర్, పూణే, అహ్మదాబాద్ తర్వాత విజయవాడలోనే బీఆర్‌టిఎస్ వస్తోందని ప్రచారం చేశారు.2014లో రాష్ట్ర విభజన తర్వాత ఈ ప్రాజెక్టు గురించి పూర్తిగా మర్చిపోయారు. విభజన చట్టంలో విజయవాడకు మెట్రోహామీ రావడంతో బీఆర్‌టిఎస్ కథ పూర్తిగా మరుగున పడిపోయింది. అక్కడో రోడ్డు ఖాళీగా పడి ఉందనే సంగతి కూడా మర్చిపోయారు. దానిని ప్రజలకు వినియోగంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం దసరా, భవానీ దీక్షల వంటి ఉత్సవాల సమయంలో వాహనాల పార్కింగ్‌కు ఆ రోడ్డును వాడుతున్నారు.

==================

# చంద్రబాబు ఇలా... జగన్ అలా

తిరుపతి, మార్చి 8, ఏపీ సీఎం చంద్రబాబుపై అనేక రకాల విమర్శలు ఉండేవి. ఆయన కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వరని? బంధుత్వాలను పక్కన పెడతారని.. అలా చేస్తే మరో రాజకీయ కేంద్రంగా మారుతారని భావిస్తారని.. ఇలా ఎన్నెన్నో ప్రచారాలు ఉండేవి. నందమూరి కుటుంబాన్ని తొక్కేసి ఎదిగారని కూడా ఆరోపణలు ఉండేవి. అయితే క్రమేపీ ఆరోపణలన్నీ కరిగిపోతున్నాయి. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. తాజాగా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావును ఆత్మీయ ఆలింగనం చేసుకుని దగ్గర చేర్చుకున్నారు చంద్రబాబు. తెలుగు నాట ఈ ఇద్దరు తోడల్లుళ్ల మధ్య జరిగిన పొలిటికల్ ఫైట్ అందరికీ తెలిసిన విషయమే. చంద్రబాబును విభేదించే దగ్గుబాటి తనకు తానుగా దగ్గరయ్యారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.టిడిపిసంక్షోభ సమయంలో చంద్రబాబుతో పాటు దగ్గుబాటి కలిసి ఉండేవారు. చంద్రబాబు సీఎంగా, వెంకటేశ్వరరావు మంత్రిగా ఉండేవారు. కార్యక్రమంలో వారిద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన వెంకటేశ్వరరావు చంద్రబాబు అంటేనే మండిపడే వారని అందరికీ తెలిసిన విషయమే. అటువంటి వెంకటేశ్వరరావు అదే చంద్రబాబును ఆశ్రయించారు. తమ మధ్య గ్యాప్ ఉండేదని చెప్పుకున్నారు. కానీ కుటుంబం అంటే కలిసిపోవాలి కదా అని అర్థం వచ్చేలా మాట్లాడారు. అటు దగ్గుబాటి పురందేశ్వరి సైతం తన చెల్లెలి భర్త విషయంలో గౌరవంగానే ఉంటున్నారు.

ఆది నుంచి నందమూరి కుటుంబం చంద్రబాబు పట్ల గౌరవభావంతోనే ఉంది. టిడిపిలో సంక్షోభ సమయంలో చంద్రబాబు చేసిన పనికి వెన్నుపోటు అన్నారు. కానీ ఉమ్మడి ఏపీ ప్రజలు ఆశీర్వదించారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు సైతం నమ్మకం పెట్టుకున్నారు. అదే సమయంలో నందమూరి కుటుంబానికి చెందిన హరికృష్ణ బతికున్నంత వరకు బావ చంద్రబాబు తోనే కొనసాగారు. మధ్యలో విభేదించి వెళ్లిపోయిన హరికృష్ణ ను చేరదీసి రాజ్యసభ పదవి ఇచ్చారు. బాలకృష్ణ ద్వారా నందమూరి కుటుంబాన్ని ఐక్యం చేసి తన వైపు తిప్పుకోగలిగారు. దశాబ్దాలుగా వైరంతో ఉన్న తోడల్లుడు దగ్గుబాటి కుటుంబాన్ని సైతం చేరదీయగలిగారు.అయితే చంద్రబాబు సరే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఆ విధంగా చేరదీయగలరా? అనే ప్రశ్న వినిపిస్తోంది. జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా విభేదించారు సోదరి షర్మిల. ముందుగా వ్యక్తిగతంగా సోదరుడికి దూరమయ్యారు. తరువాత రాజకీయంగా రూటు మార్చారు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా దెబ్బతీశారు. మరోవైపు బాబాయ్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి కూడా జగన్మోహన్ రెడ్డిని విభేదిస్తున్నారు. తన తండ్రి హత్య విషయంలో నేరుగా జగన్మోహన్ రెడ్డిని నిందిస్తున్నారు. మరోవైపు జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ.. కుమారుడు కంటే కుమార్తెకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు చంద్రబాబు మాదిరిగా ఇంట గెలిచే ఛాన్స్ జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదు. దానికి మరికొంత సమయం పట్టే పరిస్థితి ఉంది.

షర్మిల ట్రాప్ లో విజయమ్మ

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వివాదం పెను ప్రకంపనలకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో కుమార్తె షర్మిల వైపు విజయమ్మ నిలిచారు. ఇటీవల సరస్వతి పవర్ వాటాల విషయంలో స్పష్టత ఇచ్చారు. జరిగిన విషయాన్ని మీడియాకు వెల్లడించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు జగన్మోహన్ రెడ్డి. తన తల్లి, సోదరి షర్మిల తో ఆస్తుల వివాదంపై అనేక విషయాలను బయటపెట్టారు. ఇంతటి వివాదానికి కారణం షర్మిల అని వ్యాఖ్యానించారు. షర్మిల అత్యాశతోనే సమస్యలు వస్తున్నాయని వివరించారు. కోర్టు కేసుల దృష్ట్యా వాటాలు అమ్మ పేరిట ఉంచితే.. గిఫ్ట్ డీడ్ లను అడ్డుపెట్టుకొని షర్మిల కాజేయాలని చూస్తోందని జగన్ ఆరోపించారు. అందుకే షర్మిలపై ఒకప్పటి ప్రేమ, ఆప్యాయత ఇప్పుడు లేవని చెప్పుకొచ్చారు జగన్.

కొద్దిరోజులుగా సరస్వతీ పవర్ వాటాల బదలాయింపు వ్యవహారంలో వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ ఎన్సిఎల్టిలో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. వాటాల విషయంలో తల్లి విజయమ్మను ముందు ఉంచి షర్మిల వెనుక వ్యవహారం మొత్తం నడిపిస్తోందని చెప్పుకొచ్చారు. షర్మిల తన పంతం నెగ్గించుకోవడానికి అక్రమ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. వాటాల వివాదంలో తల్లి విజయమ్మ ఆవేదనను అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు. తన తల్లి పై గౌరవం ఉందని.. కానీ ఆమె వెనుక ఉండి చెల్లి చేయిస్తున్న అక్రమాలు అడ్డుకోవడానికి పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు.షర్మిల తీరు తో తనకు చాలా నష్టం జరిగిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యక్తిగత రాజకీయ, విభేదాలతో తల్లిని అడ్డం పెట్టుకుని వాటాలను బదలాయించడం వల్ల తనకు నష్టం వాటిల్లిందని జగన్ వివరించారు. హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉందని.. చేయి దాటకుండా ఉండేందుకు తనతో పాటు భారతి అమ్మ విజయమ్మ ద్వారా ప్రయత్నాలు చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. కానీ అవేవీ ఫలించలేదని చెప్పుకొచ్చారు. అందుకే కోర్టుకు ఆశ్రయించవలసి వచ్చిందని చెప్పారు. షర్మిల ఏ కంపెనీలోనూ పెట్టుబడి పెట్టలేదని, నిర్వహణలో భాగస్వామ్యం కాలేదని వివరించారు.తన తల్లి విజయమ్మను షర్మిల బలి పశువు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు జగన్మోహన్ రెడ్డి. మా వాటాలను అక్రమంగా లాక్కోవడానికి షర్మిల ప్రయత్నిస్తున్నారని అఫిడవిట్ లో పేర్కొన్నారు. కంపెనీ చట్టంలోని సెక్షన్ 59 కింద రిజిస్టర్లో పేర్లను మార్చినప్పుడు.. సరైన కారణం ఉంటే జోక్యం చేసుకునే పరిధి ట్రిబ్యునల్ కు ఉంటుందని ఆ పిటిషన్ లో స్పష్టం చేశారు.ఒక పథకం ప్రకారం తన తల్లి విజయమ్మను షర్మిల తెరపైకి తెచ్చారని జగన్మోహన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. గిఫ్ట్ డీడ్ ప్రక్రియ పూర్తి కాలేదని? వాటాల సర్టిఫికెట్లను తల్లి విజయమ్మకు అందజేయలేదని చెప్పారు. చెల్లితో ఉన్న వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో ఈ పిటిషన్ వేశామనడం అవాస్తవమని జగన్ పేర్కొన్నారు. కేవలం న్యాయబద్ధంగా తమ ఆస్తులను కాపాడుకునేందుకే ఈ పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి. మొత్తానికైతే తన తల్లి ద్వారా షర్మిల బ్లాక్మెయిల్ చేస్తున్నారని అర్థం వచ్చేలా మాట్లాడుతున్నారు జగన్. మరి వారి వివాదం ఎంత దూరం వెళుతుందో చూడాలి

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తొలి సీఎం కేసీఆర్

హైదరాబాద్

దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు సముచిత స్థానం కల్పించి గత ఎన్నికల్లో 33% రిజర్వేషన్లు ఇచ్చిన నాయకుడు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గంలోని మహిళా కార్పొరేటర్లతో కలిసి కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని అదేవిధంగా మహిళలకు రావలసిన హక్కులను కాపాడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల హామీలలో మహిళలకు స్కూటీలను తులం బంగారంతో పాటుగా రెండువేల ఐదువందల రూపాయల పెన్షన్లు ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారి హక్కులను కాపాడాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

చేవెళ్ల

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజవర్గం శంకర్ పల్లి మండల పరిధిలోని టంగటూరు గ్రామంలో కరెంట్ షాక్ తో బద్దం శంబారెడ్డి మృతి చెందాడు. ఇది హత్య చేసి ఉంటారా లేక కరెంట్ షాక్ తో మృతి చెందాడని పలు విమర్శలు వినిపిస్తున్నాయి.కుటుంబ సభ్యులకు ఇన్ఫర్మేషన్ లేకుండానే స్థానిక చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టుగా కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆ పిల్లాడికి లోకేష్ సాయం

విజయవాడ, మార్చి 8

బాల్యం అనేది ఒక వరం లాంటిది. బుడి బుడి అడుగులు వేసుకుంటూ, కల్ల-కపటం తెలియని చిన్నారులు సందడి చేస్తుంటారు. మనకు ఎన్ని టెన్షన్లు ఉన్నా, ఎంత ఒత్తిడిలో ఉన్నా, చిన్నారుల పనులు చూస్తే వెంటనే నవ్వు వస్తుంది. ఆ ఒత్తిడిని మరచిపోతుంటాం. అందుకే ప్రతి ఒక్కరూ తమ బాల్యాన్ని గుర్తుచేసుకుని, చిన్నప్పుడు బాగుండేదని అనుకుంటుంటారు. అయితే, ఇటీవల దీనావస్థలో ఉన్న ఒక చిన్న పిల్లాడిని చూసి ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ చలించిపోయారు. ఆ పిల్లాడికి తప్పకుండా సహాయం చేసేందుకు హామీ ఇచ్చారు. కానీ ఇదంతా మోసమని, ఆ పిల్లాడి చేత స్కామ్ చేయిస్తున్నారనే అరోపణలు వస్తున్నాయి.వివరాల్లోకి వెళ్తే.. విశాఖపట్నంలోని ఓ ప్రాంతంలో ఒక పిల్లాడు.. ఒళ్లంతా సిల్వర్ రంగు పూసి.. జాతిపిత గాంధీ వేషంలో రోడ్డుపై యాచిస్తూ కూర్చొని ఉన్నాడు. పాపం.. పిల్లాడి పరిస్థితి చూసి ఒక యూట్యూబర్ అతని వద్దకు వెళ్లి అతని సమస్యలు తెలుసుకున్నాడు. ఆ పిల్లాడు తన తల్లిదండ్రుల అనారోగ్యం గురించి చెబుతుండగా వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టాడు. ఆ తరువాత మంత్రి నారా లోకేష్ కి ట్విట్టర్ ఎక్స్‌లో ట్యాగ్ చేసి.. పిల్లాడికి ఏదైనా సాయం చేయండని కోరాడు.దీంతో మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందిస్తూ ఓ పోస్ట్ చేశారు. '' ఆడుతూ పాడుతూ, పెరగాల్సిన వయసులో కుటుంబ భారాన్ని భుజాన వేసుకున్న ఈ బాలుడి మాటలు వింటుంటే నా హృదయం చలించిపోయింది. తల్లిదండ్రులకు అండగా ఉండటం కోసం ఆ బాలుడు పడుతున్న కష్టం నన్ను కలచివేసింది. వెంటనే బాలుడు వివరాలు సేకరించి ఆ కుటుంబానికి ఒక అన్నగా అండగా ఉంటానని మాట ఇస్తున్నాను.” అని ట్వీట్ లో రాశారు.కానీ నవీన్ రామ్‌సింగ్ అనే ఛానెల్ నడుపుతున్న మరో యూట్యూబర్ షాకింగ్ విషయాలు వెల్లడించాడు. ఈ పిల్లాడి గురించి, అతని కుటుంబం గురించి తనకు తెలుసునని.. ఇదంతా ఫ్రాడ్ అని.. ఆ పిల్లాడి తల్లిదండ్రులు అతని చేత ఇలా భిక్షాటన చేయిస్తూ.. చాలా మంది ప్రముఖుల వద్ద డబ్బులు తీసుకుంటున్నారని చెప్పాడు. వారు చేసే మోసాలు నిరూపించేందుకు తన వద్ద ఆధారాలు ఉన్నాయంటూ ఒక వీడియోలో తెలిపాడు.పది నెలల క్రితం వైజాగ్ ఆర్ కె బీచ్ లో ఆ పిల్లాడు తనకు కనిపించాడని.. అతని తల్లికి క్యాన్సర్ అని, బ్రెయిన్ ట్యూమర్ అని చెబితే తాను చలించిపోయి.. పిల్లాడి ఇంటికి వెళ్లి.. అతని తల్లిని కిమ్స్ ఆస్పత్రికి తీసుకువెళ్లి పరీక్షలు చేస్తే.. ఆమెకు ఏ ఆరోగ్య సమస్యలు లేవని డాక్టర్లు మండిపడ్డారు. ఇది విని తాను షాక్ కు గురయ్యానని ఆ యూట్యూబర్ తెలిపాడు.ఈ పిల్లాడి కుటుంబం గాజువాక ఎమ్మెల్యేని కూడా మోసం చేయడానికి ప్రయత్నించారు. ఆ పిల్లాడు తన తండ్రి వికలాంగుడని, తల్లికి క్యాన్సర్ అని చెబుతూ తమకు సాయం చేయాలని కోరాడు. దీంతో గాజువాక ఎమ్మెల్యే స్పందిస్తూ.. ముఖ్యమంత్రి గారితో చెప్పి ఆర్థిక సాయం అందించేందకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే విజయనగరంలో చరణ్ అనే సామాజిక కార్యకర్త వద్ద మోసం చేసి డబ్బులు తీసుకున్నారు. ఇలాగే యూట్యూబర్ హర్షసాయిని కూడా మోసం చేశారు. నేను కూడా వారికి ఆర్థిక సమస్యలు తీరిస్తే.. పిల్లాడిని స్కూల్ పంపిస్తారని భావించి ఫైనాన్స్ ఇబ్బందుల్లో ఉన్న పిల్లాడి తండ్రి ఆటోని విడిపించేందుకు రూ.50,000 ఇచ్చాను. కానీ ఆ డబ్బులు తీసుకొని ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయారు. మళ్లీ ఆ పిల్లాడి చేత తల్లిదండ్రులు ఇలా అబద్ధాలు చెబుతూ రోడ్డుపై యాచకుడిగా చేశారు. ఆ పిల్లాడి తల్లికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని నా దెగ్గర మెడికల్ రిపోర్ట్స్ ఉన్నాయి. అవి తదుపరి వీడియోలు బహిర్గతం చేస్తాను.

# 27 రూపాయిలు ఎక్కువకు అమ్మినందుకు 27 లక్షల 27 వేల రూపాయలు జరిమానా

రాజమండ్రి, మార్చి 8, ( ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరిస్తుంటారు అధికారులు. ఈ క్రమంలో అధిక ధరలకు వాటర్ బాటిల్స్ విక్రయించిన హోటల్ యాజమాన్యానికి ఏకంగా రూ.27 లక్షల జరిమానా విధించారు. నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు ఉత్పత్తులు విక్రయించడం నేరమేనని, వినియోగదారులు తమ హక్కులు తెలుసుకుని న్యాయం కోసం ప్రశ్నించాలని అధికారులు సూచించారు.కుసుమ కళ్యాణ్ అనే వ్యక్తి హైదరాబాద్ ట్యూలిప్స్ గ్రాండ్ హోటల్ లో ఇటీవల 3 వాటర్ బాటిల్స్ కొన్నారు. వాస్తవానికి ఒక్కో లీటర్ వాటర్ బాటిల్ ధర రూ.20 కాగా, మూడు వాటర్ బాటిల్స్ ధర రూ.60 అవుతుంది. కానీ హోటల్ సిబ్బంది కస్టమర్ నుంచి అధికంగా వసూలు చేశారు. ఎమ్మార్పీ కంటే 27 రూపాయలు అదనంగా వసూలు చేశారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు వాటర్ బాటిల్స్ విక్రయించడంపై కస్టమర కుసుమ కళ్యాణ్ కాకినాడలో వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశాడు. హోటల్ హైదరాబాదులో ఉన్న వినియోగదారుడు తన ప్రాంతం కాకినాడ కనుక, ఎక్కడైనా కేసులు వేయవచ్చు అని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ సభ్యురాలు సుశి తెలిపారు. ఒక్కో వాటర్ బాటిల్ నిర్ణీత రుసుము రూ.20 కాగా, కస్టమర్ నుంచి 29 రూపాయలు .. మొత్తం మూడు బాటిల్స్ కు రూ.87 తీసుకున్నారు హోటల్ సిబ్బంది. రూ.27 అదనగా తీసుకున్నారని.. ఇది అన్యాయమని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ లోని హోటల్ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదని అధికారిణి సుశి తెలిపారు. దాంతో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు చేస్తున్న హోటల్ మేనేజ్ మెంట్‌కు రూ.27 లక్షల 27 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. 25 లక్షలు తెలంగాణ సీఎం సహాయ నిధికి, వినియోగదారుడికి 25000, హోటల్ యజమాన్యం కోర్టుకి 2000 చెల్లించాలని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ అధ్యక్షులు రఘుపతి, మెంబర్ సుశి ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగినా వినియోగదారుడు కాకినాడకు చెందిన వ్యక్తి కనుక ఇక్కడ ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ లో అయినా ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుంది. ప్రశ్నించేతత్వం లేకపోతే నష్టం జరుగుతుంది. ఇలాంటి జడ్జిమెంట్ ద్వారా ఎమ్మార్పీ ధరలకు విక్రయాలు జరిగే అవకాశం ఉంటుంది. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఏది విక్రయించినా నేరమే అవుతుంది. అందుకే మేం నోటీసులు జారీ చేశాం. మీడియా ద్వారా విషయం చెబితే అందరికీ తమకు జరుగుతున్న అన్యాయం గురించి అవగాహనా వస్తుంది. వేగంగా మూడు నెలల్లో వినియోగదారుల సమస్య పరిష్కరించాలని కన్జ్యూమర్ ఫోరమ్ యాక్ట్ లో ఉంటుంది. మేం జడ్జిలం కాదు. కానీ మాకు ఉన్న అధికారంతో వినియోగదారుల సమస్యను పరిష్కరిస్తాం.' అని ఫోరమ్ అధికారిణి సుశి తెలిపారు.కుసుమ కళ్యాణ్ అనే సాఫ్ట్ వేర్ ఇంజినీర్ హైదరాబాద్ లో హోటల్ ట్యులిప్ గ్రాండ్ లో ఫ్రెండ్స్ తో కలిసి భోజనం చేశాడు. అధిక ధరలకు విక్రయంచడాన్ని ప్రశ్నిస్తే యాజమాన్యం పట్టించుకోలేదని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ అధ్యక్షులు రఘుపతి తెలిపారు. గతంలో పలు రాష్ట్రాల్లోనూ ఇలాంటి కేసులు నమోదయ్యాయని, ఒక్క రూపాయి కంటే అధికంగా వసూలు చేసినా.. ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవన్నారు.

# గాల్లో ఎమ్మెల్సీలు...

గుంటూరు, మార్చి 8, ఏపీలోచాలామంది ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పనిలో పనిగా తమ పదవులకు సైతం రిజైన్ చేశారు. నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు అవి ఆమోదానికి నోచుకోలేదు. తమ వ్యక్తిగత ఇబ్బందులతో రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. శాసనమండలి చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కానీ ఇంతవరకు అవి ఆమోదానికి నోచుకోలేదు. అలాగని ఎమ్మెల్సీలు శాసనమండలికి హాజరు కావడం లేదు. అసలు ఎందుకు ఆమోదించడం లేదు అన్నది తెలియడం లేదు. వారు నిజంగా రాజీనామాను కోరుకోవడం లేదా? లేకుంటే ఇంకో కారణం ఉందా? న్యాయపరంగా పోరాటం చేయడం లేదు ఎందుకు? ఒత్తిడి చేయడం లేదు ఎందుకు? అన్నది ఇప్పుడు ప్రశ్న.ఆగస్టులో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాచేశారు పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి. అయినా సరే చైర్మన్ మోసేన్ రాజు రాజీనామాను ఆమోదించలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ వచ్చారు. చివరకు వ్యక్తిగతంగా చైర్మన్ ను కలిసి స్వచ్ఛందంగా రాజీనామా చేసామని.. తమపై ఎలాంటి ఒత్తిడి లేదని పేర్కొన్నారు. అయినా సరే ఆమోదించలేదు. ఆరు నెలలు పూర్తయిన ఇంతవరకు దానికి అతీగతీ లేదు. అసలు మండలి చైర్మన్ కు రాజీనామాలను ఆమోదించే ఉద్దేశం ఉందా అనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే రాజీనామా చేసిన వారు సైతం ఇంతవరకు ఏ పార్టీలో చేరలేదు. రాజీనామా ఆమోదించిన తరువాత కూటమి పార్టీల్లో చేరేందుకు ఎమ్మెల్సీలు సిద్ధంగా ఉన్నారు. దీంతో నెలల తరబడి ఈ అంశం పెండింగ్ లో ఉండిపోయింది.వాస్తవానికి ఎమ్మెల్సీల రాజీనామా తర్వాత వారు వచ్చిన పార్టీలో చేరాలన్నది వ్యూహం. అయితే మండలి చైర్మన్ గా ఉన్న మోసేన్ రాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేత. శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటికి ఆ పార్టీకి 38 మంది ఎమ్మెల్సీలు ఉండేవారు. అయితే క్రమేపి వారి సంఖ్య తగ్గుతూ వస్తోంది. మరో రెండేళ్లు ఇలానే కొనసాగితే టిడిపికి బలం పెరుగుతుంది. అదే సమయంలో మండలి చైర్మన్ పదవీకాలం కూడా ముగుస్తుంది. అయితే ఇప్పుడు కానీ ఎమ్మెల్సీల బలం తగ్గితే తనకు ఇబ్బందులు వస్తాయని చైర్మన్ మోసేన్ రాజు కు తెలుసు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించడం లేదని తెలుస్తోంది.అయితే ఈ ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక వ్యూహం ప్రకారం వెళ్తోంది. జగన్మోహన్ రెడ్డి తనను చైర్మన్ రాజు కృతజ్ఞతా భావంతో ఉన్నారు. మరోవైపు మండలి లో అర్థవంతమైన చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన వాయిస్ను గట్టిగానే వినిపిస్తోంది. చైర్మన్ స్థానంలో ఉన్న వ్యక్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీలకు అవకాశం ఇస్తున్నారు. మాట్లాడడానికి మైక్ ఇస్తుండడంతో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయి. చాలామంది వైసిపి ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేలా మాట్లాడుతున్నారు. మొత్తానికి అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదానికి నోచుకోకపోవడం విశేషం.

# దక్షిణాదికి అన్యాయంపై స్టాలిన్ ఉద్యమం

## కేసీఆర్, రేవంత్, చంద్రబాబు, జగన్‌లకు ఆహ్వానం

హైదరాబాద్, మార్చి 8,

దక్షిణాదికి జరుగుతున్న అన్యాయంపై చర్చించుకుని పోరుబాటను డిసైడ్ చేసేందుకు కలసి రావాలని దక్షిణాది నేతలకు స్టాలిన్ లేఖ రాశారు.తమిళనాడులో హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని ఓ రేంజ్ లో నడుపుతున్న స్టాలిన్ తాజాగా దక్షిణాదికి జరుగుతున్న అన్యాయంపైనా అందర్నీ ఏకతాటిపైకి తేవాలని నిర్ణయంచుకున్నారు. ఈ మేరకు దక్షిణాదిలోని కీలక నేతలందరికీ సమావేశం అవుదామని ఆహ్వానం పంపారు. ఈ నెల 22వ తేదీన చెన్నైలో సమావేశం అవుదామని పిలుపునిచ్చారు. కర్ణాటక, కేరళతో పాటు ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నేతలకూ ఈ ఆహ్వానాన్ని పంపారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనలో జనాభా ప్రాతిపదికన దక్షిణాదికి అన్యాయం జరుగుతుందన్న వాదనను చాలా మంది వినిపిస్తున్నారు. అయితే ఇంకా డీలిమిటేషన్ విధి విదానాలు ఖరారు కాలేదు. కానీ జనాభాను సమర్థంగా నియంత్రించినందున దక్షిణాదికి ఇన్సెంటివ్స్ ఇవ్వాల్సింది పోయి పనిష్మెంట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అందుకే పోరాడాలని స్టాలిన్ నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఈ అంశంపై గతంలో చాలా స్పందించారు. హాట్ డిబేట్ గా పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతూనే ఉంది. అదే సమయంలో నిధుల పరంగా కూడా అన్యాయం జరుగుతోందన్న వాదనలు ఉన్నాయి. ఈ కారణంగా సమావేశం అవుదామని.. పోరాట పంధాను ఖరారు చేసుకుందామని స్టాలిన్ పిలుపునిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సీఎంలు, ప్రతిపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానాలు పంపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లకు.. చంద్రబాబు, జగన్‌లకు ఆహ్వానాలు పంపారు. బీఆర్ఎస్ పార్టీ కూడా స్టాలిన్ విధానాలను సమర్థిస్తోంది. దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని వాదిస్తున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ స్టాలిన్ భేటీకి హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే స్టాలిన్ సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఆహ్వానించారు. ఇండియా కూటమిలో స్టాలిన్ కూలక వ్యక్తి. దక్షిణాదికి అన్యాయం విషయంలో రేవంత్ కూడా మాట్లాడుతున్నారు. అందుకే రేవంత్ హాజరవడం ఖాయమే అనుకోవచ్చు. మరి రేవంత్ హాజరయితే కేసీఆర్ హాజరు కావడం అసాధ్యం. కేటీఆర్ కూడా హాజరు కాకపోవచ్చని అంటున్నారు. దక్షిణాదికి అన్యాయం నిజమేనని అయినా రేవంత్ తో కలిసి వేదిక పంచుకోవడం ఇష్టం లేదు కాబట్టి కేసీఆర్ హాజరు కాకపోవచ్చని భావిస్తున్నారు. ఏపీలో చంద్రబాబునాయుడుకు స్టాలిన్ లేఖ రాశారు. చంద్రబాబు ఎన్డీఏలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రతిపాదనలు వచ్చినప్పుడు దక్షిణాదికి అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తీసుకుంటానని చెబుతున్నారు. ఈ కారణంగా ఆయన ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం లేదు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఈ అంశంపై ఎలాంటి అభిప్రాయాలు ఉన్నాయో తెలియదు. అయితే ఆయన స్టాలిన్ తో సమావేశానికి హాజరైతే కాంగ్రెస్ కు దగ్గరయ్యారని అంటారు. అందుకే ఆయన కూడా సమావేశానికి హాజరు కాకపోవచ్చని అంటున్నారు. అయితే జగన్ డిల్లీలో ధర్నా చేసినప్పుడు ఇండియా కూటమి పార్టీలు మద్దతు తెలిపాయి కాబట్టి ఇప్పుడు ఆయన ఈ సమావేశానికి హాజరు కావొచ్చని భావిస్తున్నారు.

# మండుతున్న ఎండలు

హైదరాబాద్, మార్చి 8,

ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతుండగా.. కొన్ని ప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఉదయం నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రతీ రోజు ఉష్ణోగ్రతలు పెరిగిపోతూనే ఉన్నాయి. ఈ క్రమంలో వాతావారణ శాఖ కీలక ప్రకటన చేసింది. 36 నుంచి 40 డిగ్రీల మధ్య పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. అయితే.. ఆంధ్రప్రదేశ్ లో రాబోయే 3 రోజులు వాతావరణ పరిస్థితులు ఎలా ఉండనున్నాయో ఒకసారి చూదండి..

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మంథని ప్రతినిధి, మంథని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శివ, మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మహిళలల అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని వాటిని ఉపయోగించుకొని మహిళలు మరింత ముందుకు సాగాలని వారన్నారు. మహిళలను కోటీశ్వరాలను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని వారు కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,గృహ జ్యోతి, ఇందిరా మహిళా శక్తి ద్వారా అనేక పథకాలను ప్రవేశపెడుతూ మహిళల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని వారు అన్నారు. మహిళలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సబ్సిడీ లోన్ల ద్వారా చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించుకుని మరింత ముందుకు వెళ్లాలని తద్వారా పదిమందికి ఉపాధి కల్పిస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు జీవితాంతం గుర్తుపెట్టుకోవలసిన వ్యక్తి చంద్రబాబు.. ఈరోజు రాష్ట్రంలో పండగ వాతావరణం ఏర్పడింది మంత్రి అచ్చంనాయుడు.

అమలాపురం

కోనసీమ జిల్లా అమలాపురంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చంనాయుడు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ మహిళలకు డ్వాక్రా ప్రవేశపెట్టిన్నప్పుడు అందరూ విమర్శించారు. మహిళలకు డ్వాక్రా ఇవ్వడం వల్ల మహిళల్లో చైతన్యం తీసుకువచ్చిన వ్యక్తి చంద్రబాబు. దేశంలో ఈ ప్రాంతకిని ఒక ప్రత్యేకత ఉంది అంటే ఒక మహిళ అయిన డొక్కా సీతమ్మ వల్ల ఏర్పడింది. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఏదిగేవిధంగా కుటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. మహిళా దినోత్సవం సందర్భంగా 12 లక్షల మంది మహిళలకు 4 వేల కోట్ల రూపాయలు వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం పంపిణి చేస్తున్నాం. యువనాయికుడు లోకేష్ నాయకత్వంలో వాట్సప్ గవర్నెన్స్ వచ్చింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాట్సాప్ ద్వారానే ప్రభుత్వ సేవలు వినియోగించుకుంటున్నారు. ఈరోజు ప్రభుత్వం మహిళా దినోత్సవాలు నిర్వహించడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణం ఏర్పడిందని అన్నారు.

# గాళ్స్ హాస్టల్ లో స్పై కెమెరాలు

హైదరాబాద్, మార్చి 8, (

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్-కిష్టారెడ్డిపేట మైత్రి విల్లాస్‌లోని లక్ష్మీ గర్ల్స్ హాస్టల్‌లో స్పై కెమెరా ఎగరడం ఇప్పుడు సంచనంగా మారింది. కిష్టారెడ్డి పేటలో మైత్రి విల్లాస్‌లో బండారు మహేశ్వర్ అనే వ్యక్తి లక్ష్మి గర్ల్స్ హాస్టల్ నడుపుతున్నాడు. సమీపంలోని ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థినులు ఈ హాస్టల్‌లో నివసిస్తూ చదువుకుంటున్నారు. అయితే శుక్రవారం హాస్టల్‌లో ఓ గదిలో అనుమానాస్పద వస్తువు గుర్తించడం కలకలం రేపింది. అదనపు ఛార్జర్‌లా ఓ వస్తువు కనిపించడంతో విద్యార్థినులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.హాస్టల్‌లో ఉండే విద్యార్థినిలు స్పై కెమెరాను గుర్తించి అమీన్ పూర్ పోలీసులకు కంప్లైంట్ చేసారు. సమాచారం తెలుసుకున్న అమీన్ పూర్ పోలీసులు హాస్టల్‌కు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. హాస్టల్ నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారు. స్పై కెమెరాలోని పలు చిప్స్‌ను పోలీసులు పరిశీలించారు.విచారణలో కీలక విషయాలు బయటకు వచ్చాయి. ఇంట్లో భార్య, తల్లి గొడవ పడుతున్నారని మహేశ్వరరావు అనే వ్యక్తి మొదట ఇంట్లో స్పై కెమెరా పెట్టాడు. ఆ తర్వాత ఎవరు ఏం చేస్తున్నారో తెలుసుకోవడానికి ఓ కెమెరాను కొన్నాడు. దీని కోసం హాస్టల్ కిచెన్‌లో సీక్రెట్ కెమెరా పెట్టాడు. అక్కడితో ఆగకుండా ఎవరికి తెలియకుండా అమ్మాయిల రూమ్‌లో కెమెరా పెట్టాడు మహేశ్వరరావు. కాగా.. ఓ యువతి కెమెరా చూసి పసిగట్టడంతో ఈ బాగోతం బయటపడింది.ఇదిలా ఉంటే.. హైదరాబాద్ అమీన్‌పూర్‌లోని ఓ గర్ల్స్ హాస్టల్‌లో స్పై కెమెరాల వ్యవహారం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. హాస్టల్‌లోని అమ్మాయిలు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. మైత్రి విల్లాస్ 75 లేడీస్ హాస్టల్ లో స్పై కెమెరాలున్నాయని గుర్తించడంతో.. అందులోని మహిళలు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. మరోవైపు పోలీసులు స్పై కెమెరాల్లోని చిప్‌ను పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకు 3 స్పై కెమెరాలు, చిప్‌ను స్వాధీనం చేసుకున్నారు. అమీన్‌పూర్ స్టేషన్‌లో నిందితుడ్ని విచారణ చేస్తున్నారు. అయితే గతంలో కూడా ఇలాంటి సీక్రెట్ కెమరాలు పెట్టాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అన్ని కోణాల్లో ఎంక్వయిరీ చేపట్టిన పోలీసులు.. నిజా నిజాలు తేల్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# లగచర్ల ఘటనపై కిం కర్తవ్యం

మహబూబ్ నగర్, మార్చి 8,

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. మొదట్లో హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల నుంచి ఆమోదం లభించింది. సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను హైడ్రా పడగొట్టడంతో ప్రజల నుంచి సానుకూలత వ్యక్తం అయింది. కానీ అదే హైడ్రా ఇతర నిర్మాణాల మీద పడినప్పుడు.. ఆక్రమణలను తొలగించినప్పుడు మాత్రం ప్రజలనుంచి తీవ్ర నిరసన వ్యక్తం అయింది. అందువల్లే హైకోర్టు హైడ్రా అధిపతి రంగనాథ్ ను ప్రశ్నించింది. ఇలాంటి చర్యలు ఇంకోసారి తీసుకుంటే బాగుండదని మండిపడింది. అమీన్పూర్ చెరువు, ఇతర ఆక్రమణల విషయంలో హైడ్రా వ్యవహరించిన తీరు హైకోర్టు ఆక్షేపణలకు కారణమైంది. ఇది ఒక రకంగా ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారిందిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల, హకీంపేట ప్రాంతంలో భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించింది. ఏర్పాటు చేయబోయే ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా కొంతమంది ఉద్యమాలు చేశారు. అయితే ఇందులో చాలామంది భారత రాష్ట్ర సమితికి చెందినవారు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. వారే కలెక్టర్ పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నది. అయితే అక్కడ పారిశ్రామిక కారిడార్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అనేక పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి.. ఇక ఆయా ప్రాంతాలలో భూసేకరణ జరుగుతున్నప్పుడు ప్రజలు ఆందోళనలు చేశారు. ఆ సమయంలో పలువురిపై కేసులు నమోదయ్యాయి. హైకోర్టు లగచర్ల ప్రాంతంలో, హకీంపేట ప్రాంతంలో భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేస్తూ తీర్పు ఇవ్వడంతో ప్రభుత్వానికి ఒక్కసారిగా షాక్ తగిలింది. ఈ ప్రాంతాలలో ఏర్పాటు చేయబోయే కంపెనీలకు భూములు ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం రైతులను కోరింది. వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తామని.. కంపెనీలలో ఉద్యోగాలు కూడా కల్పిస్తామని ప్రభుత్వం పేర్కొన్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. అయినప్పటికీ కొంతమంది దీనిని వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో.. హైకోర్టు ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. హైకోర్టు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందని ఆసక్తికరంగా మారింది. గతంలో ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా రైతులు ఆందోళన చేయడంతో.. ప్రభుత్వం పారిశ్రామిక కారిడార్ అనే విధానాన్ని తెరపైకి తెచ్చింది. ఇప్పుడు దీనిని కూడా రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది చూడాల్సి ఉంది.

======================

# వివేకా హత్య కేసులో సాక్షుల మరణాలు మిస్టరీగా మాత్రం మిగిలిపోవు: ఏపీ హోం మంత్రి అనిత

వరుసగా మృతి చెందుతున్న వివేకా హత్య కేసు సాక్షులు

సాక్షుల మరణాలపై కేబినెట్ లో చర్చించామన్న అనిత

రంగన్న పోస్ట్ మార్టం రిపోర్ట్ లో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని వ్యాఖ్య

వైఎస్ వివేకా హత్య కేసులో సాక్షుల వరుస మరణాలు చర్చనీయాంశంగా మారాయి. తాజాగా కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న వివేకా ఇంటి వాచ్ మెన్ రంగన్న మృతి చెందడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ హోం మంత్రి అనిత స్పందిస్తూ... సాక్షుల మరణాలపై కేబినెట్ మీటింగ్ లో చర్చించామని... సమగ్ర దర్యాప్తుకు ఆదేశించామని చెప్పారు. వివేకా హత్య కేసులో ఎవరి మరణాలు అయినా మిస్టరీగా మాత్రం మిగిలిపోవని అన్నారు. తలకిందులుగా తపస్సు చేసినా... తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని చెప్పారు. రంగన్న పోస్ట్ మార్టం తర్వాత అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అన్నారు.

మరోవైపు కేబినెట్ మీటింగ్ లో రంగన్న మృతిపై చర్చ జరిగింది. వివేకా హత్య కేసులో సాక్షులు చనిపోవడంపై మంత్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పరిటాల రవి హత్య కేసులో కూడా సాక్షులు ఇలాగే చనిపోయరని సీఎం చంద్రబాబుకు చెప్పారు. రంగన్న మృతి కూడా అనుమానాస్పదంగా ఉందని తెలిపారు. దీనిపై డీజీపీ హరికుమార్ గుప్తా వివరణ కోరగా... మరణాలు అనుమానాస్పదంగా ఉన్నాయని చెప్పారు. మరణాలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని డీజీపీని కేబినెట్ ఆదేశించింది.

# భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ దే

హైదరాబాద్ అన్ని రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత నానాటికి పెరుగుతుందని భవిష్యత్తు మొత్తం ఏఐదేనని భారత్ లైట్ హౌస్ సీఈవో మోహన్ కుమార్ అన్నారు. ఏఐపై విద్యార్థులు యువతకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా హైటెక్ సిటీ లోని ట్రై డెంట్ హోటల్లో ఏఐ గవర్నెన్స్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని బీసీ దళ్ అధ్యక్షుడు కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరై జెనసిస్ సీఈఓ వినయ్ కుమార్, దీప్తి లతో కలిసి ఆవిష్కరించారు. ఏఐతో ఉద్యోగాలు పోతాయి అన్న ఆందోళన విడి యువత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై నైపుణ్యాలు సాధించాలని అన్నారు.

# పాక్, ఆఫ్గన్ లకు అమెరికా వెళ్లడం కష్టమే

న్యూఢిల్లీ, మార్చి 8, (న అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్దుందుడుకు నిర్ణయాలతో అందరినీ భయపెడుతున్నారు. ఇప్పటికే నెల రోజుల పాలనలో అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో కొన్నింటిని అక్కడి కోర్టులు నిలిపివేశాయి. అయినా ట్రంప్ మాత్రం దూకుడు తగ్గించడం లేదు. తాజాగా ట్రావెల్ బ్యాన్పైదృష్టి పెట్టారు. డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20, 2025న ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, ఆయన వలస విధానాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రంప్ తాజాగా పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చే వ్యక్తులపై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తోంది. ఈ బ్యాన్ వచ్చే వారం (అంటే మార్చి 10–16, 2025 మధ్య) అమలులోకి రావచ్చని సూచనలు ఉన్నాయి. ఈ నిషేధం దేశాల భద్రత, వీసా స్క్రీనింగ్ప్రక్రియలోని లోపాల ఆధారంగా రూపొందించబడుతోంది. జనవరి 20న ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, స్టేట్, జస్టిస్, హోమ్ల్యాండ్ సెక్యూరిటీ మరియు నేషనల్ ఇంటెలిజెన్స్ విభాగాలు మార్చి 12 నాటికి ట్రావెల్ నిషేధం విధించాల్సిన దేశాల జాబితాను సమర్పించాలని ఆదేశించింది. 2017లో ట్రంప్ ఏడు ముస్లిం ఆధిపత్య దేశాలపై విధించిన ట్రావెల్ బ్యాన్ను గుర్తు చేస్తూ, ఈ కొత్త బ్యాన్ కూడా ఇలాంటి ఉద్దేశంతోనే ఉండవచ్చు. ఆ బ్యాన్ను జో బైడెన్(ఏనీ ఃతిటవని)2021లో రద్దు చేశారు, కానీ ట్రంప్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్లో 20 ఏళ్ల యుద్ధంలో అమెరికాకు సహకరించిన లక్షలాది మంది ఆఫ్ఘన్లు రిఫ్యూజీ లేదా స్పెషల్ ఇమ్మిగ్రంట్ వీసాల (ూఎఎ) కింద అమెరికాలో స్థిరపడేందుకు ఎదురుచూస్తున్నారు. ఈ బ్యాన్ వారిని తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు. ఆఫ్ఘనిస్తాన్పూర్తి ట్రావెల్ బ్యాన్ జాబితాలో చేరుతుందని తెలుస్తోంది. సుమారు 2,00,000 మంది ఆఫ్ఘన్లు రిఫ్యూజీ లేదా ూఎఎ దరఖాస్తులతో ఆఫ్ఘనిస్తాన్ మరియు ఇతర 90 దేశాల్లో చిక్కుకున్నారు. వీరిలో 20,000 మంది పాకిస్తాన్(లో ఉన్నారు. పాకిస్తాన్ కూడా ఈ జాబితాలో చేరే అవకాశం ఉంది. ఇది జరిగితే, పాకిస్తానీ పౌరులు అమెరికాకు ప్రయాణించలేరు. ఇందులో విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర వీసాదారులు కూడా ఉంటారు. ఈ బ్యాన్ ఇంకా అధికారికంగా ప్రకటించబడలేదు. కానీ ఇది త్వరలో అమలులోకి వస్తుందని విశ్వసనీయ వనరులు సూచిస్తున్నాయి. ప్రస్తుతానికి భారత్పై ఈ బ్యాన్ ప్రభావం ఉండదు, ఎందుకంటే ఈ చర్చలో భారత్ పేరు ఎక్కడా ప్రస్తావించబడలేదు. అయితే, భారతీయ విద్యార్థులు లేదా ఊ–1ః వీసాదారులు ఈ సమస్యను గమనిస్తున్నారు, ఎందుకంటే ట్రంప్ విధానాలు వలసలపై మొత్తం ప్రభావం చూపవచ్చు. పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్పై అమెరికా ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం బలంగా ఉంది. ఇది భద్రతా కారణాలు మరియు ట్రంప్ యొక్క వలస వ్యతిరేక విధానాల ఆధారంగా జరుగుతుంది. ఇది ఆ దేశాల పౌరులను, ముఖ్యంగా ఆఫ్ఘన్ రిఫ్యూజీలను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు.

==================చీచీ

# అడగడుగునా ఉల్లంఘనలు... టన్నెల్ ప్రమాదంలో అంతులేని ప్రశ్నలు

మహబూబ్ నగర్, మార్చి 8, ఎస్సెల్బీసీ టన్నెల్ ప్రమాదానికి సంబంధించి కారణాలు ఇంకా తెలియలేదు. సంస్థ తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందా అన్న కోణంలో పలువురు నిపుణులు, ప్రతిపక్ష నాయకులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపై ప్రభుత్వం కానీ, 'ఎస్ఎల్బీసీ'ని నిర్మిస్తున్న కంపెనీ కానీ స్పష్టమైన సమాధానం చెప్పలేదు. ఏదైనా ప్రాజెక్టులో సొరంగం నిర్మించేటప్పుడు ఆ ప్రదేశం ఎంత గట్టిగా ఉంది, నిర్మాణ సమయంలో పైనుంచి కూలిపోయే ప్రమాదం ఉందా అని రకరకాల పద్ధతుల్లో పరీక్షలు చేస్తారు. అయితే ఎస్ఎల్బీసీ సొరంగ నిర్మాణం జరుగుతున్నప్రాంతం టైగర్ రిజర్వు కాబట్టి, సంప్రదాయ పద్ధతుల్లో మట్టి పరీక్షలు సాధ్యం కాదని నిపుణులు అన్నారు. అయితే వేరే పద్ధతుల్లో ఆ పరీక్షలు నిర్వహించే వెసులుబాటు ఉందని పేరు చెప్పడానికి ఇష్టపడని నిపుణుడు ఒకరు తెలిపారు. ఇక్కడ పనులు ఆగిపోయి, తిరిగి ప్రారంభించేప్పుడు ఆ పరీక్షలు నిర్వహించలేదని.. హడావుడిగా పనులు ప్రారంభించారని బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు ఆరోపించారు. దాదాపు అదే అభిప్రాయం తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్ల సంఘం నాయకులు శ్యాంప్రసాద్ రెడ్డి వ్యక్తం చేశారు. "షీర్ జోన్ విషయంలో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో పరీక్ష చేయించి, వారి సలహా ప్రకారం నడచుకున్నామని కంపెనీ అంటోంది. కానీ ఆ నిపుణులు చెప్పినట్టు చేశారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. అసలు ఆ నిపుణులు రాతపూర్వకంగా ఇచ్చారా లేదా? ఇచ్చింది వీరు పాటించారా లేదా? అసలు వారు చెప్పిన సమస్య ఏంటి? అన్నది తెలియాలి" అన్నారు శ్యాంప్రసాద్ రెడ్డి. గనుల తవ్వకాలు, సొరంగాల నిర్మాణంలో పనులు జరిగేప్పుడు బయటి వారు ఇచ్చే నివేదికలు, బయటి నిపుణుల సలహాలే కాకుండా, సొంతంగా కూడా కొందరు భూగర్భ శాస్త్రవేత్తలను నియమించుకుంటారు. అలాగే సేఫ్టీ సిబ్బంది ఉంటారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులు రెండోసారి ప్రారంభించినప్పుడు ఈ సేఫ్టీ సిబ్బంది లేరని కార్మికులు కొందరు బీబీసీ వద్ద ఆరోపించారు. టన్నెల్లో నీరు లీక్ అవడం కొత్త కాదు. ఐదేళ్ల నుంచి ఈ సమస్య ఉంది. ఆ నీటిని తోడుతున్నారు. ఎక్కడైతే లీకేజీ ఎక్కువ ఉందో అక్కడ పకడ్బందీగా నీరు లీకేజీ ఆపేలా చేసిన ఏర్పాటు నిలవలేదు. అక్కడ పెట్టిన కాంక్రీట్ గ్రౌటింగ్, పేర్చిన కాంక్రీట్ రిమ్ముల ఫ్రేమింగ్ ఊడి కిందపడిపోయాయి. సమస్య ఫలానా చోట ఉందని తెలిసీ దాన్ని సమగ్రంగా అరికట్టడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది' అని ఆరోపించారు. అయితే సహాయ చర్యలకు అది అడ్డంకిగా ఉంది. దీంతో ఆ యంత్రాన్ని కట్ చేసి తొలగించాలన్న సహాయక బృందాల ప్రతిపాదనకు కంపెనీ తొలుత అంగీకరించలేదని సహాయక బృందాల సభ్యులు ఒకరు బీబీసీకి చెప్పారు. దాని వల్ల సహాయక చర్యలు ఆలస్యమయ్యాయన్నది వారి ఆరోపణ. ఘటన జరిగిన నాలుగు రోజుల తరువాతే మెషీన్ కట్ చేయడానికి సంస్థ అంగీకరించిందని రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొన్న ఒకరు తెలిపారు. అయితే ఈ ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిరస్కరించారు. అక్కడి కార్మికులతో మాట్లాడినప్పుడు తమకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని వారు చెప్పారు. ఒకరిద్దరు కాకుండా, దాదాపు భిన్న విభాగాలకు చెందిన అయిదుగురు కార్మికులు ఈ విషయాన్ని ధ్రువీకరించారవీరంతా ఉత్తర భారతం నుంచి వచ్చి 15 నుంచి 20 వేల రూపాయల జీతాలకు పనిచేస్తున్న వారే. కాస్త పైస్థాయిలో ఉన్న కొందరికి మాత్రం జీతం సమయానికి అందినట్టు తెలుస్తోంది. "మూడు నెలల నుంచి జీతం రాలేదు. ఇంటికి డబ్బు పంపలేదు. ఈ ప్రమాదం జరిగిన తరువాత భయపడి కొందరు వెళ్ళిపోయారు. అయితే ఈ కంపెనీ వారు జీతం ఆలస్యం చేసినా, ఎగ్గొట్టకుండా ఇస్తారనే నమ్మకం అయితే ఉంది" అని బీబీసీతో చెప్పారు ఒడిశాకు చెందిన ఒక కార్మికుడు. ఝార్ఖండ్ కార్మికులు చాలా మంది సైట్ నుంచి వెళ్లిపోయారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం పెంచి నిధుల కొరత లేకుండా చూసినా, జీతాలు ఎందుకు ఇవ్వడం లేదన్న ప్రశ్నకు సమాధానం లేదు. ఇది కాకుండా, ప్రమాదం ముందు రోజు రాత్రి షిఫ్ట్ కార్మికులు నీరు లీక్ అవుతుందని చెప్పినట్టుగా బీబీసీ వద్ద సమాచారం ఉంది. కానీ కంపెనీ యాజమాన్యం తమ మాటను లెక్క చేయకుండా ఉదయం షిఫ్ట్ వారిని పంపినట్టు కార్మికులు ఆరోపించారు. ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది"ఈ మొత్తం ఘటనపై స్వతంత్ర థర్డ్ పార్టీ టెక్నికల్ ఆడిటింగ్ జరగాలి. అది కూ?డా అంతర్జాతీయ నిపుణులతో జరగాలి. ప్రమాదానికి కారణాలు తెలియాలి" అని నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది - ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..

మొగుళ్లపల్లి మండలం, 8 మార్చి 2025:

మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామం నుండి మహిళలందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు ఎమ్మెల్యేకు బొట్టు పెట్టి, శాలువాలు కప్పి, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రోజు మహిళలందరికీ శుభ దినమని, మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈరోజు పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామని తెలిపారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# కేంద్ర మంత్రి వఅశ్విని వైష్ణవ్ తో రాష్ట్ర మంత్రుల భేటీ

శంషాబాద్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని శ్రీ వైష్ణవ్ తో శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొండ సురేఖ ధన్సరి సితక్క పలువురు ఎంపీలు సమావేశమయ్యారు. ఈ భేటీతరువాత కేంద్ర మంత్రి మహబూబ్ నగర్ పర్యటనకు బయలుదేరారు. కేంద్ర మంత్రి తో సమావేశం తర్వాత మీడియా తో మంత్రులు మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్టుల విషయంపై చర్చించాం. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే జంక్షన్ కు మంత్రి సానుకూలంగా మాట్లాడారని అన్నారు. వరంగల్ ఓఆర్ఆర్ చుట్టూ రైల్వే లైన్ వేయడానికి రైల్వే మంత్రి అంగీకారం తెలిపారు. రాష్ట్రంలో ఉన్న బీజేపీ ఎంపీలు కేంద్ర మంత్రులు రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధిలో మాతో కలిసి రావాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తోందని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో అతిపెద్ద మహానగరం వరంగల్ దాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారనిఅన్నారు.

# భువనగిరి నియోజక వర్గంలో ఎండుతున్న పంటలు

భువనగిరి మార్చి 8,

యాదాద్రి భువనగిరి జిల్లాను కరువు కాటకం వెంటాడుతున్నట్లు కనిపిస్తుంది. భూగర్భ జలాలు అంతకంతకు అడుగంటి పోవడంతో వ్యవసాయం చేసే రైతుల కళ్ళల్లో కన్నీళ్లే మిగులుతున్నాయి .యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం లోని చాలా గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలు దర్శనం ఇస్తున్నాయివ. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో నీళ్లు లేక పూర్తిగా ఎండిపోతున్నాయని రైతులు తెలిపారు

# రంగన్న మృతిపై లోతైన దర్యాప్తు జరగాలి

కడప మార్చి 8,

వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక సాక్షి వాచ్ మెన్ రంగన్న అనుమానాస్పద మృతిపై లోతుగా దర్యాప్తు జరగాలని మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి అన్నారు. నాడు వివేకాపై గొడ్డలి పోటును గుండెపోటుగా చిత్రీకరించారు. పరిటాల రవి హత్య కేసులో సాక్షులలో ఒక్కొక్కరిని ఏ విధంగా అయితే చంపేశారో, అదేవిధంగా వివేకా హత్య కేసులో సాక్షులు ఒక్కొక్కరినీ ఎలిమినేట్ చేస్తున్నారు. వివేకాహత్యతో సంబంధం ఉన్న కసనురు శ్రీనివాస్ రెడ్డి, కువైట్ గంగాధర్ రెడ్డి, డ్రైవర్ నారాయణ, ఈసీ గంగి రెడ్డి, అభిషేక్ రెడ్డిలవి అనుమానాస్పద మరణాలే. వివేకా హత్య కేసులో వాంగ్మూలం కూడా ఇచ్చిన అభిషేక్ రెడ్డి 4 నెలలు కోమాలో ఉండి చనిపోయాడు. వాచ్ మెన్ రంగన్న మృతిపై సమగ్ర విచారణ చేసి నిజానిజాలు నిగ్గు తేల్చాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులని కోరుతున్నానని అన్నారు.

# మహిళా దినోత్సవ సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ

నంద్యాల మార్చి 8,

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల పోలీసులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నంద్యాల ఎస్డీపివో అడిషనల్ ఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది జిల్లా మహిళా పోలీసులతో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నంద్యాల రాజారెడ్డి కళ్యాణ మండపం నుండి వై జంక్షన్ మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. న్సిపల్ ఆఫీస్ వద్ద మానవహారంగా ఏర్పడి భేటీ బచావో భేటీ పడావో , స్త్రీలను గౌరవిద్దాం, సమాజ అభ్యున్నతికి తోడ్పడుతాం అంటూ నినాదాలు చేసారు. తిరిగి రాజారెడ్డి కళ్యాణమండపం వద్దకు ర్యాలీగా కొనసాగారు. మహిళా దినోత్సవం గురించి అవగాహన నిర్వహించారు.

# బీఎడ్ ప్రశ్నాపత్రం లీక్.. ముగ్గురు అరెస్ట్

గుంటూరు మార్చి 8,గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బీఎడ్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వీళ్లు ఒడిశా చెందిన ఏజెంట్లని, ఆ రాష్ట్ర విద్యార్థులకు ఏపీలోని కాలేజీల్లో అడ్మిషన్లు ఇప్పిస్తుంటారని తెలిపారు. అలాగే పాస్ చేయించేందుకు క్వశ్చన్ పేపర్లను లీక్ చేస్తుంటారని గుర్తించారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విచారణ తర్వాత మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయంటున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు అవకాశం పోగొట్టుకున్న కాంగ్రెస్....

చొప్పదండిగ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు అవకాశం కాంగ్రెస్ పార్టీ తప్పుడు నిర్ణయం వల్ల పోగొట్టుకుందని పలువురు విమర్శిస్తున్నారు. కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఆదిలాబాద్, జిల్లాలో జరిగిన గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగులకు, విద్యార్థులకు లక్షలాది రూపాయలు విలువచేసే జాబ్ కాంపిటీషన్స్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు ఎంతోమంది పేద ప్రజలకు సేవచేసిన త్యాగమూర్తి తన ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదిలి పెట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసి అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్న హరికృష్ణ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇస్తే తప్పకుండా గెలిచే వాడని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తప్పుడు నిర్ణయం వల్ల బీజేపికి లాభదాయకంగా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొరకు అహర్నిశలు కృషి చేసి గెలిపించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి ప్రసన్న హరికృష్ణ గౌడ్ ను కాదని ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కేటాయింపులో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన వర్గం బలోపేతానికి పాటుపడుతున్నాడని బీసి సామాజిక వర్గానికి సహకరించడం లేదని బీసి వర్గాలలో చర్చనీయాంశం అవుతోంది. ప్రజలతో సత్సంబంధాలు లేకపోయినా పార్టీ కొరకు పాటు పడకపోయినప్పటికి కేవలం డబ్బులు ఉన్నాయనే దృక్పథంతో టిక్కెట్ ఇచ్చారని గెలిచే అవకాశం ఉన్న ఎమ్మెల్సీ సీటు కోల్పోయారని వాదనలు వినిపిస్తున్నాయి..ఏది ఏమైనా బీసిలు ఐకమత్యంగా ఉంటే డబ్బులకు అమ్ముడు పోకుండా ఉంటే ప్రసన్న హరికృష్ణ గౌడ్ విజయం సాధించేవాడని కొందరు బీసి మేధావులు అంటున్నారు. ఇరువురి మధ్య పోరులో బీజేపీ గెలవడంతో రాష్ట్రంలో బీజేపీకి మరింత జోష్ వచ్చింది..

# నిమ్మనపల్లె మండలంలో మహిళపై అత్యాచారం

అన్నమయ్య మార్చి 8,

మహిళపై అత్యాచారం జరిగిన ఘటన మహిళా దినోత్సవం ముందు రోజు వెలుగులోకి రావడం శుక్రవారం రాత్రి నిమ్మనపల్లె మండలంలో తీవ్ర కలకలం రేపుతోంది. ఎస్సై తిప్పేస్వామి తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా, మదనపల్లె నియోజకవర్గంలోని, నిమ్మనపల్లె మండలం, తవలం పంచాయతికి చెందిన మహిళ (26)పాలు పోయడానికి గత నెల28 రాత్రి ఊరి సమీపానికి పాలడిపోకు వెళ్ళింది. పాలు పోసి తిరిగి ఇంటికి వస్తుండగా దారి కాసిన నల్లమోళ్లపల్లెకు చెందిన నాగేంద్ర, సురేంద్ర లు బలవంతంగా చెట్ల పొదల్లోకి లాక్కెళ్లి ఒకరు తరువాత మరొకరు అత్యాచారానికి పాల్పడ్డారన్నరు. అనంతరం కొట్టి బావిలోకి తోస్తుండగా చంపద్దని బ్రతిమలాడి ప్రాణాలను దక్కించుకుని వెళ్లిపోయిందన్నారు.. ఎవరికైనా చెబితే నీతో పాటు నీ భర్తను కూడా చంపు తామని బెదిరించడంతో భయపడి మిన్న కుండిపోయినట్లు బాధితురాలే తెలిపిందన్నారు. ఘటన సమాచారం తెలుసుకున్న ఎస్ఐ తిప్పేస్వామి శుక్రవారం గ్రామానికి చేరుకొని బాధితురాలని విచారించి ఆమె ఫిర్యాదు మేరకు నిధితులపై అత్యాచారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# మహిళలను బస్సు ఓనర్లను చేస్తున్నాం

హైదరాబాద్ మార్చి 8,

మంత్రి సీతక్క అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ రోజు మహిళలందరికీ శుభ దినం. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయం. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఫ్రీ ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చాం. పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించాం. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు.

# విజయవాడకు పోసాని తరలింపు

విజయవాడమార్చి 8,

సినీ నటుడు పోసాని కృష్ణమురళిని పోలీసులు కర్నూలు జైలు నుంచి విజయవాడకు తరలించారు. పీటీ వారెంట్ పై ఆయనను తీసుకువచ్చారు. విజయవాడలోని భవానీపురం పీఎస్లో పోసానిపై కేసు నమోదైంది. పీటీ వారెంట్ పై ఆయనను తీసుకువచ్చేందుకు విజయవాడ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు అనుమతించింది. దీంతో పోలీసులు కర్నూలు నుంచి ఆయనను విజయవాడకు తరలించారు.

# హాస్టల్లో 19 సెల్ ఫోన్లు చోరీ

తిరుపతి మార్చి 8

అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాల హాస్టల్లో శుక్రవారం రాత్రి జరిగిన చోరీ లో 19 సెల్ ఫోన్లు పోయాయి. ఇద్దరు దొంగలు లా విద్యార్థుల హాస్టల్లో ప్రవేశించి తస్కరించే దృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. శనివారం ఉదయం నిద్రలేచిన విద్యార్థులు తమ సెల్ ఫోన్లు మాయమవడంతో ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. ఈస్టు పోలీసులు హాస్టల్ లోని సిసి పుటేజ్ ను పరిశీలించారు. ఇద్దరు దొంగలను గుర్తించే పనిలో వున్నారు.

# ఈ ప్రభుత్వం కి నీటి ప్రణాళిక లేదు. జల విధానం తెలియదు

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట ప్రభుత్వం కి నీటి ప్రణాళిక లేదు. జల విధానం తెలియదు. నీళ్లు ఇవ్వాలన్నా కనీస సోయి ధ్యాసా లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం ఇది. డబ్బులు దోచుకోవడం ఒక్కటే తెలుసు సీఎం కి. కమిషన్లు తో కాలం వెల్లడిస్తున్నారు. రాష్ట్రంలో 20 శాతం కమిషన్లు దండుకుంటున్నారు. స్వయంగా సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నా లు చేస్తున్నారు. కాంట్రాక్టర్లు ఆత్మహత్య లు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని ప్రజలు అనుకుంటున్నారు. ప్రజలు ఆగ్రహం గా వున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలి. తెలంగాణ లో కమీషన్ల దందా ఆపాలి. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు లకు మాత్రమే బిల్లు లు చెల్లిస్తున్నారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చింది. దీనిపై ఆర్థిక మంత్రి సమాధానం చెప్పాలి. శ్వేత పత్రం విడుదల చేయాలి. ఇవి అన్ని అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తుతం. ప్రాజెక్టు లాల్లో నీళ్లు ఉండి కూడా కాంగ్రెస్ నాయకుల అజ్ఞానం వల్ల పొలాలకు నీళ్లు రావడం లేదు. గోదావరి కృష్ణా .లాల్లో సరిపడా నీళ్లు వున్నా ఇవ్వడం చేతకావడం లేదు పాలకులకు. ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నాయి. అయినా ప్రభుత్వం కి సోయి లేదు. కరంట్ కూడా సరిగా ఇవ్వడం లేదు. 2014 కంటే ముందు ఉన్న పరిస్థితి లు మళ్ళీ వచ్చాయి. ఇసుక దోపిడీ కొరకు కాళేశ్వరం లిఫ్ట్ లను నడపడం లేదు.

# స్థలాలు అమ్మకాలే దిక్కా...

హైదరాబాద్, మార్చి 8, తెలంగాణలో బీఆర్ఎస్ సుమారు పదేళ్లు అధికారంలో ఉంది. అప్పులు, సప్పులు చేసి ప్రజలకు కనిపించేలా అభివృద్ధి చేసింది. అయితే ఉద్యోగాల విషయంలో నిర్లక్ష్యం వహించడం, ఆ పార్టీ నేతల అరాచకాలు పెరిగిపోవడంతో 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ను ఆదరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరు గ్యారంటీ హామీలతోపాటు 420 హామీలు ఇచ్చారు. ఇవి కూడా ప్రజలను ఆకర్షించాయి. అయితే అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన నేతలు, ఇప్పుడు ఏడాది దాటినా మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ మినహా మరే హామీలు అమలుకావడం లేదు. ఇందుకు కారణం కూడా ఉంది. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవు. దీంతో హామీల అమలుకు రేవంత్రెడ్డి సర్కార్ వెనకాముందు ఆలోచిస్తోంది. దీంతో విపక్షాలు ఎన్నికల హామీలపై నిలదీస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ సర్కార్ నిధుల సమీకరణపై దృష్టి పెట్టింది. నిధులు ఉంటే పథకాలు అమలు చేయవచ్చన్న ఆలోచనతో కీలక నిర్ణయం తీసుకుంది. గచ్చిభౌలిలోని 400 ఎకరాల భూమిని వేలం వేయాలని నిర్ణయించింది. ఈ భూమి హైదరాబాద్లోని కంచ గచ్చిబౌలి గ్రామంలో సర్వే నంబర్ 25(ఖ) పరిధిలో ఉంది. ఇది సైబరాబాద్లోని ఒక ప్రధాన వాణిజ్య మరియు ఐటీ కేంద్రంలో భాగం. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఈ వేలం ప్రక్రియను నిర్వహిస్తోంది, దీని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సుస్థిర మాస్టర్ ప్లాన్ లేఅవుట్ను రూపొందించి, దశలవారీగా భూమిని విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. భూముల వేలం ద్వారా సుమారు 30,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని సమీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిధులను హామీలు నెరవేర్చడంతోపాటు కొత్త పథకాలు ప్రారంభించేందుకు, వివిధ అభివృద్ధి కార్యక్రమా కోసం ఉపయోగించనున్నారు. ఈ భూములు గతంలో ఎఓఉ భారత్కు సంబంధించినవిగా చెప్పబడుతున్నాయి. ప్రస్తుతం, ఈ ప్రాజెక్టు కోసం కన్సల్టెంట్లను ఎంపిక చేసేందుకు బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. గచ్చిబౌలిహైదరాబాద్లోని ఒక కీలక ప్రాంతం, ఇక్కడ హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాలకు సమీపంలో ఉండటం వల్ల ఈ భూమికి గణనీయమైన విలువ ఉంది. ఈ చర్యపై కొందరు ఆర్థిక వనరుల సమీకరణకు మంచి అవకాశంగా చూస్తుండగా, మరికొందరు భవిష్యత్ పరిశ్రమల కోసం భూమిని కాపాడాలని వాదిస్తున్నారు. గచ్చిబౌలి హైదరాబాద్లోని ఒక ప్రధాన ఐటీ మరియు వాణిజ్య కేంద్రంగా ఉండటం వల్ల భూమి ధరలు చాలా ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా, గచ్చిబౌలిలో వాణిజ్య ప్రాంతాల్లో ఎకరం ధర 50 కోట్ల రూపాయల నుంచి 100 కోట్ల రూపాయల వరకు పలుకుతోంది. నివాస ప్రాంతాల్లో ఈ ధర కొంత తక్కువగా, అంటే ఎకరానికి రూ.30 కోట్ల నుండి రూ.60 కోట్ల వరకు ఉండే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయాలని నిర్ణయించింది, వేలంలో ఈ ధర మార్కెట్ డిమాండ్ ఆధారంగా నిర్ణయించే అవకాశం ఉంది. ఈనెల 15 వరకు బిడ్డింగ్కు గడువు ఇస్తుంది. వేలం ద్వారా వచ్చిన ఆదాయంలో 0.003 శాతం టీజీఐఐసీకి వాటాగా ఇవ్వనుంది

# రెండు ఎమ్మెల్సీ స్థానాలకు బీఆర్ఎస్ పోటీ

హైదరాబాద్, మార్చి 8,

తెలంగాణలో ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్సీ పోస్టుల్లో రెండు పోస్టుల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ సిద్ధమయినట్లు తెలిసింది. ఎర్రవెల్లిలో నేతలతో జరిగిన సమావేశంలో ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్లారిటీ ఇచ్చినట్లు తెలిసింది. కాంగ్రెస్ ను ఇరకాటంలో పెట్టాలంటే రెండుస్థానాల్లో పోటీ చేయాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. నిజానికి ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక స్థానం బీఆర్ఎస్ కు దక్కుతుంది. ఎమ్మెల్యే కోటాకు జరిగే ఎన్నికలు కావడంతో బలాబలాలను పరిశీలిస్తే బీఆర్ఎస్ కు ఉన్న బలాన్ని బట్టి ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సులువుగా గెలుచుకుంటుంది. అయితే కాంగ్రెస్ ను రాజకీయంగా ఇబ్బందుల్లో పెట్టేందుకు రెండో స్థానంలో కూడా పోటీ చేయాలని భావిస్తున్నారు. ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేయాలంటే పది మంది ఎమ్మెల్యేల సంతకాలతో ప్రతిపాదించాల్సి ఉంటుంది. అయితే బీఆర్ఎస్ కు అంత బలం ఉండటంతో ఇద్దరి చేత నామినేషన్ వేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. 21 మంది సభ్యులుంటే ఒక స్థానం గెలుచుకునే వీలుంది. బీఆర్ఎస్ కు సాంకేతికంగా ఒక స్థానం మాత్రమే లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు జంప్ కావడంతో పాటు ఇద్దరిని గెలిపించుకునే బలం లేకపోయినా పోటీకి దిగి కాంగ్రెస్ పార్టీని కొంత మేరకు కంట్రోల్ లో పెట్టాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో రెండు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసినట్లు చెబుతున్నారు. ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్ దాఖలు చేయాల్సి ఉండటంతో అభ్యర్థులు రేపు నామినేషన్లు వేసే అవకాశముంది.. అందులో ఒక స్థానానికి సత్యవతి రాథోడ్ పేరు ఖరారయిందని తెలిసింది. సత్యవతి రాథోడ్ తో పాటు మరో స్థానానికి దాసోజు శ్రావణ్ పేరు కూడా పరిశీలనకు వచ్చినట్లు తెలిసింది. అయితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. దాసోజు శ్రావణ్ కు గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చినా అది దక్కకపోవడంతో తనకు ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. కానీ కేసీఆర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అయితే బెటరని, బీఆర్ఎస్ గొంతును బలంగా మండలిలో వినిపిస్తారని, సామాజివర్గాల సమీకరణల ప్రకారం కూడా ప్రవీణ్ కుమార్ బెస్ట్ అని భావిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ ముగ్గురి పేర్లలో రెండింటిని ఈరోజు, రేపట్లో అధికారికంగా బీఆర్ఎస్ ప్రకటించే అవకాశముంది.

# బీజేపికి స్పేస్ ఇచ్చిన మండలి ఎన్నికలు

## ఉత్తర తెలంగాణలో పట్టు నిలుపుకున్న కమలం

నిజామాబాద్, మార్చి 8, ( తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఓవైపు అ?ధికార కాంగ్రెస్, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య నువ్వా – నేనా అన్నట్లు డైలాగ్ వార్ నడుస్తూ వస్తోంది. కట్ చేస్తే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల నాటి నుంచి సీన్ లోకి బీజేపీ వచ్చేసింది. సందర్భాన్ని బట్టి కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటి?రాబోయే రోజుల్లో తమకు తిరుగు ఉండబోదన్న సందేశాన్ని ప్రత్యర్థి పార్టీలకు పంపే ప్రయత్నం చేసిందిఇటీవలే తెలంగాణలో మూడు స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు(2 టీచర్, 1 గ్రాడ్యుయేట్) జరిగాయి. అయితే ఉత్తర తెలంగాణ పరిధిలో జరిగిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. టీచర్ల ఓట్లను తమ వైపునకు ఆకర్షించటంతో పాటు, కీలకమైన గ్రాడ్యుయేట్ ఎన్నికలోనూ జెండా ఎగరవేసింది. తద్వారా? 2 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో 8 సీట్లు గెలిచి చరిత్ర సృష్టించిన కమలం పార్టీ, తాజాగా 2 ఎమ్మెల్సీలను ఖాతాలో వేసుకోవటం కీలక పరిణామంగా మారింది. అంతేకాదు? రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు బూస్ట్ దొరికినట్లు అయింది. ఇక ఈ విజయంతో ఆ పార్టీ జాతీయ నాయకత్వానికి? తెలంగాణపై మరింత ఆశలు పెంచుకునేలా చేసింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయింది. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చామని. గతంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా తమ పాలన ఉందంటూ మంత్రులు, నేతలు చెబుతూ వస్తున్నారు. కట్ చేస్తే తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి షాకే తగిలింది. టీచర్ స్థానాలను పక్కనపెడితే గ్రాడ్యుయేట్ స్థానాన్ని అత్యంత సీరియస్ గా తీసుకుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని భావించింది. కానీ ఫలితం మాత్రం మరోలా వచ్చింది. పలువురు మంత్రులే కాకుండా స్వయంగా ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించినప్పటికీ? సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని కోల్పోయింది. ఈ ఫలితాలతో ఓ రకంగా హస్తం పార్టీకి గట్టి షాకే తగిలినట్లు అయింది. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోవటం కాంగ్రెస్ పార్టీకి కాస్త ఇబ్బందికరమైన పరిణామమనే చెప్పొచ్చు. వచ్చిన ఏడాదిలోపే 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెబుతున్నప్పటికీ పట్టభద్రులు తీర్పు మరోలా వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇస్తామని ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నామని ప్రచారం చేసినప్పటికీ. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిపాలైంది. దీని బట్టి చూస్తే క్షేత్రస్థాయిలో వారు అనుకున్నంత సానుకూలత కనిపించటం లేదన్న విషయం స్పష్టమవుతోంది. మూడో స్థానంలో నిలిచిన బీఎస్పీ అభ్యర్థికి భారీగా ఓట్లు వచ్చాయి. ఇందులో మెజార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లేనన్న అభిప్రాయం గట్టిగా వినిపిస్తోంది. ఈ ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచిన ప్రసన్న కుమార్(బీఎస్పీ) రెండో ప్లేస్ లో ఉంటే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కతో ఫలితం మరోలా ఉండేది. ఇది గనుక జరిగితే. అధికార పార్టీ మరింత ఉక్కిరిబిక్కిరి అయ్యేది. కీలకమైన స్థానిక సంస్థల సమయంలో తాజా ఫలితాలు మింగుడు పడని పరిస్థితికి తీసుకువచ్చాయి. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ రోజుల్లోనే ప్రతికూల ఫలితాలు రావటాన్ని ఆ పార్టీ అధినాయకత్వం గమనించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంటున్నారు. పైపై ప్రచారాలు కాకుండా క్షేత్రస్థాయిలోని పరిస్థితులను గమనించాలని అందుకు అనుగుణంగా అడుగులు వేస్తేనే అనుకూల ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేయలేదు. అయితే కాంగ్రెస్ కు కాకుండా పరోక్షంగా ఇతర అభ్యర్థులకు సహకరించిందన్న చర్చ ఉంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పిదం చేసిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు క్యాష్ చేసుకుంటే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చే అవకాశం దక్కేదన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి ఉత్తర తెలంగాణ? బీఆర్ఎస్ కు ఆయువు పట్టు లాంటింది. కానీ గత కొంతకాలంగా ఇక్కడ పట్టు వీడుతోంది. కరీంనగర్ వంటి పార్లమెంట్ స్థానాన్ని వరుసుగా రెండుసార్లు కోల్పోవాల్సిన పరిస్థితి కూడా వచ్చింది. ఇక ఇప్పటికే ఉత్తర తెలంగాణ పరిధిలో ఆరు ఎంపీలు, 7 ఎమ్మెల్యేలను గెలిచిన బీజేపీ తాజాగా రెండు ఎమ్మెల్సీలను కైవసం చేసుకుంది. తద్వారా తెలంగాణలో రోజురోజుకూ బలపడుతున్నామనే విషయాన్ని మరోసారి రుజువు చేసుకున్నట్లు అయింది. త్వరలోనే కొత్త అధ్యక్షుడిని నియమించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తిగా ఫోకస్ పెట్టే అవకాశం కనిపిస్తోంది?!రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నాటి పరిస్థితులతో పోల్చితే? పార్లమెంట్ ఎన్నికల నాటికి పరిస్థితి మారిపోయింది. కాంగ్రెస్ కు 8 ఎంపీ సీట్లు మాత్రమే రాగా గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ 8 గెలుచుకుంది. ఇక బీఆర్ఎస్ ఖాతా కూడా తెరవలేకపోయింది. అయితే అంతా బాగుందన్న భావనలో ఉన్న అధికార పార్టీకి ఎమ్మెల్సీ ఫలితాలు షాక్ నిస్తే, బీజేపీకి మాత్రం మరింత స్పేస్ దొరికినట్లు అయింది. ఇక ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్. రెండు జాతీయ పార్టీలను కార్నర్ చేసే ప్రయత్నం చేసే పనిలోనే ఉంది?! స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని వచ్చేది తమ ప్రభుత్వమేనని ధీమాను వ్యక్తం చేస్తోంది!

# మహిళా హక్కుల ఉద్యమ దివిటి, అణగారిన పీడిత వర్గాల బాలికలకు విధ్యా దానం చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రి బాయి పూలే

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని మరియు రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి భర్తతో 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారు. జీవిత విశేషాలుఆమె మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3 న జన్మించింది. ఆమెది రైతుకుటుంబం. తన తొమ్మిదవ యేట 22 యేండ్ల జ్యోతిరావు పూలెను 1840లో వివాహమాడారు. ఆ దంపతులకు స్వంత పిల్లలు లేరు. కానీ ఆ జంట యశ్వంతరావు (బ్రాహ్మణ వితంతువు కుమారుడు) ను దత్తత తీసుకున్నారు. ఆమె "జ్యోతీరావు పూలె" ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి,12 మే 1848న దేశంలో బహుజనులకు మె?ట్టమె?దటి పాఠశాల ప్రారంభించారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమె. కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారు. 1848 లోనే దేశంలొ విద్యా ఉద్యమం ప్రారంభించిన మొ?దటి మహిళ ఉపాధ్యాయురాలు , దళితుల, స్త్రీల విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏళ్ళు మాత్రమే. వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను,



అవమానాలను ఎదుర్కొంది. ఈ నేపథ్యంలోనే 1849లో పూలే, సావిత్రీబాయి దంపతులను గృహ బహిష్కారానికి గురిచేశారు. ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవామండల్ అనే మహిళా సంఘన్ని కూడా స్థాపించింది. జెండర్ సమస్యలకు తోడుగా, కుల పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారిత కోసం ఈ సంస్థ కృషిచేసింది. మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించినది సావిత్రిబాయి పూలే. అసత్యాలతో, అగ్రవర్ణ దురహంకారపు నిచ్చెనమెట్ల కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో "సత్యాన్ని" శోధించడానికి 1873 లో తన భర్త మహాత్మా పూలేతో కలసి "సత్యశోధక్ సమాజ్ "ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేఖంగా మరియు వితంతువు పునఃర్వివాహాల కొరకు అసమాన బ్రాహ్మనిజ వ్యవస్థకు వ్యతిరేఖంగా బలమైన ఉధ్యమం నడిపారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్లు పోసి వారి కళ్లల్లో వెలుగు చూసారు. అలా పురుడు పోసుకుని తన వద్దేవదిలేసి పోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకున్నారు. యశ్వంత్ గా నామకరణం చేసి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేసారు. వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించి, క్షురకులను చైతన్యపర్చి, వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకుల చేత 1860లో సమ్మె చేయించారు సావిత్రీబాయి. తరువాత 1873 సెప్టెంబరు 24న "సత్యసోధక్ సమాజ్" అనే సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి, సత్యసోధన కోసం ఉద్యమాన్ని నడిపారు పూలే. ఈ సత్యసోధక్ సమాజ్ మహిళా విభాగం సావిత్రీబాయి నేతృత్వంలో నడిచేది. వివాహాలు వంటి శుభ కార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సంస్థ ప్రారంభించింది. 1873 డిసెంబరు 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో సత్యసోధక్ సమాజ్ ఆధ్వర్యన సావిత్రీబాయి వివాహం జరిపించారు. 1868 నుంచి సావిత్రీబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. జ్యోతీరావుపూలే. 1890 నవంబరు 28న మరణించడంతో సావిత్రీబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ఈ దుఃఖంలోనుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. భారతదేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇది. 1897 లో ప్లేగు వ్యాధి, పూణే నగరాన్ని వణికించింది. నగరమంతా ఎడారిగా మారింది. జనమంతా దగ్గర్లోని అడవుల్లోకి పారిపోయారు. అయినా సావిత్రీబాయి పూలే కొడుకు యశ్వంత్ తోకల్సి వ్యాధిగ్రస్తులకు సేవ చేసారు. చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెను మార్చి 10, 1897 లో కబళించింది. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ అంత్యక్రియలు జరిపించారు.

# ఎల్ ఆర్ ఎస్ ను పకడ్బందీగా అమలు చేయాలి:రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్



కరీంనగర్, మార్చి 8( భారత శక్తి):ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ అన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ 2020 క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు, పూర్తి ఫీజు తో పాటు ప్రో- రాటా ఓపెన్ స్పేస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90% రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని ఆ చెప్పారు.ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా ,మండలం ,గ్రామం, సర్వే నెంబర్ విస్తీర్ణం, లేఔట్ లోని మొత్తం ప్లాట్లు క్రయ ,విక్రయ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్లు సంవత్సరం వంటి అనేక వివరాలతో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని తెలియజేశారు.

క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు .మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా వాట్స్ అప్ గ్రూపులు తయారు చేసి ప్రతి దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 68,405 కాగా అందులో 44,437 ఆమోదించామని తెలిపారు. 577 దరఖాస్తులకు చెల్లింపు చేయడం జరిగిందన్నారు, మిగతా దరఖాస్తులు ప్రాసెస్ లో ఉన్నాయని, ప్రజలలో అవగాహన కల్పించి, త్వరలో దరఖాస్తులు పరిశీలించి పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారుఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

# విగ్రహాల ముసుగులు తొలగించాలి : తిమ్మాపూర్ జేఏసి కమిటీ



కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):తిమ్మాపూర్ మండల కేంద్రం లోని ఆర్టీసి బస్టాండ్ వద్ద రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలకున్నటివంటి ముసుగులు తొలగించి వెంటనే ఆవిష్కరణ చేయాలని తిమ్మాపూర్ అఖిలపక్షం సమావేశంలో జే ఏ సి నాయకులు డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఈనెల 10 నుండి రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు జేఏసి కన్వీనర్ లు శనివారం జరిగిన సమావేశం లో అల్టిమేటం జారీచేశారు. ఈ సందర్బంగా జే ఏ సి కన్వీనర్లు మాటడుతు గత రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాల విషయం లో అప్పటి ప్రభుత్వం, ఉన్నతాధికారుల మధ్య ఏర్పడ్డ సమాచారలోపం తో విగ్రహాలు ఆవిష్కరణ కు నోచుకోకుండా ఉన్నాయని జేఏసి కన్వీనర్ ల సమావేశం లో ఆవేదన వ్యక్తం చేసారు. ఆవిష్కరణ విషయం లో బేషజాలకు పోకుండా ఆవిష్కరణ కు అవకాశం ఇచ్చేలా చూడాలని, ఈ విషయంలో మండలం లోని అన్నీ రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. మార్చి 10 నుండి జరిగే రిలే నిరాహార దీక్షలకు భాద్యత కలిగిన పౌరులందరూ పాల్గొనవచ్చని పేర్కొన్నారు. స్థల పరిశీలన కూడా చేసినట్లు పేర్కొన్నారు. ఇట్టి రిలే దీక్షలకు అనుమతివ్వాలని కోరుతూ స్థానిక సిఐ స్వామి కి తెలిపి, ఎస్ఐ వివేక్ కు వినతిపత్రం ఇచ్చామని, అలాగే తహసీల్దార్ విజయ్ కుమార్ కు ఫోన్ ద్వారా సమాచారం తెలిపినట్లు జేఏసి కన్వీనర్ లు దుండ్ర రాజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్ తెలిపారు.ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు కనకం రాములు,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పార్నంది జలపతి,ఎంఆర్పిఎస్ అధ్యక్షులు అలువాల సంపత్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్,బిసి యువజన సంఘం మండల నాయకులు పొన్నం అనిల్,తాటిపల్లి సంపత్, చిలుకూరి రవి,నగునూరి బాబు, అలువాల అనిల్,సముద్రాల శ్రీనివాస్, ఎనగందుల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మగాడి విజయం వెనుక స్త్రీ, స్త్రీ శక్తి వెనుక పురుషుడు ఉండాల్సిందే: ప్రముఖ గాయని మధు ప్రియ



కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):ప్రతి మగాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉన్నట్లే, ప్రతి మహిళ శక్తి వెనుక పురుషుడి హస్తం తప్పనిసరి అని ప్రముఖ గాయని మధు ప్రియ అన్నారు. శనివారం ఇందిరానగర్ లోని రెనీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో రజని సంతాన సాఫల్య కేంద్రంలో అంతర్జీతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏటా 10 మందిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి ఉచిత వైద్య సేవలు అందిస్తారు. ఈ కార్యక్రమానికి హాజరైన గాయని మధుప్రియ మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని, ఆడతనమే అందాల ఆనంద పౌర సమాజ నిర్మాత అని చెప్పాల్సిన పని లేదని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రతి ఏట ఒక ప్రత్యేక ఉచిత ఫర్టిలిటీ సేవలు పొందడానికి అర్హులైన 10 మందిని లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసుకొని లక్షల విలువైన ఆధునిక వైద్య సేవలను ఉచితంగా కల్పిస్తున్న రెనీ ఆసుపత్రి చైర్మన్ డా బంగారి స్వామి, డైరెక్టర్ డా రజనీ ప్రియదర్శిని దంపతులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాట, పాట కలగలిపి అమ్మ గొప్పతనాన్ని ఆవిష్కరించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య సేవలు పొందే పది మందిని లక్కీడిప్ లో 348 మందిలో పాల్గొనగా10 మందిని డ్రా లోఎంపిక చేసారు. డా రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ తమ అత్త పేరిట ప్రతి ఏట 20 లక్షల విలువైన సంతాన సాఫల్య ఉచిత సేవలు అందించడం చాలా సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. డా బంగారి స్వామి మాట్లాడుతూ చిన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేర్చిన సమాజానికి ఎంతో రుణపడి ఉన్నామని, తమ ఆసుపత్రి ద్వారా ఏడాదికి 50 లక్షలకు పైగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. అతిథిగా హాజరైన మధుప్రియను ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సమన్వయ కర్త డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా రవీంద్రారెడ్డి చారి, డీన్ డా.మునీష్ , గుండె వైద్య నిపుణులు డా.దినకర్ తాటిమట్ల , జనరల్ ఫిజీషియన్ దా.నిఖిల్ లక్ష్మణ్, డా .లతీష్ రెడ్డి, నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్? రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్యం రైలు నడుపాలని

## కేంద్ర రైల్వే మంత్రికి రాష్ట్ర మంత్రి పొన్నం లేఖ

కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):కరీంనగర్ నుండి తిరుపతి రైలు (12762) (ఆది ,గురు) ,తిరుపతి నుండి కరీంనగర్ (12761)(బుధ,శని) రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుందని, ఆ రైలును ప్రతిరోజూ నడుపలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ కు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం ప్యాక్స్ ద్వారా లేఖ పంపారు. ఈ రైలును తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగిందని చెప్పారు. తరువాత ఈ రైలుని ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వచ్చిన 10 ఏండ్లుగా కోరుతున్న చర్యలు చేపట్టడం లేదనీ తెలియజేశారు.



రైల్వే శాఖ మంత్రిగా , ఎంపీ బండి సంజయ్ కి పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులు ఉత్తర తెలంగాణ నుండి తిరుపతికి వెళ్ళే ప్రయాణికుల సమస్యలు తొలగించి కరీంనగర్ నుండి తిరుపతి కి నిత్యం రైలు వేయాలని జిల్లా ప్రజల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు.

# తవ్వేస్తూ...... దోచేస్తూ

## తెలంగాణ సరిహద్దు తనూర్ మండల్లో జోరుగా అక్రమ మొరం తవ్వకాలు.. మామూళ్ల మత్తులో మైనింగ్ అధికారులు.

## మహారాష్ట్ర మైనింగ్ మాఫియా ఆగడాలు %-% అధికారుల నిస్సహాయత





స్థానికుల డిమాండ్ %-% అధికారుల జోక్యం అవసరం

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 08: నిర్మల్ జిల్లా తనూర్ మండలం ఎల్వత్ వడోనా గ్రామ శివార్లలో అక్రమంగా మొరం తవ్వకాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ%-%మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతం నుంచి రాత్రికి రాత్రే భారీగా మొరాన్ని తరలిస్తున్న మహారాష్ట్ర మైనింగ్ మాఫియా పాల్పడుతున్న అక్రమ కార్యకలాపాలు చర్చనీయాంశంగా మారాయి.సరిహద్దు గ్రామం అవతావరణం %-% రెవెన్యూ భూమిలో అక్రమ తవ్వకాలుతనూర్ మండలం ఎల్వత్ వడోనా గ్రామం మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ధర్మాబాద్ పట్టణానికి కేవలం ఒక కిలోమీటర్ దూరంలో ఉంది.

ఈ అనుకూల పరిస్థితిని మహారాష్ట్ర మైనింగ్ మాఫియా దుర్వినియోగం చేస్తూ తెలంగాణ భూముల్లో భారీ గుంతలు తవ్వి టిప్పర్ల ద్వారా మహారాష్ట్రకు మొరాన్ని తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో స్వర్గీయ మాజీ మంత్రి గడ్డిగారి గడ్డన్న కృషితో ఈ ప్రాంతంలో సర్వే నెంబర్ 177లో 30 మంది రైతులకు లావుని పట్టాలు కేటాయించారు. అయితే, పలు కారణాల వల్ల రైతులు భూమిని సాగు చేయలేకపోయారు. దీంతో, స్థానికంగా ఉన్న కొన్ని రాజకీయ నాయకులు, బడాబాబుల ప్రోత్సాహంతో మహారాష్ట్ర మైనింగ్ మాఫియాతో ఒప్పందం కుదుర్చుకుని భూమిలో మొరం తవ్వకునేందుకు అనుమతి ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానిక ప్రజలు ఈ అక్రమ తవ్వకాలపై పలు మార్లు రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ విషయంపై తెలంగాణ సీఎం అనుముల రేవంత్ రెడ్డి ఇటీవల జిల్లా కలెక్టర్, ఎస్పీకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలను పూర్తిగా అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.ఈ వ్యవహారంపై తానూర్ మండల తహసీల్దార్ లింగమూర్తి స్పందించారు. ఇరు రాష్ట్రాల జిల్లా అధికారులకు ఈ విషయం గురించి సమాచారం అందించామని, అనుమతి లేని తవ్వకాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ అక్రమ తవ్వకాలు ఓ వైపు తెలంగాణ భూసంపదను నాశనం చేస్తుండగా, మరోవైపు అక్రమ రవాణాకు పాల్పడుతున్న మైనింగ్ మాఫియాకు కొందరు అధికారుల నుంచి అండదండలు లభిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఏల్వత్ గ్రామ శివారులో మట్టి అక్రమ రవాణా జీరో దందా జోరుగా కొనసాగిస్తుతున్నరు. మామూళ్ల మత్తులో తూలుతున్న అధికార యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో అక్రమార్కులకు గుట్టలను కాకుండా భూములను కూడా కాసులు కురిపిస్తుండగా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతున్నా ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలతో పచ్చదనం కనుమరుగై పోయింది. అక్రమ తవ్వకాలు, అమ్మకాలు కళ్లెదుటే సాగుతున్నా ఎవరికీ పట్టడం లేదు.అంతా - రెవిన్యూ, పంచాయితీరాజ్ భూగర్భగనులు. మైనింగ్ శాఖల అధికారులకు తెలిసే జరుగుతుందనడంలో ఎలాంటి సందేహాలు లేవు. యదేచ్ఛగా రోడ్లపై భారీ టిప్పర్లతో మట్టి తరలివెళ్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాల దందా కొనసాగిస్తున్నారు.

మట్టి తవ్వకాల గుంతల పక్కకు ఉన్న అక్రమఇటుక బట్టిలో పనిచేసే ధర్మాబాద్ కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గతంలో తవ్వకలగుంతలో నీటి కోసం వెళ్లి మృతి చెందాడు. అలాగే గుంతలలో మూగజీవులు కూడా పడి మృతి చెందాయి. ఇంత జరుగుతున్న కూడా మొరం వ్యాపారస్తులు దీనిని సాకుగా తీసుకొని దర్జాగా మట్టి రవాణా చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా తవ్వకాలు జరుగుతున్న ఆపేవారు లేకపోవడంతో వ్యాపారులు రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు జోరుగా కొనసాగిస్తున్నారు.ఈ అక్రమ వ్యాపారంలో కొందరు ఈ వ్యాపారాన్ని ఉపాధిగా చేసుకొని దర్జాగా సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందులో ప్రధానంగా మండలానికి చెందిన నాయకులు, వ్యక్తులతో పాటు స్తానికులు కొందరు ముఠాగా ఏర్పడిన అర్ధరాత్రి పూట. జేసీబి సహాయంతో దర్భాగా మట్టి తవ్వి సదరు అక్రమార్కులు సమీప ప్రాంతాలలో భారీ మొత్తంలో రాతిపూట టిప్పర్ల ద్వారా మహారాష్ట్రలో జంప్ చేస్తున్నారు. రవాణాను అరికట్టాలని ప్రజాసంఘాల నాయకులు జిల్లా అధికారులకు కోరుతున్నారు.

# -మహిళ మణులు.. స్ఫూర్తినిచ్చే ఘణులు..

## -ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించిన నేతాజీ వాకర్స్





మణుగూరు, మార్చి 08 (భారతశక్తి) : మహిళ మణులు స్ఫూర్తినిచ్చే ఘణులని, నేల నుండి నింగికెగిరే వరకు మహిళలు రాణిస్తున్నారని శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ అధినేత ఎన్ విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కో ఎడ్యుకేషన్ హై స్కూల్లో నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మణుగూరు జెడ్పి కో ఎడ్యుకేషన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి నాగశ్రీ, రామానుజవరం జెడ్పి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు యశోద, మిషన్ భగీరథ ఏఈ అరుంధతి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అంజిత, ఏఎస్ఐ శాంతి, సాంబయిగూడెం జెడ్పి హై స్కూల్ ఉపాధ్యాయురాలు సుజాత, మణుగూరు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు స్వరూపారాణి, రాధిక కాన్సెప్ట్ స్కూల్ ఉపాధ్యాయురాలు సంధ్యలకు నేతాజీ వాకర్స్ పుష్పగుచ్చాలు అందించి శాలువతో సత్కరించారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మగవారికి దీటుగా రాణిస్తున్నారని కొనియాడారు. వివక్షకు గురికాకుండా, ఎటువంటి భయాందోళనలకు తావులేకుండా స్వేచ్ఛగా కలలు సాకారం చేసుకున్నప్పుడే మహిళలకు నిజమైన సాధికారత లభించినట్లునని మహిళ మణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ శంకర్, కురిమెల్ల శ్రీనివాసరావు, రామిరెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, కంపాటి రాజేంద్రప్రసాద్, కనుకు రమేష్, మాలోత్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళా సంతోషమే దేశ భవిష్యత్ కు నాంది: బిజెపి రాష్ట్ర నాయకురాలు సుజాతా రెడ్డి



కరీంనగర్, మార్చి 8(భారత శక్తి): అమ్మ స్వచ్ఛంద సంస్థ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ పి సుజాత రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. శనివారం హౌసింగ్ చౌరస్తా లో గల శ్రీ గాయత్రి బంకేట్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్బంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించి, పలు అంశాల పైన మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించుకోవడం జరిగింది. అనంతరం సుజాత రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బాగుండాలంటే మహిళా లోకం సంతోషంగా ఉంటేనే సాధ్యం అవుతుందన్నారు. అనంతరం తెలంగాణ సాంప్రదాయాలు ఉట్టిపడేలాగా భరతనాట్యము కూచిపూడి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మహిళలు ఉల్లాసంగా ఉత్సాహంగా అడి పడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, సావిత్రి, కొత్తిరెడ్డి సుజాత రెడ్డి, తులసి, రమ, అమితారావు, కొండూరి పద్మ, అనిల్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# బండిని ప్రసన్నం చేసుకోవడానికే మంత్రి పొన్నంపై విమర్శలు: జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ ఆంజనేయులు గౌడ్

కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):మాజీ మేయర్ వై. సునీల్ రావును చూసి పూటకో రంగులు మార్చే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందనీ, అంతకంటే అధ్వానంగా పార్టీలు మారే నీకు మంత్రి పొన్నం ప్రభాకర్ ను, కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కాదనీ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ మండిపడ్డారు. మాజీ మేయర్ సునీల్ రావు కంద్ర మంత్రి బండి సంజయ్ ని ప్రసన్నం చేసుకోవడానికి బజన చేస్తూ మంత్రి పొన్నంపై, కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేస్తున్నాడనీ విమర్శించారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రినీ ప్రసన్నం చేసుకోవడానికి తప్ప అంతకుమించి ఏమీ లేదని ఏద్దేవా చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 15వేల పైగా ఓట్లు చెడిపోవడం కారణంగా బిజెపి అభ్యర్థి గెలిచాడని చెప్పారు.. గత అసెంబ్లీ ఎలక్షన్స్ లో 119 నియోజకవర్గాలకు గాను కేవలం ఎనిమిది చోట్ల మాత్రమే బిజెపి అభ్యర్థులు గెలిచారనీ,అది మర్చిపోయిన మాజీ మేయర్ సునీల్ రావు సంజయ్ ని ప్రసన్నం చేసుకోవడానికి ప్రగల్భాలు పలుకుతున్నాడనీ చెప్పారు.నగర మేయర్ గా పనిచేసిన కాలంలో కరీంనగర్ స్మార్ట్ సిటీలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసుల నుండి బయటపడడానికి బండి సంజయ్ కాళ్లు పట్టుకొని బిజెపిలోకి పోయిన మాజీ మేయర్ సునీల్ రావు, కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేస్తున్నాడనీ ఆరోపించారు. సొంత బిజెపి పార్టీలో



ఉన్న కార్పొరేటర్లు మేయర్ సునీల్ రావును వ్యతిరేకిస్తున్న మాట నిజం కాదా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి ప్రదాత పొన్నం ప్రభాకర్ అని,2009 నుంచి 2014 ఎంపీగా ఉన్నప్పుడే వరంగల్ నుండి జగిత్యాల వరకు ఫోర్ లైన్లు రహదారి నిర్మాణం చేపట్టిన మాట నిజం కాదా? అని గుర్తుచేశారు. బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రి అయి ఏం చేశాడో ప్రజలకు తెలియజేయాలని ప డిమాండ్ చేశారు.

సునీల్ రావు మాటలను చూసి కరీంనగర్ ప్రజానీకం నవ్వుతున్నారని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి బాబు, మాజీ కార్పొరేటర్ టేల భూమన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, కొలగాని అనిల్, బండిపెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మేయర్ సునీల్ రావుకు మంత్రి పొన్నంను విమర్శించే అర్హతలేదు: అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి



కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):భారతీయ జనతా పార్టీలో నీ స్థానం ఏంటనీ, ఊసరవెల్లిలా క్షణానికో రంగు మార్చినట్టు పార్టీలు మారే నీకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించే అర్హత లేదనీ అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ఖండించారు.కాంగ్రెస్ పార్టీని గానీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను విమర్శించే ముందు నీ రాజకీయ ప్రస్థానం ఎక్కడ మొదలైందో తెలుసుకోవాలని హితవుపలికారు.. శనివారం మంకమ్మతోటలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఏ పార్టీ ద్వారా ఈరోజు రాజకీయంలో ఎదిగావు మర్చిపోయి తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టినట్టి,కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి అధికారం కోసం పార్టీలు మారే నీకు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ విమర్శించే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ ద్వారా పదవులన్నీ అనుభవించి టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి పెల్లి ఆ పార్టీ అధికారం కోల్పోగానే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలో చేరిన నీకు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ విమర్శిస్తే సహించేది లేదన్నారు.పార్టీలో పదవులు వస్తాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ మెప్పుకోసం విమర్శలు చేస్తున్నావని ప్రజలందరికీ తెలుసనీ, కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మరని సంగతి గుర్తుంచుకోవాలని సూచించారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో మా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఈ ఎన్నికల్లోనే కాదు. గతంలో జరిగిన ఎన్నికల్లో కూడా మేము అభ్యర్థిని నిలబెట్టలేదని,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు విషయంలో ఉపాధ్యాయులకు వదిలిపెట్టడం జరిగిందని చెప్పారు.కాంగ్రెస్ ఎన్నడూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనలేదని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఉపాధ్యాయ సంఘాలకే ఆ పదవిని వదిలిపెట్టధం జరుగుతుందని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అభ్యర్థి విజయం సాధించడానికి బి ఆర్ ఎస్ పార్టీతో బిజెపి లోపాయి కారి ఒప్పందంతోనే ఆ పార్టీ అభ్యర్థిని నిలబెట్టలేదన్న సంగతి నగర ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. మంత్రివర్యులు పైన అర్థరహితమైన విమర్శలు మానుకోవాలని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో పాలక వర్గ సభ్యులు ముక్క భాస్కర్, మార్క రాజు, బొమ్మ రాతి సాయికృష్ణ, నాగుల సతీష్, విద్యాసాగర్, వంగాల విద్యాసాగర్ లక్ష్మణ్ రాజు, మడుపుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారికత దిశగా అన్ని రంగాలలో మహిళలకు సింగరేణి ప్రోత్సాహం : ఏరియా జిఎం దుర్గం రా%శీ%చందర్

మణుగూరు, మార్చి 08 (భారతశక్తి): సింగరేణి ఆధ్వర్యంలో ఇల్లందు క్లబ్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏరియా జియం దుర్గం రామచందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళా సాధికారికత దిశగా మహిళలను అన్ని రంగాల్లో సింగరేణి సంస్థ ప్రోత్సహిస్తోందని సింగరేణి అధికారులుగా, కార్మికులుగా ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలియజేశారు.



ఒకప్పుడు భూగర్భ గనులో మహిళలు దిగి పని చేయాలంటే భయపడే వారని కానీ నేడు అధికారులుగా కార్మికులుగా కూడా భూగర్భ ఘనులతో పాటు అని విభాగాలలో పనిచేయటానికి మహిళలు ముందుకు రావడం మహిళా చైతన్యానికి శక్తికి ప్రతీక అని ఆయన కొనియాడారు. ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ... భూదేవికి ఉన్నంత ఓపిక మహిళకు ఉంటుందని అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో అన్ని రంగాలలో మహిళలు పురోగతి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఎకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఎకౌంట్స్ ఆఫీసర్ గోళ్ళ సంధ్య, పాల్వంచ కేటీపీఎస్ ఇంజనీర్ ప్రముఖ యోగ శిక్షకురాలు సంగీత పవిత్ర వార్, అతిథుల చేతుల మీదుగా పుష్పగుచ్ఛం శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. మొబీనా బృందం నృత్య ప్రదర్శనలు, అందర్నీ అలరించాయి, ఎండి యూసఫ్ రచించిన మహిళ స్వీయ రక్షణ నాటిక అందర్నీ ఆలోచింపజేయగా ఇల్లందు లేడీస్ క్లబ్ ప్రదర్శించిన మతిమరుపు ఆరాధన నాటిక ఎంతో హాస్య భరితంగా కొనసాగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏరియా సింగరేణి యాజమాన్యం నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు, నాటికలు నృత్య ప్రదర్శన కళాకారులకు వేదికపై అతిథులు ఆహ్వానితుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. మణుగూరు ఓసి ట్రైనింగ్ సంక్షేమ అధికారిని సాయి శ్వేత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం డి. శ్యాంసుందర్, ఏజియఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసి ప్రాజెక్టు అధికారి బి శ్రీనివాసచారి, కొండాపురం భూగర్భగని ప్రాజెక్టు అధికారి పి వీరభద్రరావు, డిజిఎం(పర్సనల్) అధికార ప్రతినిధి సలగల రమేష్, డిజిఎం(ఎఫ్అండ్ఏ) ఎం. అనురాధ, గుర్తింపు సంఘం నాయకులు, యువతులు మహిళలు పాల్గొన్నారు.

# సునీల్ రావు మొదలు బిజేపి లో ఉన్న అసమ్మతి వాదుల గురించి తెలుసుకో : సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి,బిఆర్ఎస్ ఒక్కటైనా నైతికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించాడని, ఓటర్లకు అవగాహన కల్పించి ఉంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 5 వేల పైన మెజారిటీ తో గెలిచే వాడని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత ఓట్ల గురించి చిన్న చిన్న తప్పుల వల్ల ఓటు చెల్లకుండా పోతుందని తెలియక పోవడం వల్ల 28 వేల ఓట్లు వృధా అయ్యాయని అందులో సగానికి పైగా కాంగ్రెస్ అభ్యర్థి కి చెందినవే ఉన్నాయని అన్నారు. మెజారిటీ ఓటర్ల తీర్పు కాంగ్రెస్ అభ్యర్థి వైపు ఉన్నా సాంకేతికంగా ఓటమి పాలు కావడం జరిగిందని దీనికి బిజెపి నాయకులు విర్ర వీగడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ఓటర్లు ఈవీఎం లకు అలవాటు పడ్డారని ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేరుకు ఎదురుగా కొంతమంది 01 అని ఓటర్ లిస్టులో 2 వ స్థానంలో ఉండడం వల్ల 02 అని రైట్ గుర్తు పెట్టి ఇలా దాదాపు 15 వేలకు పైచిలుకు ఓట్లు చెల్లని ఓట్లు వేశారని వీరందరూ కూడా కాంగ్రెస్ పార్టీ కి మద్దతు గానే వేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీలో సమన్వయం గురించి సునీల్ రావు మాట్లాడడమేంటని కొత్తగా బిజెపిలో చేరిన మొదలు ఆ పార్టీలో ఉన్న అసమ్మతి వాదుల గురించి తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు.

సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే స్థాయి సునీల్ రావుది కాదని రొటీన్ పర్యటనలో భాగంగా ప్రజలకు కులగణన గురించి,ఎస్సి వర్గీకరణ గురించి పలు అభివృద్ధి కార్యక్రమాల పై ప్రజలకు వివరించడానికి ముఖ్యమంత్రి పర్యటన చేశారని అదే సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున వాటి గురించి మాట్లాడారు అంతేగాని ప్రత్యేకించి ఎమ్మెల్సీ ఎన్నిక గురించి ముఖ్యమంత్రి పర్యటన చేయలేదని పేర్కొన్నారు. బిజేపీ కి బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని ఆరోపించారు. ఈ సమావేశంలో కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,అర్ష మల్లేశం,నగేష్ ముదిరాజ్ జీడి రమేష్,దండి రవీందర్,దన్న సింగ్, మామిడి సత్యనారాయణ రెడ్డి,కుర్ర పోచయ్య,చాంద్ పాషా,మహమ్మద్ భారీ, బషీర్,వాడి వెంకట్ రెడ్డి,ఆంజనేయులు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత మన అందరి బాధ్యత: వశిష్ఠ విద్యా సంస్థల అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 08: మహిళల హక్కులను గౌరవించడంతో పాటు, వారు సాధికారత సాధించేలా చూడడమనందరి బాధ్యత అని వశిష్ఠ విద్యా సంస్థల అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని వశిష్ఠ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు సమాజ శ్రేయస్సు కోసం కూడా పాటు పడుతున్నారని కొనియాడారు.

విద్యార్థినులు ప్రభుత్వాలు అమలు చేస్తున్న మహిళాభివృద్ధి పథకాలను ఉపయోగించు కోవాలని చెప్పారు. ఆత్మ విశ్వాసంతో, ధైర్యంగా ముందడుగు వెయ్యాలన్నారు.

అనంతరం కళాశాలలో పనిచేస్తున్న మహిళా అధ్యాపకులను శాలువా, బొకె లతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అఖిలేష్ కుమార్ సింగ్, వైస్ ప్రిన్సిపల్ శశిధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి చేరుకోవాలి : జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి

కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):మహిళలు ప్రస్తుత రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని, భారత దేశానికి మహిళా ప్రధానిని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మహిళా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి చెప్పారు..శనివారంఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగానగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకొన్నారు...ముందుగా మహిళా కాంగ్రెస్ నాయకురాల్లతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. మహిళా దినోత్సవాన్ని పుస్కరించుకొని భారత నారిశక్తి అంతర్జాతీయ అవార్డు గ్రహీత, గాయని కృష్ణవేణి, మహిళా ఆటో డ్రైవర్ ఉనాదేవిలను శాలువాలతో సత్కరించి సిల్డులను బహుకరించారు అనంతరం సత్య ప్రసన్నా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మొట్టమొదటిగా మహిళల సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందనీ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరిన నెల రోజుల్లో ప్రవేశపెట్టిన ఉచిత బస్సుతో చాలామంది మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారనీ తెలియజేశారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 1200 రూపాయలు ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకే అందజేసి మధ్యతరగతి మహిళల కుటుంబాలలో ఆనందాన్ని నింపినారన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తుతో చిన్న చిన్న పరిశ్రమలు నడుపుకునే మహిళలు లాభాలు గడిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారనీ, ప్రధానంగా నేడు మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో 150 బస్సులను మహిళల ద్వారా




నడిపించాలని నిర్ణయం హర్షించదగ్గదని చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా కాంగ్రెస్ పక్షాన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారం ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అంతరిక్షంలో అడుగు పెట్టే స్థాయికి ఎదిగినారనీ , రాజకీయ రంగంలో మహిళలు అత్యున్నత స్థాయికి ఎదగాలి ఇంకా రాజకీయ వేదికలలో మహిళలకు సముచిత స్థానం లభించడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు వారివారి స్థానాన్ని వారు కాపాడుకోవడానికి శ్రమించాలనీ, మహిళా చట్టాలను పటిష్టంగా అమలుపరిచే బాధ్యతలను చేపట్టే స్థాయికి మహిళలు చేరుకున్నప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు వెన్నం రజతా రెడ్డి, జిల్లాలోని మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



వరంగల్ బ్యూరో(భారత శక్తి)మార్చి8:ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ వేడుకల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు పరిపాలన విభాగం మహిళా అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లోఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత ఓపి :డాక్టర్.ఎన్. శశికాంత్, స్వప్న

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 08: స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మార్చి 08 నుండి 14 వరకు స్త్రీలకు మాత్రమే ఉచిత ఒపి ఉంటుందని డాక్టర్ శశికాంత్ స్వప్న అన్నారు ఈ అవకాశాన్ని జిల్లా కేంద్రంలోని ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.(చూడబడును (ఫ్రీ ఒపి) ఉంటుందని మరియు గైనకాలజి స్పెషలిస్టు డాక్టర్ ఎన్. అరుణ. (ఎంబిబిఎస్. డి ఎన్ బి - ఓబిజీ మరియు గైనకాలజి) గైనకాలజి చికిత్సలు నెలసరి సమస్యలు,అధిక రుతుస్రావం,వైట్ డిశ్చార్జ్,మూత్ర సంబంధిత సమస్యలు,ఫ్యామిలీ ప్లానింగ్, మెనోపాస్,వెజైనల్ హిస్టరెక్టమీ,ట్యూబెక్టమీ,ఫైబ్రాయిడ్ గడ్డలు,ఓవరీ గడ్డలు,నీటి బుడగలు,హార్మోన్ సమస్యలు మొదలగునవి.ఇన్ఫెర్టిలిటీ ల్యాబ్ పరీక్షలల్లో 50% డిస్కౌంట్ 24 గంటల సర్వీస్,24 గంటలు అందుబాటులో ఉండే ఏకైక హాస్పిటల్, స్వప్న మల్టి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్, స్తూపం ఎదురుగా, డాక్టర్స్ లేన్, నిర్మల్. అపాయింట్మెంట్ కొరకు8886806661, 9104104108లలో సంప్రదించి నమోదు చేసుకోవాలని డాక్టర్ శశికాంత్ స్వప్న అన్నారు.




# మహిళలు ఏ రంగంలో ఉన్నా..గౌరవం పెరిగేలా పనిచేయాలి:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):మహిళలు ఉన్నత చదువులు చదివి, ఆర్థిక ప్రగతి సాధిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని.. బాలురతో సమానంగా బాలికలను పెంచి ఉన్నత చదువులు చెప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు వస్తాయని.. ఎంత కష్టమైనా ఉన్నత చదువులు చదవాలని బాలికలకు సూచించారు. మహిళలు ఏ రంగంలో ఉన్న బాధ్యతలు మర్చిపోవద్దని.. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఇంటి పనులు, ఉద్యోగ విధులతో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.ఉన్నత చదువులు, ఆర్థిక స్వేచ్ఛ మహిళల సొంతమైతే సాధికారత సాధ్యమవుతుందన్నారు. సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్మి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ప్రవర్తన నేర్పుతున్నామన్నది తల్లిదండ్రుల పై ఆధారపడి ఉంటుందన్నారు.మంచి, చెడు చెప్పి విచక్షణ కల్గిన పిల్లలుగా తీర్చిదిద్దాలన్నారు.రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శోభారాణి మాట్లాడుతూ ఎవరు వస్తారని ఎదురు చూడకుండా మనకు మనం ఎదగాలన్నారు.బాలికల హక్కులు, మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న చట్టాలను వివరించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేసి జిల్లా కలెక్టర్ ను వివిధ శాఖల ఉన్నతాధికారులు సన్మానించారు.శ్రీనిధి రుణాల్లో పనితీరు కనబరిచినందుకు జమ్మికుంట, హుజురాబాద్ పట్టణ సమాఖ్య అధ్యక్షురాళ్లకు సర్టిఫికెట్, మెమోంటో అభినందించారు.ఈ సందర్భంగా బాలభవన్ చిన్నారులు , వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు, యోగ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.అనంతరం వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులను కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,జిల్లా అదనపు వైద్యాధికారి సుజాత, మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూప రాణి, సీడీపీఓలు అధికారులు పాల్గొన్నారు.



# రవీంద్ర జడేజా విలువ మాకు తెలుసు..

# అతను భారత క్రికెట్‌కు ఎంతో కీలకం: గంభీర్





2 భారత ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ (%+ఖుఝుఎ +ఖుఎఎష్ట్రఅతీ%) ప్రశంసలు కురిపించాడు. జడేజాను తక్కువ అంచనా వేస్తున్నారని, కానీ అతను ప్రపంచంలోని బెస్ట్ ఆల్‌రౌండర్లలో ఒకడని కొనియడాడు. అయితే జడేజా విలువ భారత డ్రెస్సింగ్ రూమ్‌కు తెలుసని గంభీర్ పేర్కొన్నాడు. 'రవీంద్ర జడేజా (%=ఖజఅఅనతీఖ ఝీుఎవయిఖు%) గురించి మనం ఎప్పుడూ పెద్దగా మాట్లాడమని నేను అనుకుంటున్నాను. అతను మూడు ఫార్మాట్లలో భారత క్రికెట్‌కు ఎంతో సేవ చేశాడు. జడేజా భారత క్రికెట్‌కు ఎంతో కీలకం. బ్యాటర్‌గా, బౌలర్‌గా మాత్రమే కాదు ఫీల్డర్‌గానూ అదరగొడుతున్నాడు. ప్రస్తుతం ప్రపంచంలోని టాప్ ఆల్‌రౌండర్ల జడేజా ఒకడు. అతని విలువ డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న మాకు తెలుసు. జడేజా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండటం ఎంత ముఖ్యమో మాకు తెలుసు' అని గంభీర్ వివరించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ లో జడేజా అదరగొడుతున్నాడు. మిడిల్ ఓవర్లలో అతను కీలకంగా మారుతున్నాడు. ఎక్కువగా వికెట్లు పడగొట్టకున్నా పరుగులు కట్టడి చేస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో 4.78 ఎకానమీతో నాలుగు వికెట్లు పడగొట్టాడు.

అవన్నీ పట్టించుకోం

ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ (%ూాఇఖతీ ్రాఫ్‌వత్రీ%)ను గత కొన్ని మ్యాచ్‌లుగా ఐదో స్థానంలో ఆడిస్తున్నారు. అతను కీలకమైన పరుగులు చేస్తూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నాడు. అక్షర్‌ను ఐదో స్థానంలో పంపడాన్ని కొంతమంది మాజీలు తప్పుబడుతున్నారు. దీనిపై గంభీర్ స్పందించాడు. 'ఎవరేం చెప్పినా వేం పట్టించుకోమని ఇంతకు ముందే సమాధానమిచ్చాము. అక్షర్ పటేల్ నాణ్యమైన ఆటగాడని నేను భావిస్తున్నాను. క్రికెట్ అంటే ఇలాగే ఆడాలి. ఈ విధంగానే ముందుకు వెళ్తాం. అక్షర్‌లో ఉన్న సత్తా మాకు తెలుసు. అతడిని ఐదో స్థానంలోనే కొనసాగిస్తాం. తద్వారా అతడు మరింత రాణిస్తాడు' అని గంభీర్ పేర్కొన్నాడు. కేఎల్ రాహుల్ (%ఖూ =ఖష్ట్రబత్రీ%)ను ఆరో స్థానంలో పంపడంపై కూడా భారత కోచ్ మాట్లాడాడు. ఏ స్థానంలో ఆడుతున్నామనేది ముఖ్యం కాదని, ఏ మేరకు ప్రభావం చూపతున్నామనేది ముఖ్యమని తెలిపాడు. తుది జట్టులో ఉండటం గురించి మాత్రమే ఆలోచించాలని, జట్టు అవసరాలకు తగ్గట్టుగా నడుచుకోవాలి. కేఎల్ రాహుల్ ఆ పనిని చాలా సంతోషంగా చేస్తున్నాడు' అని గౌతీ అన్నాడు.



# రోహిత్‌ను ప్రశ్నించేందుకు ఆమెకున్న అర్హతలేంటి..?: భజ్జీ మండిపాటు

ఛాంపియన్స్ ట్రోఫీ -2025 సమయంలో టీమిండియా సారథి రోహిత్ శర్మ () ఫిట్‌నెస్‌ను ఉద్దేశిస్తూ కాంగ్రెస్ మహిళా నేత షామా మొహమ్మద్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ కంగారు జట్టును ఓడించింది. దీంతో మరోసారి కెప్టెన్సీ గురించి ప్రస్తావిస్తూ ఆమె రోహిత్‌పై ప్రశంసలు కురిపించారు. షామా తీరుపై స్పందించిన మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ మండిపడ్డారు.

క్రీడలపై సరైన అవగాహన లేకుండా ఆమె రోహిత్‌పై ఈవిధంగా ఎలా మాట్లాడగలరంటూ భజ్జీ ప్రశ్నించారు. "రోహిత్ శర్మ ఫిట్‌నెస్, సారథ్యం గురించి చర్చించుకునే వ్యక్తులు ఉంటారు. కానీ, అతడి ఫిట్‌నెస్‌ని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసిన ఆమెను ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నా. ఆమె బీసీసీఐలో భాగమా..?లేదా ఫిట్‌నెస్‌ను పరిశీలించే ఏదైనా సంస్థలో సభ్యురాలా..? క్రీడల విషయానికి వస్తే అందులో ఆమె సాధించిన విజయాలేంటి..? వీటికి ఆమె సమాధానం చెప్పగలరా..?. ఒక వ్యక్తిని ప్రశ్నించడం ఎంతో సులభం. కానీ, ఇక్కడ ఒక విషయం గమనించాలి. అవతలి వారిపై ఒక వేలు చూపిస్తే అదే సమయంలో.. మిగిలిన నాలుగు వేళ్లు మనల్నే చూపిస్తాయన్న విషయం అర్థం చేసుకోవాలి" అంటూ ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న భజ్జీ.. కాంగ్రెస్ నేతకు గట్టి కౌంటర్ ఇచ్చారు.

అతడు నిస్వార్థపరుడు..

"దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ మైదానంలోకి దిగినప్పుడు ఒక ఆటగాడి పరిస్థితి, అతడు ఎంత ఒత్తిడికి లోనవుతాడనే విషయం మరో క్రికెటర్‌కి మాత్రమే తెలుసు. ఆ ఒత్తిడిని తట్టుకుని జట్టును ముందుకు తీసుకెళ్లే బాధ్యత అతడిపై ఉంటుంది. అదే సమయంలో అతనూ ఆటపై దృష్టిసారించాల్సి ఉంటుంది. ఇది బయట నుంచి చూసేవారికి ఎలా అర్థం అవుతుంది..?రోహిత్ శర్మ దేశం కోసం ఎంతో శ్రమిస్తాడు. అతడు నిస్వార్థపరుడు. తన ప్రయోజనాల కంటే జట్టుకే ప్రాధాన్యమిస్తాడు. అతడి లాంటి సారథి ఉండడం గొప్ప విషయం" అంటూ ప్రశంసలు కురిపించారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్.. టీమ్‌ఇండియా ఆ ఇద్దరితో జాగ్రత్తగా ఉండాలి: దినేశ్ కార్తిక్

ఆసక్తికరంగా సాగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ సమరం తుది అంకానికి చేరింది. ఆదివారమే ఫైనల్ మ్యాచ్ జరగనుంది. దుబాయ్ వేదికగా జరిగే ఈ హైవోల్టేజీ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ తలపడనున్నాయి. వరుసగా మూడోసారి ఫైనల్‌కు చేరిన టీమ్‌ఇండియా ఈసారి ఎలాగైనా టైటిల్‌ను దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు, న్యూజిలాండ్ జట్టు స్టార్ ఆటగాళ్లతో బలంగా కనిపిస్తోంది. దీంతో మ్యాచ్ హోరాహోరీగా సాగడం ఖాయం! ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియాకు భారత మాజీ వికెట్‌కీపర్ దినేశ్ కార్తికకీలక సూచన చేశాడు. కివీస్ జట్టులోని కేన్ విలియమ్సన్, మిచెల్ శాంట్నర్‌లతో భారత్ జాగ్రత్తగా ఉండాలన్నాడు. టోర్నీలో ఇప్పటివరకు టీమ్‌ఇండియా ఆధిపత్యాన్ని కొనసాగించిందని, అయితే న్యూజిలాండ్ టాప్ ఆర్డర్‌ను.. ముఖ్యంగా విలియమ్సన్‌ను తక్కువ అంచనా వేయవద్దని హెచ్చరించాడు. స్పిన్‌కు అనుకూలించే దుబాయ్ పిచ్‌పై శాంట్నర్ ప్రభావం చూపిస్తాడని, అతని బౌలింగ్‌లో భారత బ్యాటర్లు జాగ్రత్తగా ఆడాలని డీకే సూచించాడు.

'నేను కేన్ విలియమ్సన్ విషయంలో ఆందోళన చెందుతున్నా. ఎందుకంటే అతను క్రీజులో పాతుకుపోయి మిడిల్ ఓవర్లలో చక్కగా బ్యాటింగ్ చేయగలడు. శాంట్నర్ నుంచి కూడా ముప్పు పొంచి ఉంది.



# 'ఛాంపియన్స్' సమరం.. అన్ని లెక్కలు తేలుద్దామా

ఛాంపియన్స్ ట్రోఫీ ముగింపునకు చేరుకుంది. టీమ్ ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఆదివారం జరగనున్న ఫైనల్ పోరులో విజేత ఎవరో తేలనుంది. టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచుల్లోనూ విజయాలు సాధించి భారత్ ఫైనల్ చేరుకుంది. మరోవైపు 50 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి న్యూజిలాండ్ ఫైనల్ పోరుకు సిద్ధమైంది. ఇంతకు ముందు గ్రూప్ దశలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో టీమ్‌ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లకు 249 పరుగులు చేసింది. తర్వాత ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం సెమీస్‌లో 49.3 ఓవర్లకు 264 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌటైంది. టీమిండియా 48.1 ఓవర్లకు 6 వికెట్లు నష్టపోయి 267 పరుగులు చేసి ఆసీస్ మీద విజయం సాధించి... ఫైనల్‌కు దూసుకుపోయింది.

టీమిండియా కొత్త వ్యూహం

భారత్ గ్రూప్ దశలో కివీస్‌పై విభిన్నమైన బౌలింగ్ ప్లాన్‌తో బరిలోకి దిగి విజయం సాధించింది. తొలి రెండు మ్యాచుల్లో ముగ్గురు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్లతో ప్రత్యర్థి మీద బౌలింగ్ అటాక్ చేసింది. న్యూజిలాండ్, సెమీస్ (ఆస్ట్రేలియాతో) మ్యాచుల్లో ఇద్దరు పేసర్లు, నలుగురు స్పిన్నర్లతో వ్యూహరచన మార్చింది. కివీస్‌తో మ్యాచ్‌కు ముందు వరకు క్రికెట్ విశ్లేషకులు ఈ నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే తమ ప్లానింగ్ పక్కా హిట్ అని నమ్మిన రోహిత్ అండ్ టీమ్.. రెండు మ్యాచుల్లోనూ అదే ఆచరణలో పెట్టి అదరగొట్టింది. ఇప్పుడు ఫైనల్ మ్యాచ్‌లోనూ నలుగురు స్పిన్నర్ల వ్యూహమే అనుసరించనుంది.

భారత్ దారిలో కివీస్?

ఫైనల్ మ్యాచ్‌లో కివీస్ కూడా ఆసీస్ మాదిరే భారత్ వ్యూహాన్ని అనుసరిస్తుందా? అనే చర్చ జరుగుతోంది. తుది పోరు కోసం న్యూజిలాండ్ కూడా నలుగురు స్పిన్నర్లను ఆడించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం జట్టులో ఫుల్ టైమ్ స్పిన్నర్లుగా శాంట్నర్, బ్రేస్‌వెల్ మాత్రమే ఉన్నారు. రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్ ఉన్నా వాళ్లు పార్ట్ టైమర్లు మాత్రమే. ఈ నేపథ్యంలో మార్క్ చాప్‌మన్‌ను తీసుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే భారత్‌కు కాస్త ఇబ్బందులు తప్పవు. ఎందుకంటే ఇటీవల కాలంలో మన బ్యాటర్లు స్పిన్ విషయంలో ఇబ్బంది పడుతున్నారు. అయితే పిచ్ బట్టి తుది నిర్ణయం ఉంటుంది.

'పేస్' చేయగలమా!

గాయం తర్వాత టీం లోకి వచ్చిన షమీ ఇంకా పూర్తి రిథమ్‌లో కనిపించడం లేదు. ఇప్పటికీ మైదానంలో అప్పుడప్పుడు కాస్త ఇబ్బందిగానే కదులుతున్నాడు. టోర్నీలో ఇప్పటివరకు 8 వికెట్లు తీసినా తన స్థాయి బౌలింగ్ ప్రదర్శన ఇంకా రాలేదు. హార్దిక్ పాండ్య ఒక మ్యాచులోనే తన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. దానికితోడు వరుసగా చిన్నపాటి గాయాలపాలవుతున్నాడు. నలుగురు స్పిన్నర్ల కాంబినేషన్‌లో వెళ్లాల్సి వస్తే ఈ ఇద్దరూ పేస్ భారాన్ని మోయాలి. అంటే ఇద్దరూ తమ బెస్ట్ బయటకు తీసుకురావాలి.

తిప్పితేనే తిప్పలు తప్పేది!

న్యూజిలాండ్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో స్పిన్నర్లు బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టారు. వరుణ్ చక్రవర్తి 5 వికెట్ల ఫీట్ కూడా సాధించాడు. కానీ సెమీస్‌లో స్పిన్నర్లు ఆ స్థాయిలో రాణించలేదు. పిచ్ సహకారం కూడా ఓ కారణమైనా.. ప్రభావం అయితే పెద్దగా కనిపించలేదు. ఫైనల్‌లో టీమ్‌ఇండియా గెలవాలంటే స్పిన్నర్లు మరోసారి మాయ చేయక తప్పదు. మంచి ఫామ్‌లో కనిపిస్తున్న కివీస్ సెంచరీ వీరులు రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్‌ను వేగంగా చుట్టేయాలి. లేదంటే వాళ్ల బ్యాటింగ్ బీభత్సం రెండో సెమీస్‌లో ఇప్పటికే మనం చూశాం కూడా.

రో-కో ఏం చేస్తారు?

రోహిత్ శర్మ రిథమ్‌లోనే కనిపిస్తున్నాడు కానీ ఓ మోస్తారు ఇన్నింగ్స్ కూడా అతని నుంచి రావడం లేదు. టోర్నీలో నాలుగు మ్యాచుల్లో అతని హయ్యెస్ట్ స్కోరు 41 అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. బాకీ పడ్డ ఆ భారీ ఇన్నింగ్స్ ఫైనల్ అయితే టీమ్ ఇండియాకు కప్ గ్యారెంటీ. అలాగే ఈ టోర్నీ తర్వాత వన్డేలకు రిటైర్మెంట్ ఇస్తాడనే వార్తలు వినవస్తున్న వేళ ఘనమైన ముగింపు రావాలి అని ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ కోరిక. ఇక విరాట్ ఫామ్‌లోకి వచ్చేశాడు. పిచ్‌ల ప్రభావమో ఏమో.. మునపటి వేగం కనిపించడం లేదు. మోటివేషన్ బలంగా ఉంటే విరాట్ విశ్వరూపం మనం చూడొచ్చు అని గత అనుభవాలు చెబుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కి మించిన మోటివేషన్ ఏముంటుంది. కాబట్టి కోహ్లీ నుంచి ఆ ఫాస్ట్ ఇన్నింగ్స్ ఇదే అవ్వాలి.

ఇక శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్ బ్యాటింగ్‌లో మంచి టచ్‌లో ఉన్నారు. 2000లో కెన్యా వేదికగా నిర్వహించిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియాను కివీస్ ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది. మళ్లీ 25 సంవత్సరాల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఇరు జట్లు తలపడుతున్నాయి. ఆ ప్రతీకారం ఎలానూ ఉంటుంది. కాబట్టి ఈ ఫైనల్ చాలా లెక్కలు తేల్చాల్సి ఉంది.

# టీమ్‌ఇండియా తుది జట్టులో మార్పు.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఎవరో చెప్పిన రవిశాస్త్రి

‌: ఛాంపియన్స్ ట్రోఎతుది సమరానికి రంగం సిద్ధమైంది. టోర్నీలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన భారత్, న్యూజిలాండ్ ఆదివారం జరిగే ఫైనల్‌లో తలపడనున్నాయి. దుబాయ్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు వ్యూహాలు రచిస్తున్నాయి. గత రెండు ఫైనల్స్‌లో చేదు అనుభవాలను ఎదుర్కొన్న టీమ్‌ఇండియా.. ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీని సాధించాలనుకుంటోంది. మరోవైపు, కేన్ విలియమ్సన్, టామ్ లేథమ్, డారిల్ మిచెల్, కాన్వే, మిచెల్ శాంట్నర్ వంటి స్టార్ ఆటగాళ్లతో న్యూజిలాండ్ టీమ్ పటిష్టంగా ఉంది. ఫైనల్ మ్యాచ్‌కు పిచ్‌ను బట్టి టీమ్‌ఇండియా తుది జట్టులో మార్పు ఉండొచ్చని భారత మాజీ కోచ్ రవిశాస్త్రి ( అభిప్రాయపడ్డాడు. న్యూజిలాండ్ ప్లేయింగ్ %శ×%లోనూ మార్పులు ఉండే ఛాన్స్ ఉందన్నాడు. లీగ్ దశలో కివీస్, ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్‌లో టీమ్‌ఇండియా ఒకే తుది జట్టుతో ఆడి గెలిచిన విషయం తెలిసిందే.

'భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ పిచ్ టోర్నీలో మేం చూసిన వాటిలో అత్యుత్తమమైనది. పిచ్‌ను బట్టి ఫైనల్ మ్యాచ్‌కు ఇరుజట్లలో ఏదైనా మార్పు ఉన్నా నేను ఆశ్చర్యపోను. దుబాయ్‌లో ఫైనల్ మ్యాచ్‌కు పిచ్‌ను సిద్ధం చేయడానికి ఐదు రోజుల సమయం లభించింది. 280-300 మధ్య పరుగులు రాబట్టేలా పిచ్ తయారుచేసి ఉండొచ్చు. పిచ్‌కు అనుగుణంగా తుది జట్టు ఎంపిక ఉంటుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఆల్‌రౌండర్‌కు వస్తుందనుకుంటున్నా. భారత్ నుంచి అక్షర్ పటేల్ లేదా రవీంద్ర జడేజాకు..



# 'ఎక్స్'లో లైక్ కొట్టాలన్నా.. పోస్టు పెట్టాలన్నా చెల్లించాల్సిందే!

ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పలు మార్పులు తీసుకొచ్చిన ఎలాన్ మస్క్.. తాజాగా మరో కొత్త విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. బాట్‌ల నివారణ కోసమే దీన్ని తీసుకొస్తున్నట్లు వెల్లడించారు.



సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టులకు ఛార్జ్ చేయడానికి ఎలాన్ మస్క్ సిద్ధమయ్యారు. మైక్రోబ్లాగింగ్ సైట్‌లో కొత్త యూజర్లు చేసే పోస్ట్‌తో పాటు, లైక్, రిప్లయ్, బుక్‌మార్క్ చేయాలన్నా చిన్న మొత్తంలో ఫీజు చెల్లించాల్సి రావొచ్చని బిలియనీర్ వెల్లడించారు. బాట్స్, నకిలీ ఖాతాల నివారణకు ఇది తప్పకపోవచ్చని సంకేతమిచ్చారు. ఫాలో, బ్రౌజింగ్ ఉచితంగానే చేయొచ్చని కంపెనీ పేర్కొంది.'ఎక్స్ డైలీ న్యూస్' ఖాతా నుంచి వచ్చిన ఓ ప్రశ్నకు బదులిస్తూ మస్క్ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. బాట్‌ల సమస్య నివారణ కోసం ప్రస్తుతం అమల్లో ఉన్న కృత్రిమ మేధ విధానాలు సమర్థంగా పనిచేయట్లేదని తెలిపారు. 'క్యాప్చా' వంటి పరీక్షలను చాలా సులువుగా అధిగమించగలుగుతున్నాయని చెప్పారు. దీంతో ఫీజును తీసుకొస్తామని పేర్కొన్నారు. కొత్త యూజర్లు ఫీజు చెల్లించకపోయినా ఎక్స్‌లో పోస్ట్ చేసేందుకూ అవకాశం ఇస్తామని మరొకరు అడిగిన ప్రశ్నకు మస్క్ (%జుశ్రీశీఅ వీబంఎ%) బదులిచ్చారు. కానీ, అకౌంట్ క్రియేట్ చేసుకున్న తర్వాత కనీసం మూడు నెలలు వేచి చూడాలన్నారు.

ఈ కొత్త విధానం ఎప్పుడు అమల్లోకి వస్తుంది? ప్రపంచవ్యాప్తంగా తీసుకొస్తారా? లేదా? అనే విషయంలో స్పష్టత రాలేదు.అక్టోబర్‌లోనే 'ఎక్స్ సపోర్ట్' దీనిపై అప్‌డేట్ ఇచ్చింది. న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్‌లో కొత్త ఖాతాలకు ఏడాదికి డాలర్ ఛార్జీ వసూలు చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఈ ప్రాంతాలకు చెందిన కొత్త యూజర్లు ఎక్స్‌లో పోస్ట్‌ను చూడగలరు. కానీ, రిప్లై, రీపోస్ట్, కొత్త పోస్ట్ రాయడం వంటి ఆప్షన్లు మాత్రం ఉండవు. దీన్నే ఇప్పుడు ఇతర ప్రాంతాలకూ విస్తరించే యోచనలో మస్క్ ఉన్నారు.

# ఆరోగ్య బీమా రూల్స్‌లో మార్పులు.. పాలసీదారులకు ప్రయోజనం

ఆరోగ్య బీమాకు సంబంధించి బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ కీలక మార్పులు చేసింది. ఆరోగ్య బీమా క్లెయిములకు సంబంధించిన నిబంధనలను సవరించింది. ముందస్తు వ్యాధుల వెయిటింగ్ పీరియడ్, మారటోరియం పీరియడ్‌లను తగ్గించింది. దీంతో ఆరోగ్య బీమా కొనుగోలు చేసినవారికి మరింత ప్రయోజనం చేకూరనుంది.బీమా కొనుగోలు చేసే సమయంలో పాలసీ తీసుకుంటున్న వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని వాకబు చేస్తారు. పాలసీ కవరేజీ ప్రారంభం కావడానికి కొంతకాలం వెయింటింగ్ పీరియడ్ ఉంటుంది. ఈలోపే ఏవైనా అనారోగ్య సమస్యలు (%ూజుఇ%) తలెత్తి బీమా తీసుకున్న వ్యక్తి ఆస్పత్రి పాలైతే అతనికి ఎలాంటి కవరేజీ లభించదు. దీన్నే పీఈడీ వెయిటింగ్ పీరియడ్ అంటారు. ఇంతకుముందు నాలుగేళ్లుగా ఉన్న వెయిటింగ్ పీరియడ్‌ను ఇప్పుడు 3 సంవత్సరాలకు ఐఆర్‌డీఏఐ తగ్గించింది. దీనివల్ల బీమా తీసుకునేవారికి ప్రయోజనం కలుగుతుంది. విదేశీ ప్రయాణ పాలసీలకు ఈ నిబంధన వర్తించదు.ఫ్లిప్‌కార్ట్ సమ్మర్ సేల్.. ఏసీ, ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్లపై ఆఫర్లు

ఆరోగ్య బీమాకు సంబంధించి మారటోరియం పీరియడ్‌ను కూడా ఐఆర్‌డీఏఐ సవరించింది. యాక్టివ్ హెల్త్ ఇన్సూరెన్స్ మారటోరియం వ్యవధిని 8 సంవత్సరాల నుంచి 5 ఏళ్లకు తగ్గించింది. అంటే పాలసీ కొనుగోలు చేసిన తర్వాత 5 ఏళ్ల పాటు క్రమంతప్పకుండా ప్రీమియం చెల్లించినట్లయితే పాలసీ ఒప్పందం



ప్రకారం అన్ని క్లెయిమ్‌లను ఈ నిబంధన కింద బీమా సంస్థ చెల్లించాల్సి ఉంటుంది. ఆరోగ్య బీమా పాలసీ ప్రారంభించినప్పటి నుంచి 36 నెలల వరకు కొన్ని వ్యాధులు, చికిత్సలపై ఎలాంటి కవరేజీ ఉండదు. దీన్నే నిర్దిష్ట వెయిటింగ్ పీరియడ్ అంటారు. ప్రమాదాలు జరిగిన సమయంలో దీనికి మినహాయింపు ఉంటుంది. ఈ కాల వ్యవధి ముగిసిన తర్వాత పాలసీలో పేర్కొన్న చికిత్సలపై కవరేజీ పొందొచ్చు. ఇంతకుముందు ఈ వ్యవధి 4 సంవత్సరాలుగా ఉంది. దీన్ని తాజాగా మూడేళ్లకు తగ్గించారు. నిర్దిష్ట వెయిటింగ్ పీరియడ్‌లోకి వచ్చే వ్యాధులు, చికిత్సల వివరాలను బీమా పాలసీని కొనుగోలు చేసినప్పుడే బీమా సంస్థలు అందిస్తాయి. ఐఆర్‌డీఏఐ చేపట్టిన ఈ మూడు మార్పులు కొత్తగా బీమా తీసుకోనున్న వారితో పాటు, ఇప్పటికే పాలసీ తీసుకున్న వారికి వర్తిస్తాయి.

# ఆసుస్ నుంచి రెండు స్క్రీన్ల ల్యాపీ.. ధర రూ.లక్షన్నర పైనే..!



తైవాన్‌కు చెందిన టెక్నాలజీ సంస్థ ఆసుస్ సరికొత్త ల్యాప్‌ట్యాప్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. ఆసుస్ జెన్‌బుక్ డ్యూ పేరుతో దీన్ని తీసుకొచ్చింది. సాధారణ ల్యాపీలకు ఇది కాస్త భిన్నం. ఇందులో రెండు డిస్‌ప్లేలు ఉంటాయి. అంతేకాదు కీబోర్డును కూడా డీ-అటాచ్ చేయొచ్చు. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్‌తో వస్తున్న ఈ ల్యాపీ విశేషాలేంటో చూసేద్దామా?సాధారణంగా ఉండే ల్యాప్‌ట్యాప్‌ల కంటే కొంచెం వినూత్నంగా ఆసుస్ దీన్ని తీసుకొచ్చింది. అవసరమైనప్పుడు కీబోర్డ్‌ని తీసేసి కింద ఉన్న స్క్రీన్‌ని మరో డిస్‌ప్లేగా వాడుకొనేందుకు వీలుగా దీన్ని రూపొందించింది. అంటే ఈ ల్యాప్‌ట్యాప్‌ను రెండు స్క్రీన్లుగా వాడుకోవచ్చన్నమాట. అంతేకాదు కీబోర్డ్‌ని ల్యాపీ నుంచి వేరు చేయొచ్చు. కావాలంటే తిరిగి అతికించేయొచ్చు. ఈ ల్యాప్‌టాప్ నాలుగు వేరియంట్లలో లభిస్తుంది. ఇంటెల్ కోర్ అల్ట్రా 5 ప్రాసెసర్ ధర రూ.1,59,990, ఇంటెల్ కోర్ అల్ట్రా 7 వేరియంట్ ధర రూ.1,99,990గా కంపెనీ నిర్ణయించింది. ఇంటెల్ కోర్ అల్ట్రా 9 ప్రాసెసర్‌తో రెండు వేర్వేరు కాన్ఫిగరేషన్లతో వస్తున్న ల్యాపీల ధర రూ.2,19,990, రూ.2,39,990గా పేర్కొంది.జొమాటోలో పెద్ద ఆర్డర్లకు ప్రత్యేక ఫ్లీట్ఇక ఫీచర్ల విషయానికొస్తే.. ఈ ల్యాప్‌టాప్‌లో 14 అంగుళాల రెండు లూమినా ఓఎల్‌ఈడీ టచ్‌స్క్రీన్ డిస్‌ప్లే ఇస్తున్నారు. 32జీబీ ర్యామ్‌తో వస్తుంది. 2 టీబీ వరకు స్టోరేజీ సదుపాయం ఉంది. ఇందులో వైఫై 6%జు%, బ్లూటూత్ 5.3, రెండు థండర్ బోల్ట్ 4 పోర్టులు, యూఎస్‌బీ 3.2 జెన్ 1 టైప్-ఎ పోర్ట్, హెచ్‌డీఎంఐ 2.1 పోర్ట్, 3.5%ఎఎ% ఆడియో జాక్ కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. 75%ఔష్త్రతీ% లిథియం పాలిమర్ బ్యాటరీతో వస్తున్న ల్యాపీ 65%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. యూఎస్‌బీ టైప్- సి పోర్ట్ సదుపాయం ఉన్న ల్యాప్‌ట్యాప్ 49 నిమిషాల్లో 60 శాతం ఛార్జి అవుతుందని పేర్కొంది. వీటి విక్రయాలు ఎప్పటినుంచి ప్రారంభం కానుందనే విషయాన్ని మాత్రం కంపెనీ ఇంకా వెల్లడించలేదు.

## జొమాటోలో పెద్ద ఆర్డర్లకు ప్రత్యేక ఫ్లీట్

దిల్లీ: ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో మరో కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. పార్టీలు, చిన్నచిన్న ఈవెంట్లకు ఫుడ్ డెలివరీ చేసేందుకు ప్రత్యేక ఫ్లీట్‌ను ప్రారంభించింది. ఇకపై ఎలక్ట్రిక్ వాహనాల్లో ఈ ఆర్డర్‌ను డెలివరీ చేయనుంది. ఈమేరకు కంపెనీ సీఈఓ దీపిందర్ గోయెల్ కొత్త సేవల వివరాలను ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

దేశంలోనే తొలిసారిగా లార్జ్ ఆర్డర్ ఫ్లీట్‌ను ప్రారంభించినట్లు దీపిందర్ గోయల్ తెలిపారు. 50 మంది వరకు స్నేహితులు/ కుటుంబసభ్యులతో నిర్వహించుకునే పార్టీలు/ ఈవెంట్లకు ఈ ఫ్లీట్ ద్వారా ఫుడ్ డెలివరీ చేయనున్నట్లు చెప్పారు. ఇంతకుముందు పెద్దపెద్ద ఆర్డర్లు తీసుకున్నప్పటికీ.. రెగ్యులర్ ఫ్లీట్ డెలివరీ పార్టనర్లే అందించేవారని చెప్పారు. దీనివల్ల కస్టమర్ల అనుభవం తాము ఆశించిన స్థాయిలో ఉండేది కాదన్నారు. ఈ కొత్త వాహనాలు ఆ సమస్యకు చెక్ పెట్టనున్నాయని చెప్పారు.కౌంటర్‌కు వెళ్లకుండానే ట్రైన్ టికెట్.. యాప్‌తో బుకింగ్ ఎలా..?ఈ వాహనాలను ఇంకా మెరుగుపరచాల్సి ఉందని గోయల్ తెలిపారు. కూలింగ్ కంపార్ట్‌మెంట్లు, టెంపరేచర్‌ను సెట్ చేసుకునేందుకు వీలుగా హాట్ బాక్సులు వంటివి ఏర్పాటుచేయాల్సి ఉందన్నారు.

# లక్ష్య సాధనకు సిప్ మార్గం




స్టాక్ మార్కెట్లో చిన్న మొత్తాలతోనూ మదుపు చేసేందుకు క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) తోడ్పడుతుంది. గతంతో పోలిస్తే ఇప్పుడు సిప్ ద్వారా మదుపు చేసే వారు పెరిగారు. యాంఫీ గణాంకాల ప్రకారం చూస్తే.. గత నెలలో దాదాపు 42.87 లక్షల కొత్త సిప్ ఖాతాలు ప్రారంభమయ్యాయి.స్టాక్ మార్కెట్లో చిన్న మొత్తాలతోనూ మదుపు చేసేందుకు క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) తోడ్పడుతుంది. గతంతో పోలిస్తే ఇప్పుడు సిప్ ద్వారా మదుపు చేసే వారు పెరిగారు. యాంఫీ గణాంకాల ప్రకారం చూస్తే.. గత నెలలో దాదాపు 42.87 లక్షల కొత్త సిప్ ఖాతాలు ప్రారంభమయ్యాయి. జీవితంలోని వివిధ దశల్లో ఆర్థిక అవసరాలు వేర్వేరుగా ఉంటాయి. వీటిని సాధించేందుకు పెట్టుబడులు తప్పనిసరి. ఈ నేపథ్యంలో నెలకు ఎంత మదుపు చేయాలనే విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.ఆర్థిక అవసరాలు వచ్చినప్పుడే డబ్బు కావాలంటే కష్టం. దీనికి ముందునుంచే తగిన విధంగా ప్రణాళికలు ఉండాలి. ఆదాయం ఆర్జించడం ప్రారంభించిన రోజు నుంచే క్రమానుగతంగా పెట్టుబడులు పెట్టాలి. దీర్ఘకాలం కొనసాగించాలి. అప్పుడే అవసరానికి కావాల్సిన డబ్బు చేతిలో సిద్ధంగా ఉంటుంది. ఇందుకోసం మదుపరులు క్రమానుగత పెట్టుబడి విధానం (సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్- సిప్)ను ఎంచుకోవాలి.

నెలకు ఎంత పెట్టుబడి పెట్టాలి? ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే.. ముందుగా మీ ఆర్థిక లక్ష్యాలపై స్పష్టత ఉండాలి. ఇల్లు కొనడం, పిల్లల చదువుకు కావాల్సిన మొత్తాన్ని సమకూర్చడం, పదవీ విరమణ నిధిని ఏర్పాటు చేసుకోవడం ఇలా ప్రతి లక్ష్యానికీ ప్రత్యేక సిప్ ప్రారంభించాలి. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక వ్యవధులకు విభజించి, వాటికి అవసరమైన మేరకు పెట్టుబడులు కేటాయించాలి. సిప్‌ను నిర్ణయించుకునే ముందు మీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని అంచనా వేయండి. మీ నెలవారీ ఆదాయం, ఖర్చులు, ఇప్పటికే ఉన్న పెట్టుబడులు, ఇతర బాధ్యతలను లెక్కించండి. ఆర్థిక భారం లేకుండా సౌకర్యవంతంగా ఎంత మొత్తం సిప్ చేసేందుకు కేటాయించాలో ఒక ఆలోచన వస్తుంది. దాన్ని ఆచరణలో పెడితే చాలు.

పెట్టుబడుల విషయానికి వస్తే సమయం చాలా ముఖ్యమైన అంశం. మీరు మీ సిప్‌ను ఎంత త్వరగా ప్రారంభిస్తే, పెట్టుబడులు చక్రవడ్డీ ప్రయోజనంతో పెరుగుతాయి. మీరు చిన్న మొత్తంలో సిప్‌ను ప్రారంభించినప్పటికీ, దీర్ఘకాలంలో ఇది మంచి నిధిని సృష్టిస్తుంది. ద్రవ్యోల్బణం కాలక్రమేణా డబ్బు కొనుగోలు శక్తిని నాశనం చేస్తుంది. మీ సిప్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు మీ ఆర్థిక లక్ష్యాలపై ద్రవ్యోల్బణ ప్రభావాన్నీ లెక్కలోకి తీసుకోండి. పెరుగుతున్న ఖర్చుల కారణంగా మీ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన మొత్తం ఎక్కువగా ఉండవచ్చు. కాబట్టి, మీ పెట్టుబడిని తదనుగుణంగా సర్దుబాటు చేయండి.ఒక లక్ష్యాన్ని సాధించేందుకు ఇప్పుడు ఎంత అవసరం? భవిష్యత్‌లో ఎంత ఉండాలి అని తెలుసుకునేందుకు ఆన్‌లైన్ కాలిక్యులేటర్లను ఉపయోగించండి. వ్యక్తిగత ఆర్థిక సలహాదారులను సంప్రదించి, తగిన ప్రణాళికల గురించి సలహా తీసుకోండి. విభిన్న లక్ష్యాలు, వేర్వేరు సమయాలు ఉంటాయి. వీటిని లెక్కలోకి తీసుకోవాలి.మ్యూచువల్ ఫండ్ పథకాల ఎంపిక మీ సిప్ మొత్తాన్ని నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఫండ్ల రకాలను బట్టి, నష్టభయం ఆధారపడి ఉంటుంది. లక్ష్యాలకు అనుగుణంగా ఉండే పథకాలను ఎంచుకోవాలి. నష్టాన్ని భరించే సామర్థ్యం, పెట్టుబడి వ్యవధిని బట్టి, ఏ విభాగంలోని ఫండ్లలో మదుపు చేయాలన్నది ఆధారపడి ఉంటుంది.గతంలో ఒక పథకం ఇచ్చిన రాబడి, దాని ఎంపికలో ప్రధానమే. సిప్ ప్రారంభిస్తున్నప్పుడు మీరు ఎంత రాబడిని ఆశిస్తున్నారో చూసుకోండి. ఆ స్థాయిలో ఉన్న ఫండ్లను ఎంచుకోండి. మార్కెట్ హెచ్చుతగ్గుల కారణంగా లక్ష్యం చేరడంలో ఆలస్యం కాకుండా ఇది చూసుకుంటుంది.

ఈక్విటీ, హైబ్రిడ్, డైవర్సిఫైడ్, బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్‌లు ఇలా పలు రకాల ఫండ్లు ఉంటాయి. ఇందులో మీ పెట్టుబడి వ్యవధి ఆధారంగా అనువైన ఫండ్లను ఎంచుకోవాలి. కనీసం ఏడేళ్లకు మించి వ్యవధి ఉన్నప్పుడే ఈక్విటీ ఫండ్లను పరిశీలించాలి. కనీసం 12 శాతం రాబడి సాధించేలా పెట్టుబడులను కొనసాగించాలి.కాలానుగుణంగా ఆర్థిక పరిస్థితులు, లక్ష్యాలు మారుతూ ఉంటాయి. మీ పెట్టుబడులను అందుకు అనుగుణంగా మార్చుకుంటూ ఉండాలి. ఆదాయం పెరిగినప్పుడు చాలామంది అధికంగా ఖర్చు చేసేస్తారు. నిజానికి ఇక్కడ పెరగాల్సింది పెట్టుబడులు. దీనివల్ల మీ లక్ష్య సాధన త్వరగా సాధ్యమవుతుంది.మీ ఆర్థిక అవసరాల కోసం సరైన సిప్ మొత్తాన్ని నిర్ణయించడంలో కొంత ఆలోచనాత్మక విశ్లేషణ, జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవడం రెండూ అవసరం. వ్యక్తులను బట్టి, ఆర్థిక అవసరాలు మారుతూ ఉంటాయి. కాబట్టి, మీ అవసరాలన్నింటినీ ఒక చోట రాసి పెట్టండి. వీటి కోసం ఎంత నిధి అవసరం అవుతుందో చూసుకోండి. దాన్ని సాధించేందుకు నేడే సరైన మొత్తంతో సిప్ మార్గంలో ప్రయాణం ప్రారంభించండి.పింఛను రూపంలోనూ..పదవీ విరమణ ప్రణాళిక కోసం సిప్ చేయడం ప్రారంభించారనుకోండి.. విశ్రాంత జీవితంలో నెలనెలా ఆ మొత్తాన్ని వెనక్కి తీసుకునే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు.. ఇప్పుడు రూ.10వేలు మదుపు చేశారనుకుందాం. కనీసం 12 శాతం రాబడితో 25 ఏళ్ల తర్వాత ఈ మొత్తం రూ.1,70,000 అయ్యేందుకు అవకాశం ఉంది. 23 ఏళ్ల వ్యక్తి నెలకు రూ.10వేల చొప్పున 35 ఏళ్లపాటు మదుపు చేస్తూ వెళ్లాడనుకుందాం. కనీసం 12 శాతం వార్షిక సగటు రాబడితో.. ఈ మొత్తం దాదాపు రూ.6.50 కోట్ల వరకూ అయ్యే అవకాశం ఉంది. ఈ మొత్తాన్ని అప్పుడు వెనక్కి తీసుకొని, అప్పుడున్న పరిస్థితుల మేరకు మదుపు చేసి, పింఛను వచ్చే ఏర్పాటు చేసుకోవచ్చు. లేదా నెలకు అవసరమైన మొత్తాన్ని క్రమానుగతంగా వెనక్కి తీసుకొని, పింఛను వచ్చే ఏర్పాటూ చేసుకోవచ్చు.

# ఎఫ్‌డీ రేట్లు పెంచిన బజాజ్ ఫైనాన్స్.. వారికి 8.85% వరకు వడ్డీ

దిల్లీ: ప్రముఖ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ బజాజ్ ఫిన్‌సర్వ్‌కు చెందిన బజాజ్ ఫైనాన్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. వివిధ కాల వ్యవధులు కలిగిన డిపాజిట్లపై 60 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లను పెంచింది. ఏప్రిల్ 3 నుంచి పెరిగిన వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చినట్లు బజాజ్ ఫైనాన్స్ ఓ ప్రకటనలో తెలిపింది.సీనియర్ సిటిజన్లకు 25-35 నెలల కాల వ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 60 బేసిస్ పాయింట్లు, 18-24 నెలల కాల వ్యవధి కలిగిన డిపాజిట్లపై 40 బేసిస్ పాయింట్లు చొప్పున పెంచినట్లు బజాజ్ ఫైనాన్స్ తెలిపింది. సాధారణ పౌరులకు 25-35 నెలల కాలవ్యవధి కలిగిన డిపాజిట్లపై 45 బేసిస్ పాయింట్లుబీ 18-22 నెలల కాలవ్యవధులపై 40 బేసిస్ పాయింట్లుబీ 30-33 నెలల కాలవ్యవధులు కలిగిన డిపాజిట్లు 30 బేసిస్ పాయింట్లు చొప్పున పెంచినట్లు పేర్కొంది.అమృత్ కలశ్' గడువు మరోసారి పెంపు.. ఎప్పటి వరకంటే?

42 నెలల కాల వ్యవధికి డిజిటల్‌గా ఎఫ్‌డీ బుక్ చేసిన సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 8.85 శాతం వడ్డీ అందుతుంది.



అదే సాధారణ పౌరులకైతే గరిష్ఠంగా 8.6 శాతం అందిస్తామని బజాజ్ ఫైనాన్స్ తెలిపింది. మార్చి 31 నాటికి రూ.60 వేల కోట్లు డిపాజిట్లు సేకరించామని, ఇలా సేకరించిన అతిపెద్ద ఎన్‌బీఎఫ్‌సీ తమదేనని బజాజ్ ఫైనాన్స్ పేర్కొంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నమోదైన ఎన్‌బీఎఫ్‌సీల్లో బజాజ్ ఫైనాన్స్ కూడా ఒకటి.

# ఫ్లిప్‌కార్ట్ సమ్మర్ సేల్.. ఏసీ, ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్లపై ఆఫర్లు

'సూపర్ కూలింగ్ డేస్ 2024 పేరిట నిర్వహిస్తున్న ఈ సేల్‌లో వివిధ కంపెనీలు, బ్రాండ్లకు చెందిన అనేక రకాల హోమ్ అప్లయన్సెస్ అందుబాటులో ఉంటాయి. కస్టమర్ల అవసరాలు, బడ్జెట్‌ను దృష్టిలోఉంచుకొని వివిధ రకాల ఆఫర్లు ఉంటాయని కంపెనీ తెలిపింది. రూ.1,299 నుంచి ధరలు ప్రారంభమవుతాయని ఫ్లిప్‌కార్ట్ పేర్కొంది. క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్, న్యూ కస్టమర్, ట్యాప్ అండ్ విన్ సూపర్‌కాయిన్స్ సహా పలు రకాల ఆఫర్లను అందించనున్నట్లు వెల్లడించింది. నో-కాస్ట్ ఈఎంఐ, డౌన్ పేమెంట్, క్యాష్ ఆన్ డెలివరీ, ఫ్లిప్‌కార్ట్ పే లేటర్ ఈఎంఐ వంటి పేమెంట్ ఆప్షన్లు ఉన్నాయి.

కొనబోయే అప్లయన్సెస్ ఎలా ఉన్నాయో ముందే చూసుకునేలా వ్యూ ఇన్ 360, ఫైర్‌డ్రాప్స్ గేమిఫికేషన్, 3డీ వ్యూయింగ్, వీడియో అసిస్టెన్స్ వంటి ఆప్షన్లు ప్రీమియం కస్టమర్లకు ఉంటాయని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. ఫ్లిప్‌కార్ట్ జీవ్స్ సబ్‌స్క్రిప్షన్ ఉన్నవారికి ఇన్‌స్టలేషన్ వంటి ఆఫ్టర్ సేల్స్ సర్వీస్ కూడా అందిస్తామని తెలిపింది.శామ్‌సంగ్, వర్ల్‌పూల్, హయర్, గోద్రేజ్, ఐఎఫ్‌బీ బ్రాండ్లలో వివిధ రకాల రిఫ్రిజిరేటర్లు ఉన్నాయని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. వీటి ధరలు రూ.9,990 నుంచి ప్రారంభమై రూ.2 లక్షల వరకు ఉన్నట్లు వెల్లడించింది. ఏసీల్లో ఎల్‌జీ, వోల్టాస్, గోద్రేజ్, డైకిన్, పానాసోనిక్, బ్లూస్టార్ బ్రాండ్లు రూ.25,000-65,000 ధరల శ్రేణిలో అందుబాటులో ఉన్నాయని తెలిపింది. సీలింగ్ ఫ్యాన్ల ధర రూ.1,299 నుంచి రూ.15,000 వరకు ఉన్నట్లు పేర్కొంది. పాత రిఫ్రిజిరేటర్లపై రూ.22,000, ఏసీలపై రూ.8,000 వరకు ఎక్స్ఛేంజ్ రాయితీ ఉన్నట్లు వెల్లడించింది.



# ఆ క్షణాలు ఇప్పటికీ గుర్తు.. తలుచుకుంటే బాధగా ఉంటుంది: చిరంజీవి

%హైదరాబాద్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా ఉ వెన్స్ పేరుతో స్పెషల్ ఇంటర్వ్యూ విడుదలైంది. అమ్మ అంజనాదేవి, సోదరీమణులు, సోదరుడు నాగబాబుతో ఇంటర్వ్యూలో పాల్గొన్నారు చిరంజీవి. తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలు పంచుకున్నారు.

అమ్మ నన్ను చూసి మా అబ్బాయి కాదంది: చిరంజీవి

ఇంట్లో అందరికంటే నేనే ఎక్కువ చలాకీగా ఉండేవాడిని. నాకు మూడేళ్ల వయసు ఉన్నప్పుడు జరిగిన సంఘటనను అమ్మ ఎప్పుడూ చెబుతుంటుంది. సరదాగా ఆడుకుంటూ ఇంట్లో నుంచి రోడ్డు మీదకు వచ్చేసి.. ఎటు వెళ్లాలో అర్థం కాక ఏడ్చుకుంటూ రోడ్డు మీద కూర్చొన్నాను. అక్కడే ఉన్న ఒకాయన నన్ను చూసి తన కొలిమిలోకి తీసుకువెళ్లారు. ఇంట్లో వాళ్లకు కబురు చేశారు. అమ్మ వచ్చేసరికి నేను ఒళ్లంతా మసి పూసుకుని కూర్చొన్నా. నన్ను చూసి అమ్మ గుర్తు పట్టలేకపోయింది. వీడు మా అబ్బాయి కాదు అని చెప్పేసింది. ఎందుకో అనుమానం వచ్చి ఆగి తర్వాత గుర్తుపట్టింది. ఆ తర్వాత ఇంటికి తీసుకువచ్చి నన్ను తాళ్లతో కట్టేసింది. అమ్మ నా చలాకీతనాన్ని అల్లరి అనుకునేది.

పవన్‌కల్యాణ్ స్పెషల్ కిడ్: నాగబాబు

మా ఇంట్లో పవన్ కల్యాణ్ స్పెషల్ కిడ్. చిన్నప్పటినుంచి తను సరిగ్గా తినేవాడు కాదు. దాంతో అమ్మానాన్న వాడిని బాగా గారాబం చేసేవారు. తనకు నచ్చిన ఫుడ్ వండటానికే అమ్మ ఇష్టం చూపించేది.

ఆ క్షణాలు ఇప్పటికీ గుర్తున్నాయి: చిరంజీవి

అమ్మకు ఇప్పుడు మేము ఐదుగురు బిడ్డలం. అయితే, మరో ముగ్గురు బిడ్డలు చిన్న వయసులోనే చనిపోయారు. నాన్న ఉ ద్యోగరీత్యా పనుల్లో బిజీగా ఉంటే అమ్మే ఇంట్లోని అన్ని పనులు చూసుకునేవారు. గృహిణిగా అన్ని బాధ్యతలు ఆమె ఒక్కరే చూసుకునేవారు. దాంతో చిన్నప్పటి నుంచి నేను ఆమెకు పనుల్లో సాయం చేస్తూ ఉ ండేవాడిని. నేను ఆరో తరగతిలో ఉన్నప్పుడు రమ అని నాకొక సోదరి ఉండేది. ఒకసారి తను అనారోగ్యానికి గురైంది. దాంతో తనని అమ్మ, నేను కలిసి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లాం. నాన్నకు ఈ విషయం తెలియదు. రెండు రోజుల తర్వాత చనిపోవడంతో ఆమెను చేతుల్లో ఎత్తుకొని ఇంటికి తీసుకువెళ్లాం. చుట్టుపక్కల వాళ్లు సాయం చేయడంతో ఆ తర్వాత కార్యక్రమాలు పూర్తిచేశాం. తెలిసిన వారి ద్వారా నాన్నకు సమాచారం అందించాం. ఆయన వచ్చేసరికి అంతా అయిపోయింది. ఆ క్షణాలు ఇప్పటికీ నాకు గుర్తున్నాయి. తలచుకుంటే బాధగా అనిపిస్తుంది.

ఈతరం వాళ్లకు నేనిచ్చే సలహా అదే: అంజనాదేవి

కలిసిమెలిసి ఉంటే ఎంతో బాగుంటుంది. తల్లిదండ్రులు, అక్కాచెల్లెళు ్, అన్నదమ్ములు అందరూ ఒకరికొకరు తోడుగా ఉంటే చూడముచ్చటగా ఉంటుంది. ఇప్పుడు ఉన్న రోజుల్లో మనుషుల మధ్య ప్రేమలు లేవనిపిస్తుంది. ఎవరి పనులు వాళ్లు చేసుకుంటూ జీవితాన్ని గడిపేస్తున్నారనిపిస్తుంది. ఒకరికొకరు భరోసా ఉంటే ఆ సంసారం సంతోషంగా సాగుతుంది. పిల్లలతోనే కాదు కోడళ్లతోనూ నాకు మంచి అనుబంధం ఉంది. సురేఖ (చిరంజీవి సతీమణి) నాకు కోడలు కాదు కూతురు.

నాన్న మాటకు అర్థం 'మగధీర' సమయంలో తెలిసింది: చిరంజీవి

చిన్నతనం నుంచి మా తల్లిదండ్రులు మాకు స్వేచ్ఛను ఇచ్చారు. సినిమాల్లోకి వెళ్తానంటే కాస్త భయపడినప్పటికీ కాదని మాత్రం చెప్పలేదు. వాళ్లు ఇచ్చిన స్వేచ్ఛ వల్లే మరింత బాధ్యతాయుతంగా ముందుకుసాగాను. షూటింగ్స్‌లో అలసిపోయి వచ్చినప్పుడు నాన్న నాకెంతో సపోర్ట్‌గా ఉండేవారు. అమ్మలా నన్ను చేరదీసేవారు. 'గూండా' షూటింగ్ సమయంలో ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు నాన్న అక్కడే ఉన్నారు. షూట్ పూర్తికాగానే నాపై కోప్పడ్డారు. 'ఎందుకు ఇలాంటివి అన్నీ చేస్తుంటావ్' అని కేకలు వేశారు. మరేం ఫర్వాలేదని నేను నచ్చజెప్పినప్పటికీ.. 'రేపు నీకొక కొడుకు పుట్టి.. వాడు ఇలాంటివి చేస్తుంటే నా భయం ఏమిటో నీకు తెలుస్తుంది' అనేవారు. 'మగధీర' షూట్‌లో గుర్రంపై నుంచి చరణ్ పడిపోయాడు అని విన్నప్పుడు.. ఆ రోజుల్లో నాన్న నా విషయంలో ఏవిధంగా ఫీలయ్యారో మొదటిసారి నాకు చరణ్ విషయంలో అలాంటి కంగారు వచ్చింది. ఆ సినిమా చిత్రీకరణ సమయంలో పీటర్ హెయిన్స్ ఒక స్టంట్ చేస్తూ కిందపడిపోతే ఏడెనిమిది నెలల పాటు ఆస్పత్రిలోనే ఉన్నాడు. చరణ్‌కు ఏమవుతుందోనని నేనెంతో భయపడ్డాను.

# 'లగాన్' కచ్చితంగా ఫ్లాప్ అవుతుందనుకున్నా.. ఎందుకంటే: ఆమిర్‌ఖాన్

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్‌ఖాన్ తన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన 'లగాన్' (సినిమా గురించి ఓ కార్యక్రమంలో ప్రస్తావించారు. ఆరుపదుల వయసు వస్తున్నప్పటికీ తన మనసు మాత్రం 18 ఏళ్ల దగ్గరే ఆగిపోయిందని చెప్పిన ఆమిర్.. అద్దంలో చూసుకున్నప్పుడు మాత్రం నిజమైన వయసు కనిపిస్తుందని సరదాగా చెప్పారు. కెరీర్‌లో తాను ఎదుర్కొన్న సవాళ్లను చర్చించారు.

కెరీర్ గురించి మాట్లాడుతూ.. "లగాన్' సమయంలో ఎంతో భయపడ్డాను. 'నువ్వు ఏ ధైర్యంతో తెరకెక్కిస్తున్నావు. ఎందుకు ఇలాంటి సినిమా తీస్తున్నావు. ఒక్క రోజు కూడా ఆడదు' అని పరిశ్రమలో చాలామంది అన్నారు. ఆ సమయంలో క్రికెట్ గురించి గొప్పగా తీసిన సినిమాలు కూడా ఆడలేదు. అలాంటప్పుడే నేను 'లగాన్' తీశాను. ఆ రోజుల్లో అమితాబ్ వాయిస్ ఓవర్ ఇచ్చిన సినిమా ఫ్లాప్ అవుతుందని అందరూ అనుకునేవారు. 'లగాన్'కు అమితాబ్ వాయిస్ కూడా ఇచ్చారు. దీంతో కచ్చితంగా ఆదరణ లభించదని అనుకున్నా. కానీ, నా అంచనాలను తలకిందులు చేసి సూపర్ హిట్‌గా నిలిచింది" అని చెప్పారు.

లగాన్ సినిమా విషయానికొస్తే..



2001లో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, పలు అవార్డులు సొంతం చేసుకుంది. భువన్‌గా ఆమిర్ నటన అందరినీ కట్టిపడేసింది. బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను సొంతం చేసుకుంది. మూడేళ్ల పాటు పన్నుల నుంచి మినహాయింపు పొందడానికి మన దేశంలోని ఓ ప్రాంతానికి చెందిన కొందరు ఓ టీమ్‌గా ఏర్పడి తెల్లవాళ్లతో క్రికెట్ ఆడి గెలిచిన తీరుకి ప్రేక్షకులు నీరాజనం పట్టారు.

ఘనంగా ఆమిర్ 60వ పుట్టినరోజు..

ఆమిర్ ఖాన్ 60వ పుట్టినరోజు ఘనంగా నిర్వహించాలని పీవీఆర్ ఐనాక్స్ నిర్ణయించింది. ఇందులోభాగంగానే దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఆయన నటించిన చిత్రాలు ప్రదర్శించనున్నారు. 'ఇండస్ట్రీలో ఎంతోమందిలో ఆమిర్ స్ఫూర్తినింపారు. ఎప్పుడూ సాహసోపేతమైన స్క్రిప్ట్‌లను ఎంచుకుంటారు. ఎన్నో చిత్రాలతో బాక్సాఫీసు రికార్డులు తిరగరాశారు. ఆయన పుట్టినరోజును ఘనంగా నిర్వహించాలను కొంటున్నాం' అని పీవీఆర్ ఐనాక్స్ యాజమాన్యం తెలిపింది.






# టాలీవుడ్‌లోకి మరో బాలీవుడ్ బ్యూటీ ఎంట్రీ

హైదరాబాద్: తెలుగు చిత్రాల్లో ( నటించేందుకు వివిధ పరిశ్రమలకు చెందిన తారలు ఆసక్తి చూపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బాలీవుడ్‌కు చెందిన దీపికా పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి తారలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. వీరి జాబితాలోకి ఇప్పుడు సోనాక్షిసిన్హా వచ్చి చేరారు.

విభిన్నమైన చిత్రాలతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్నారు సోనాక్షి సిన్హా. ఇటీవల 'హీరామండి'తో అలరించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధమైంది. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో నటిగా ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం స్పెషల్ పోస్టర్ షేర్ చేసింది. ప్రస్తుతం ఇది సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా మూవీగా ఇది సిద్ధమవుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతిని పొందుతారు' అని గతంలో ఈ ప్రాజెక్ట్‌ను ఉద్దేశించి సుధీర్ బాబు చెప్పారు.

# బ్యూటీ విత్ బ్లడ్: అందంతోనే కాదు.. యాక్షన్‌తోనూ అదరగొడతారు

హీరోయిన్స్ అనగానే నటనతో పాటు.. గ్లామర్ సన్నివేశాలు, పాటల్లో నాజూకు స్టెప్పులు, వయ్యారాల తళుకులు.. చాలామందికి ఇవే గుర్తొస్తాయి. ఈ ట్రెండ్‌ను పక్కనబెట్టి యాక్షన్ చిత్రాలకు సై అంటూ ప్రేక్షకుల్ని అలరించేందుకు ముస్తాబవుతున్నారు. హీరోలకు ఏమాత్రం తీసిపోమంటూ పోరాటాలు చేస్తున్నారు. మరి ఆ నటీమణులు ఎవరు.. వాళ్ల వైలెంట్ సినిమాలేంటో ఈ మహిళా దినోత్సవం వేళ ఓ లుక్కేద్దాం (%ఔశీఏవఅం ఋఎ)..

'మిస్ శెట్టి.. మిస్టర్ పొలిశెట్టి'లో అన్వి పేరుతో మాస్టర్ చెఫ్‌గా నవ్వులు పూయించారు అనుష్క ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధమైంది. క్రిష్ దర్శకత్వంలో 'ఘాటి' అంటూ పలకరించబోతున్నారు. 'నేరస్తురాలిగా మారిన ఓ బాధితురాలి కథ' అంటూ ఈ చిత్ర బృందం కథను పరిచయం చేస్తూ ఓ వీడియో విడుదల చేసింది. ఇందులో అనుష్క వైలెంట్‌గా కనిపించింది. కథానాయిక జీవితంలోని కఠినమైన కోణాల్ని ఆవిష్కరించే ఈ కథకి మానవత్వం, మనుగడ, విముక్తి తదితర అంశాల్ని మేళవించి ఓ యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నారు. ఏప్రిల్ 18న విడుదల కానుంది.



రక్కయిగా నయనతార

అందాల తార నయనతార (%చీఱఎఱ్ఱతీఱ%) ఎలాంటి కథలోనైనా ఆకట్టుకుంటూ అలరిస్తుంది. ఇప్పుడు కుమార్తె కోసం పోరాటం చేసేందుకు రెడీ అయ్యింది. కూతురే తన ప్రపంచంగా బతుకుతున్న ఓ తల్లి.. ఆ బిడ్డ ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసి.. మృగాళ్లను ఎదుర్కొనేందుకు యుద్ధానికి సిద్ధమంది. ఒక చేతిలో కొడవలి, మరోవైపు బల్లెం పట్టుకుని భీకరంగా పోరాడేందుకు ముందుకు దూకింది. మరి ఆమె కథేంటి? తన కూతురుకు వాటిల్లిన ముప్పేంటో తెలుసుకోవాలంటే సెంథిల్ నల్లసామి తెరకెక్కిస్తున్న 'రక్కయి' చూడాల్సిందే. ఏప్రిల్ 14న ఈ చిత్రం వచ్చే అవకాశం ఉంది

# మహిళలు సాధించాల్సింది ఎంతో ఉంది: మాధురీ దీక్షిత్

ఐఫా వేడుకలకు జైపూర్ సిద్ధమైంది. ఇప్పటికే అగ్రతారలు అక్కడికి చేరుకున్నారు. తాజాగా ఆ వేడుకలో పాల్గొన్న మాధురీ దీక్షిత్ మహిళా దినోత్సవం సందర్భంగా సినీరంగంలో మహిళల పారితోషికాల్లో వ్యత్యాసంపై చర్చించారు. మహిళలు సాధించాల్సింది ఇంకా ఎంతో ఉందన్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత నిర్మాత గునీత్‌తో కలిసి 'ది జర్నీ ఆఫ్ సినిమా' సెషన్‌లో మాధురీ మాట్లాడారు.

సినిమాల్లో నటీనటుల వేతనాల గురించి మాధురీ ప్రస్తావిస్తూ.. "మహిళల విషయంలో వారు తమను తాము పదేపదే నిరూపించుకోవాల్సి వస్తోంది. మనం కూడా ప్రేక్షకులను అగ్ర హీరోల వలే ఆకర్షించగలం. కానీ, మనం దానిని ప్రతిసారీ నిరూపించుకోవాల్సి వస్తోంది. అలాగే పారితోషికం విషయంలోనూ ఇంకా అసమానతలు ఉన్నాయి.



# మంత్రి సీతక్క ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ, పంచాయత్ రాజ్ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. మంత్రి అధికారిక గృహంలో వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క టీ పీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ రేగులపాటి రామ్యారావుకు మంత్రి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సోదరిమణులు, మంత్రి మహిళా సిబ్బంది, సీతక్క సెక్యూరిటీ లకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# కల్వరి యువశక్తి జనరల్ సెక్రటరీ, పద్మ కుమార్ కు ధాత్రి రత్న సేవా అవార్డు




మంచిర్యాల, మార్చి 8 (భారత శక్తి):పట్టణం లోని కల్వరి యువశక్తి అనాథాశ్రమం జనరల్ సెక్రెటరీ పద్మ కుమార్ కు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధాత్రి రత్న సేవా అవార్డు 2025 ను పొందింది.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు శుక్రవారం రోజున హైదరాబాద్ లోని అబిడ్స్, బొగ్గులకుంట లోని సరస్వతి పరిషత్ లో నిర్వహించిన వేడుకల్లో వివిధ రంగాల్లో సమాజనికి సేవలనదిస్తున్న పలువురు మహిళామణులకు "ధాత్రి రత్న సేవ అవార్డులతో ఘనంగా సత్కరించినారు ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రముఖ సైకాలాజిస్ట్ డాక్టర్.

ప్రియా చౌదరి సమాజానికి విశేషమైన సేవాలందిస్తున్న "కల్వరి యువశక్తి అనాధ ఆశ్రమం, మంచిర్యాల జనరల్ సెక్రటరీ, కల్వరి పద్మ కుమార్ గత 10 సంవత్సరాలనుండి 24/7,365 రోజులు చేస్తున్న సేవలను గుర్తించి "ధాత్రి రత్న సేవ పురస్కారంతో ఘనంగా సన్మానించారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మందమర్రి టౌన్ మార్చి 8(భారత శక్తి):మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజని మాట్లాడుతూ శుక్రవారం హైదరాబాదులోని ఫెరెడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న ఇందిరా మహిళా శక్తి మిషన్ ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి కి మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఉచిత బస్సును ఇవ్వడం చాలా సంతోష దాయకమని మహిళలు ఇకపై పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారని మహిళలు ప్రతి అంశాలను స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారని పురుషులతో సమానంగా ప్రతి పని చేయగలుగుతున్నారని అన్నారు.

మహిళా శక్తి అసాధారణమైనదని మహిళ ఎక్కడ పనిచేసిన ఆ ప్రదేశం భోగ భాగ్యాలతో వర్ధిల్లుతుందని ప్రపంచంలో మార్పు తెచ్చేందుకు ఎంతో కృషి చేస్తుందని పిల్లల్ని పెంచడం కుటుంబాన్ని నిర్మించడం పెద్దవారి బాగోగులు చూసుకోవడం వంటి వారిలో స్త్రీ కీలకపాత్ర పోషిస్తుందని,మహిళల విజయాలను తలుచుకొని నిర్వహించుకోవడానికి ఒక రోజు ప్రత్యేకంగా ఉండడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మన జీవితంలో సమాజంలో మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోలేటి లక్ష్మి కవిత స్వరూప మహేశ్వరి లక్ష్మి మౌనిక సరిత లావణ్య లక్ష్మి ప్రసన్న నిర్మల రమాదేవి లలిత భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# అంజని పుత్ర రియల్ ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్



మంచిర్యాల, మార్చి 8 (భారత శక్తి):మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలనీ అంజని పుత్ర రియల్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని చున్నం బట్టి సంస్థ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అమ్మగా, ఆలిగా,ఆలిగా పోరాట జ్వాలవై, ఆశయాల బాటవై, ఈసృష్టికి మూలమై, మానవుడి మనుగడకు ప్రాణమై, అన్నిట్ల సగభాగమై, ఆదేరువై, ఆధరణై, అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమ లో అంజనీ పుత్ర సంస్థడైరెక్టర్ లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మానేరులో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

## యుకేజీ విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేసిన చైర్మన్ అనంతరెడ్డి



కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):మానేరు విద్యాసంస్థల ఆద్వర్యంలో శనివారం పద్మనగర్లోని ఇందిరా గార్డెన్స్లో నిర్వహించిన ప్రీప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యాసంస్థలలోని మానేరు యూకేజీ విద్యార్థులను పై తరగతికి ప్రమోట్ చేస్తూ కాన్వకేషన్ పట్టాలను అందించారు. అంతకుముందు ఈ వేడుకలను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రముఖ పిల్లల వైద్యులు వేణు కుమార్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశలోనే అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండే విధంగా మానేరు విద్యాసంస్థలలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు డిగ్రీ, ఆ పై స్థాయిలో చేసుకొనే కార్యక్రమాన్ని యూకేజీ దశలోనే విద్యార్థులకు చేస్తున్నట్లు తెలిపారు. మానేరు విద్యాసంస్థలలో ఉన్నత ప్రమాణాలతో విద్యాబ్యాసం జరుగుతుందన్నారు. పిల్లల వైద్యులు వేణు కుమార్ పిల్లలకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. అనంతరం 2024%-%25 సంవత్సరానికి గాను నిర్వహించిన క్రీడా పోటిల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వారు బహుమతులను ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో విద్యాసంస్థల ప్రిన్సిపల్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి కేకును కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# మందమరి పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు.



మందమరి టౌన్, మార్చి 8 (భారత శక్తి): మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మందమరి పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళ కానిస్టేబుల్స్, మహిళ హెూంగార్డ్ లకు షలువల తో స మందమరి సిఐ, కానిస్టేబుల్ సౌజన్య కానిస్టేబుల్ అశ్విత హెూంగార్డ్స్ ఉమా,పోలీస్ స్టేషన్ లో పనిచేసే జయమ్మ ను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ హక్కులకై ఉద్యమించాలి: ఐద్వా జిల్లా కార్యదర్శి నాగమణి




కరీంనగర్, మార్చి 8(భారత శక్తి): మహిళలు వారి హక్కులకై ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని కోతిరాంపూర్ లోని ముకుందలాల్ మిశ్రా భవన్ లో శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుడికందుల సంధ్య అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు కావస్తున్న మహిళలకు ఇంకా సరైన స్వాతంత్రం రాలేదని, అడుగడుగున మహిళలు అనిచి వేతకు, వేధింపులకు గురవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మహిళలని రాజకీయంగా వాడుకుంటూ అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారని అన్నారు. దేశంలో మను ధర్మ శాస్త్రం పేరా మహిళలని అణిచివేస్తూ, మహిళలు వంటింటి కుందేలు గానే ఉండాలని, భావిస్తున్నారని, బేటి బచావో, బేటి పడావో నినాదాలుగానే మిగిలిపోతున్నాయని దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని రోజు రోజుకు మహిళలపై ఆగాయిత్యాలు, అత్యాచారలు పెరిగిపోతున్నాయని అరికట్టవలసిన ప్రభుత్వాలు నిద్ర అవస్థ లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా సంఘటనలు జరిగినప్పుడే తూతూ మంత్రంగా పర్యటనలు చేసి చేతులు దులుపుకుంటున్నారని. శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడం లేదని అన్నారు. మహిళల రక్షణకై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని, 33% రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐద్వా ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ద్యావా అన్నపూర్ణ, నగర కార్యదర్శి చేని రోజా, జి.సంధ్య,టౌన్ ఉపాధ్యక్షురాలు అరుణ,లక్ష్మి, గొట్టి ముక్కుల మమత, బి.కవిత,భవాని, యమునా, స్వప్న,బి.రాజమణి,కె. దీపిక,కె.సుజన,ఎం శాంతవ్వ సరోజ మనమ్మ లక్ష్మి రజిని కనక లక్ష్మి, మానస, అనిత అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో అట్టహాసంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):మహిళలు అభివృద్ధికి పునాది అని, కుటుంబ సంక్షేమానికి నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం స్ఫూర్తిదాయకంగా నిర్వహించినటువంటి ఆల్ఫోర్స్ అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబ పాలనతో పాటు పలు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి సమాజంలో ఉన్నత స్థితిలో కొనసాగుతున్నారని చెప్పారు. కుటుంబ వ్యవహారాలకు ఎటువంటి విఘాతం కల్గించకుండా సుఖవంతమైన జీవితాన్ని కల్పించేటువంటి శక్తి మహిళలు కలిగి ఉంటారని కొనియాడుతూ ప్రతి మగవారి విజయంలో స్త్రీ పాత్ర విశిష్టమైనదని చెప్పారు. మహిళలు లేని లోకాన్ని ఊహించలేమని, వారి లోటును ఎవరు కూడా పూడ్చలేరని తెలుపుతూ లోకానికి భీజం వేసేటువంటి వారు మహిళలు అని తెలియజేశారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు వారి వారి కార్యకలాపాలలో నిమగ్నమైనప్పటికి మహిళలు వారి ప్రేమ-ఆప్యాయతలను ఎటువంటి భేద-భావాలు లేకుండా చూపెడుతారని దీని ద్వారా వ్యక్తిత్వాన్ని తెలుసుకోవచ్చని చెప్పారు. నేడు పురుషులకు సమానంగా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే కాకుండా పైచేయి సాధిస్తున్నారని కొనియాడారు.మహిళలు కేవలం వంటగదికే పరిమితం కాకుండా నేడు సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేదిస్తూ అత్యుత్తమంగా సమాజంలో విజయాలకు పర్యాయపదంగా మారుతున్నారని చెప్పారు. మహిళలు వారు కుటుంబాలను పోషించడమే కాకుండా సమాజంలో ఇతరులకు నైతిక విలువల పట్ల అవగాహన కల్పించి వాటిని పాటించే విధంగా ప్రోత్సాహాన్ని అందించాలని చెప్పారు. నేడు అనేక సందర్భాలలో మహిళలు అగ్రభాగాన నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.మహిళలు అన్ని రంగాలలో ధైర్యంతో మరియు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి దేశ అభివృద్ధికి పాటు పడాలని సూచిస్తూ భావితరాన్ని సరియైన మార్గంలో పయనించేందుకు చేయూతనందించాలని సూచించారు. వేడుకలలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికై అహర్నిషలు కృషి చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మరియు వారికి బాల్యం గుర్తుకువచ్చేలా పలు వినోదభరితమైన క్రీడా పోటీలను నిర్వహించారు.మహిళ ఉపాధ్యాయులు ప్రదర్శించినటువంటి "మహిళ సమాజానికి దేవత", "మహిళ మేలుకో - సమాజాన్ని ఏలుకో " మహి దినోత్సవం మహిళదినోత్సవం, మహిళ నీవే సమాజానికి ప్రతీక, స్త్రీ శక్తి అనంతమైన శక్తి నృత్యాలు చాలా ఆలోచింపజేశాయి మరియు మహిళ సిబ్బందిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

## మహిళ వాకథాన్ ను జెండా ప్రారంభించిన జిల్లా జడ్జి ప్రతిమ




కరీంనగర్, మార్చి 8(భారత శక్తి):ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలు తప్పనిసరిగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ విధులను నిర్వహిస్తూనే తమకంటూ సమయం కేటాయించుకోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో రన్నర్స్, సైకిలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు కిలోమీటర్ల వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1200 మంది మహిళలు, యువతులు చేనేత వస్త్రాలు ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి ప్రతిమ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని మూడు కిలోమీటర్లు నడవడం, చేనేత వస్త్రాలు ధరించి పాల్గొనడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా ప్రతిమ మల్టీప్లెక్స్ వరకు వెళ్లి వరకు తిరిగి స్టేడియానికి వచ్చినవారికి మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, నగరపాలక డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, రన్నర్ సైక్లిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహేష్ పసుల, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy